

గిద్దలూరులో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని సత్కరిస్తున్న ముండ్లపాడు నీటి సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, టీడీపీ నాయకులు



ఎన్నికపత్రాలు తీసుకున్న అనంతరం అధికారులతో మార్కాపురం మండలం బోడపాడు నీటి సంఘం పాలకవర్గం

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకపక్షంగా సాగాయి. అన్నింటినీ తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు దక్కించుకున్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులతోపాటు సభ్యులుగా కూడా వారే ఎన్నికయ్యారు. అన్ని సంఘాలకు ఎన్నికలు అవసరం లేకుండా ఏకగ్రీవమయ్యాయి. గ్రామస్థాయిలో ప్రత్యేకించి రైతుల్లో పలుకుబడి, పట్టు ఉండే ఈ పదవులకు పోటీ పడకుండా వైసీపీ చేతులెత్తేసింది. అదేసమయంలో అధికార టీడీపీ నేతలు సమన్వయంతో వ్యవహరించారు. అంతర్గతంగా పోటీ పడకుండా నివారించి ఎన్నికలు ఏకగ్రీవమయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీంతో నీటి సంఘాలపై టీడీపీకి తిరుగులేని పట్టు దక్కినట్లైంది. అంతా ప్రశాంతంగా సాగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.



కనిగిరిలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు కృతజ్ఞతలు తెలిపి సన్మానిస్తున్న హాజీపురం నీటి సంఘం చైర్మన్ రమేష్‌రెడ్డి తదితరులు

నీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ హవా

ఏకపక్షం ఏకగ్రీవం

- అన్నిచోట్లా ఆపార్టీ మద్దతుదారులే ఎన్నిక
- చేతులెత్తేసిన వైసీపీ నాయకులు
- ప్రశాంతంగా ప్రక్రియ
- విశ్వనాథపురంలో మాత్రమే వాయిదా
- 17న డీసీల ఎన్నికలు

ఒంగోలు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కీలకమైన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పూర్తిగా ఏకగ్రీవమయ్యాయి. వైసీపీ నాయకులు చేతులెత్తేయడంతో అన్నిచోట్లా కూటమి మద్దతుదారులు ఎన్నికయ్యారు. జిల్లాలో మేజర్ విభాగంలో 88, మీడియంలో 14, మైనర్ ఇరిగేషన్‌లో 240 వెరసి మొత్తం 342 సాగునీటి సంఘాలు (డబ్ల్యూయూఏలు) ఉండగా అన్నింటికీ శనివారం అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఆయా సంఘాల పరిధిలో మొత్తం 2.05లక్షల మంది ఆయకట్టుదారులు ఓటర్లుగా ఉన్నారు. మొత్తం 342 సంఘాలలో 2,659 ప్రాదేశిక నియోజకవర్గాలు(టీసీ) ఉండగా వాటికి అధికారులు నామినేషన్లు స్వీకరించారు. ఉదయం 8 గంటలకు ఆయా ప్రాంతాలలో ప్రకటించిన పోలింగ్ కేంద్రాల వద్ద తొలుత నామినేషన్ల దాఖలు, అనంతరం పరిశీలన, మధ్యాహ్నం టీసీల ఎన్నికకు పోలింగ్... ఆ వెంటనే డబ్ల్యూయూఏ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికలు జరిగేలా షెడ్యూల్ ఇచ్చారు.

పర్యవేక్షించిన ఉన్నతాధికారులు

కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ఒంగోలులోని క్యాంపు కార్యాలయం నుంచి, జలవనరులశాఖ ఎస్ఈ వరలక్ష్మి, డిప్యూటీ ఎస్ఈ రామకృష్ణలు స్థానిక జలవనరుల శాఖ సర్కిల్ కార్యాలయం నుంచి పర్యవేక్షించారు. గెలుపొందిన వారి జాబితాలను శనివారం రాత్రికి ఇక్కడి జలవనరుల శాఖ సర్కిల్ ఆఫీస్‌కు ప్రత్యేక పోర్టల్‌లో కిందిస్థాయి అధికారులు అప్‌లోడ్ చేశారు. ఆ వివరాలను ఇక్కడి అధికారులు

మిగతా 6వ పేజీలో

ఎన్నికలు అవసరమే లేకుండా..

జిల్లాలో ఎక్కడా ఎన్నికలు నిర్వహించే అవసరం రాలేదు. అధికార టీడీపీ మద్దతుదారులు, అక్కడక్కడా ఆ పార్టీ కూటమిలో ఉన్న జనసేనకు చెందిన వారు ముందుగా కుదుర్చుకున్న అవగాహనతో నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల నిర్వహణలో మొత్తం మూడు వేల మందికిపైగా రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం కాగా టీసీలకు నామినేషన్లు ఒక్కరే వేయడంతో మధ్యాహ్న సమయానికే డబ్ల్యూయూఏల చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నికను కూడా చాలా ప్రాంతాల్లో అధికారులు పూర్తిచేశారు. అక్కడక్కడా స్వల్ప వివాదాలు తప్ప ప్రశాంతంగానే ప్రక్రియ సాగింది. ఎన్నిక పూర్తయిన వెంటనే గెలుపొందిన డబ్ల్యూయూఏల చైర్మన్, వైస్ చైర్మన్లకు అక్కడి ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

విశ్వనాథపురంలో వాయిదా

మొత్తం 342 సంఘాలలో త్రిపురాంతకం మండలం విశ్వనాథపురం డబ్ల్యూయూఏ చైర్మన్ ఎన్నిక ఆఖరి నిమిషంలో వాయిదా పడింది. మిగిలిన 341 సంఘాల ఎన్నికలు పూర్తయ్యాయి. కొన్నిచోట్ల గెలుపొందిన చైర్మన్ల మద్దతుదారులు సంబరాలు చేసుకున్నారు. కాగా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నామినేషన్ పత్రాలు, ఇతర మెటీరియల్‌ను అధికారులు శనివారం రాత్రికి సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారులకు చేర్చారు. అనంతరం ఒంగోలులోని ఇరిగేషన్ శాఖ పరిధిలో ఈ ఎన్నికల నిర్వహణకు నియమితులైన నోడల్ అధికారికి పంపారు. ఆయన వాటిని ట్రెజరీలో భద్రపర్చారని సమాచారం.

కొణిజేడులో సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులతో టీడీపీ నాయకుడు రామా గోపి





చిన్నారిని ఎస్పీ దామోదర్ అప్పగించిన వెంటనే ఆనందం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

బాలుడు దొరికాడు

- గంటల వ్యవధిలో తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు
- ఎస్పీ దామోదర్‌కు కృతజ్ఞతలు చెప్పిన తల్లి
- ఐదు ప్రత్యేక బృందాలతో గాలింపు
- పరారీలో ఇరువురు కిడ్నాపర్లు

ఒంగోలుక్రైం, డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి): పది నెలల బాలుడు కిడ్నాప్ కథ సుఖాంతమైంది. గంటల వ్యవధిలోనే ఆ చిన్నారిని తల్లిదండ్రుల చెంతకు పోలీసులు చేర్చారు. తన బిడ్డను సురక్షితంగా అప్పగించిన ఎస్పీ దామోదర్‌కు తల్లి ఊర్వశి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని గెలాక్సీ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఒడిశాకు చెందిన దంపతులు ప్రదీప్, ఊర్వశి ఐదేళ్లుగా స్థానిక ప్రగతినగర్‌లో నివాసం ఉంటున్నారు. వారికి ఇరువురు పిల్లలు. శుక్రవారం మధ్యాహ్నం ఊర్వశి స్నానం చేసేందుకు వెళుతూ తన పదినెలల చిన్నారిని పక్క ఇంటిలో నివాసం ఉండే దయామణికి అప్పగించింది. ఆమె స్నానం చేసి వచ్చి పిల్లవాడి కోసం వెళ్లగా దయామణి బడ్డీకొట్టు వరకు వెళ్లి వస్తానని చెప్పి బాలుడిని తీసుకెళ్లింది. ఆ తర్వాత తిరిగి రాలేదు. కొద్దిసేపటి తర్వాత దయామణి ఇంటికి వెళ్లిచూడగా ఆమె దుస్తులు కూడా కనిపించలేదు. దీంతో బాలుడి తల్లిదండ్రులకు అనుమానం వచ్చి ఒంగోలు తాలూకా పోలీసులకు మూడు గంటల సమయంలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీంతో ఒంగోలు డీఎస్పీ నేతృత్వంలో ఐదు బృందాలను ఏర్పాటుచేసి గాలింపు చేపట్టారు. రాత్రి 11 గంటల తర్వాత బాలుడిని గుడ్లూరు మండలంలోని మామిడి తోటలో ఉంచారని తెలియడంతో అక్కడకు పోలీసులు వెళ్లారు. దీంతో బాలుడిని వదిలేసి నిందితులు దయామణి, మణికంఠ పరారయ్యారు. వారిద్దరి మధ్య వివాహేతర సంబం ధం ఉందని, బిడ్డను విక్రయించడానికి అపహరించినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఇంకా ఇలాంటి మిస్సింగ్ కేసుల్లో వారి ప్రమేయంపై విచారణ చేస్తున్నామని ఎస్పీ దామోదర్ తెలిపారు.

పోలీసులను అభినందించిన ఎస్పీ

పదినెలల బాలుడి కిడ్నాప్ ఘటన విషయం తెలియగానే పోలీసు అధికారులు వేగంగా స్పందించి గంటల వ్యవధిలోనే కేసును ఛేదించారు. ఈ సందర్భంగా దర్యాప్తులో పాల్గొన్న డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సీఐలు అజయ్‌కుమార్, నాగరాజు, ఎన్.శ్రీకాంత్‌బాబు, హజరత్తయ్య, శ్రీనివాసరావు, ఎస్సై కృష్ణపావని, ఏఎస్సై రవి, హెడ్‌కానిస్టేబుల్ సింగయ్య, కానిస్టేబుళ్లు వెంకట్రావు, శ్రీనివాసరావులను ఎస్పీ దామోదర్ అభినందించారు. వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

అతివలు.. ఆటో రాణులు

- కుటుంబ పోషణలో తమవంతు చేయూత
- బతుకు భారమై కొందరు.. చేదోడుగా నిలవాలని మరికొందరు
- ఇతరుల వద్ద ఉపాధి కోసం వెళ్తే అవమానాలు
- ఎవరివద్దా తలవంచకుండా ఆటో నడుపుతున్న మహిళలు

7



ప్రయాణికురాలిని దించిన అనంతరం చార్జీ తీసుకుంటున్న ఆటో డ్రైవర్ రాణి

జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి

- పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు
- లాజిస్టిక్ హబ్స్‌గా ఖాళీ గోదాములు
- కలెక్టర్ తమీమ్ అన్సారియా

7





గుడ్డు.. గుబేలు!

- గణనీయంగా పడిపోయిన ఉత్పత్తి
- వరుస తుఫాన్లతో తమిళనాడులో ప్రతికూల పరిస్థితులు
- విజయవాడ నుంచి దిగుమతి
- హోల్‌సేల్‌లోనే 30 గుడ్లు రూ. 210
- రిటైల్‌లో ఒక్కొక్కటి రూ.8 పలుకుతున్న వైనం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కోడి గుడ్ల ఉత్పత్తి గణనీయంగా పడిపోవడంతో వాటి ధరలు మండుతున్నాయి. ఇటీవల కాలంలో వరుసగా తుఫాన్లు రావడంతో అనేక ప్రాంతాల్లో పౌల్ట్రీ పరిశ్రమ దెబ్బతింది. సాధారణంగా వర్షాకాలంలో కొంతమేర ఉత్పత్తి తగ్గి ధరలు పెరుగుతాయి. కానీ ఈ ఏడాది ప్రతికూల వాతావరణంతో ధర మరింతగా పెరగడంతో సామాన్యులు కోడిగుడ్లు అంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం చికెన్ కిలో రూ.220 ఉండగా.. 30 కోడిగుడ్ల ధర రూ.210 పలుకుతోంది. దీంతో ఎక్కువ మంది కోడిగుడ్ల కన్నా చికెన్ వైపే మొగ్గుచూపుతున్నారు. ప్రస్తుత సీజన్‌లో కోడిగుడ్ల సైజు కూడా తగ్గిపోవడం, ధరలు అధికంగా ఉండటంతో కొనుగోళ్లు కూడా పడిపోయాయి. హోల్‌సేల్‌లోనే గుడ్డు రూ.7 పలుకుతుండగా రిటైల్‌గా రూ.8కు అమ్ముతున్నారు. గతంలో జిల్లాకు నెల్లూరు, గుంటూరు, చిలుకలూరిపేట ప్రాంతాల నుంచి ఎక్కువగా గుడ్లు దిగుమతి చేసుకునేవారు. అయితే నెల్లూరు జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు కోళ్ల పెంపకం తగ్గిపోయింది. తమిళనాడులో భారీ వర్షాలు, వరదలతో అక్కడ పరిశ్రమ దెబ్బతినింది. అక్కడి వారు మన రాష్ట్రానికి వస్తున్నారు. దీంతో అందరూ విజయవాడపైనే ఆధారపడాల్సి వస్తోంది. మరోవైపు రవాణా చార్జీలు కూడా పెరిగాయి. ప్రస్తుతం కోళ్ల పెంపకానికి వాతావరణం కూడా అనుకూలంగా లేకపోవడంతో ఫారాలను ఆపేస్తున్నారు. దీంతో గుడ్ల ధరకు రెక్కలొచ్చాయి. ఇదే పరిస్థితి మరికొంత కాలం ఉంటుందని వ్యాపారులు చెప్తున్నారు.

అంతా ఇష్టారాజ్యం

- రెగ్యులర్ డీఎంహెచ్‌వో లేకపోవడమే కారణం
- ఉద్యోగోన్నతులు, డిప్యుటేషన్లపై పలు ఆరోపణలు
- అధికార పార్టీ నేతల పేరుతో అక్రమాలు



ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయానికి సారథి (డీఎంహెచ్‌వో) లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మారింది. ఆ శాఖపై గత వైసీపీ ప్రభుత్వంలో పెద్దఎత్తున అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు కూడా అదేవిధంగా కొనసాగుతున్నాయి. డీఎంహెచ్‌వో పోస్టు ఎనిమిది నెలల నుంచి ఖాళీగా ఉంది. దీంతో ఇన్‌చార్జి పాలనలో కొనసాగుతోంది. ఇప్పటికే ఒకఇన్‌చార్జి అధికారి అనారోగ్యంతో సెలవు పెట్టడంతో ఇప్పుడు మరొకరిని ఇన్‌చార్జిగా నియమించారు. ఈ ఎనిమిది నెలల కాలంలో ఆ కార్యాలయంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏవిధంగా ఉద్యోగులను ఇష్టారాజ్యంగా డిప్యుటేషన్లు వేశారో ఇప్పుడు కూడా అదేవిధంగా వేశారని తెలుస్తోంది. ప్రభుత్వం ఒకవైపు డిప్యుటేషన్లు రద్దుచేయగా.. తాజాగా వైద్యశాఖలో ఎక్కడో మారుమూల ప్రాంతంలో పనిచేసే ఉద్యోగిని జిల్లా కేంద్రానికి తీసుకువచ్చారు. ఆ విధంగా మరో ఇరువురిని డిప్యుటేషన్లు వేసినట్లు సమాచారం.

సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలు

సచివాలయాల్లో పనిచేస్తున్న నర్సులు (గ్రేడ్-3) ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు కల్పించేందుకు సీనియారిటీ జాబితాను రూపొందించారు. అయితే గతంలో మెరిట్ ఆధారంగానే వారందరినీ సచివాలయ ఉద్యోగులుగా ఎంపిక చేశారు. ప్రస్తుతం అందుకు భిన్నంగా సీనియారిటీ జాబితా రూపొందించి

మిగతా 6వ పేజీలో

ఆ ఆస్పత్రిపై చర్యలు లేవు

ఒంగోలు సమీప మండలంలోని ఒక ఆస్పత్రిపై ఇటీవల కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఫిర్యాదు అందింది. దీనిపై సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆమె డీఎంహెచ్‌వోను ఆదేశించారు. డీఎంహెచ్‌వో సూచనతో ఓ అధికారి విచారణ చేపట్టగా విస్తుపోయే అనేక నిజాలు బయటకు వచ్చినట్లు సమాచారం. ఆ ఆస్పత్రికి ఎలాంటి అనుమతులు లేవని తేటతెల్లమైంది. ఆ విషయాన్ని బహిర్గతం చేస్తూ విచారణాధికారి నివేదిక ఇచ్చినా ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. సాధారణంగా రెగ్యులర్ అధికారి ఉంటే ప్రభుత్వ మార్గదర్శకాలు అమలు చేస్తారు. తద్వారా ఇటువంటి తప్పిదాలు చోటుచేసుకొనేందుకు పెద్దగా ఆస్కారం ఉండదు. కానీ రెగ్యులర్ అధికారి లేని కారణంగా అనేక అక్రమాలు జరుగుతున్నా పట్టించుకొనే వారు కరువయ్యారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి,

నోరు మెదపని విజయ్‌పాల్

విచారణ మెయిన్‌లో..

- సాక్షులు, పక్కా ఆధారాలతో విచారణ
- అయినా ఎటువంటి స్పందన లేదు
- రెండు రోజులపాటు విచారించిన ఎస్పీ
- రఘురామకృష్ణరాజు హత్యకు కుట్ర.. ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన పోలీసులు
- గుంటూరు జీజీహెచ్ వైద్యులపై నిఘా



విచారణ అనంతరం విజయ్‌పాల్‌ను గుంటూరు తరలించేందుకు తీసుకెళ్తున్న పోలీసులు



సీఎం రిలీఫ్ ఫండ్
చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

ఆరోగ్య సమస్యల పరిష్కారానికే సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

మార్టూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని, వారిని ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం మండలంలోని ఇసుకదర్శి ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 25 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఏలూరి సాంబశివరావు బాధితులకు అందచేశారు. వారందరికీ రూ.20లక్షల549 సహాయ నిధి నుంచి నిధులు మంజూరుకాగా వాటిని ఏలూరి సాంబశివరావు అందచేశారు. అంతేగాకుండా బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యాన్ని చేయించుకోవాలన్నారు. మానసికంగా ధైర్యంగా ఉండాలన్నారు. కుటుంబంలోని పిల్లలను తప్పని సరిగా చదివించాలన్నారు. అనారోగ్యంతో మానసిక వ్యధకు లోనైతే కుటుంబంలోని మిగిలిన సభ్యులు డీలా పడతారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో పేద మధ్యతరగతి కుటుంబాల శ్రేయస్సు కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. వాటన్నింటినీ అమలు చేసేదిశగా ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఇంకా భవిష్యత్‌లో తెలుగుదేశం పార్టీ ప్రజలకు మేలు చేసే విధంగా మరెన్నో మంచి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళతుందన్నారు. కార్యక్రమంలో మువ్వా సాంబయ్య, రావిపాటి సీతయ్య, కామేపల్లి హరిబాబు, శివరాత్రి శ్రీను, బేతపూడి సురేష్, తొండెపు ఆదినారాయణ పాల్గొన్నారు.

ప్రశాంతం.. ఏకగ్రీవం



నీటి సంఘం ఎన్నికలను పరిశీలిస్తున్న అధికారులు

● ఫలించిన ఎమ్మెల్యే కొండయ్య వ్యూహం

చీరాల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : నీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగాయి. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య వ్యూహాత్మకంగా వ్యవహరించడం అందుకు కారణం. శనివారం ఉదయం చీరాల రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలోని 15 నీటి సంఘాలకు ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ, రూరల్ సీఐ శేషగిరిరావు, ఇతర అధికారులు సిబ్బంది ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. డీసీ (డిస్ట్రిబ్యూటరీ కమిటీ)ల ఎన్నికలకు సంబంధించి అందుకు సంబంధించిన కమిటీల ఎంపిక ఏకగ్రీవంగా జరిగాయి. ఈ నేపథ్యంలో ఏకగ్రీవంగా ఎంపికైన అభ్యర్థులు ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో పార్టీలకు అతీతంగా రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ముందస్తుగా చీరాల మండలం గవినివారి పాలెంలో కొద్ది రోజుల క్రితం జరిగిన ఘటనల నేపథ్యంలో ఎలాంటి అపశ్రుతులు జరుగకుండా ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ సూచనల మేరకు రూరల్ సీఐ శేషగిరిరావు ఆదేశాలతో పోలీసు అధికారులు సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో ఎలాంటి గొడవలకు తావులేకుండా అధికారులు తమవంతు పాత్ర పోషించినట్లయింది. దీంతో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా.. ఏకగ్రీవం కావడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈనేపథ్యంలో ఏకగ్రీవంగా ఎంపికైన అభ్యర్థులు మాట్లాడుతూ తమ మనోభావాలను వ్యక్త పరిచారు.



పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

ఘనంగా సాగర హారతి

వాడరేవు(చీరాలటౌన్), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వాడరేవు సముద్రతీరంలోని అంజనేయ స్వామి విగ్రహం సమీపంలో పౌర్ణమి సామూహిక సాగర హారతి హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భారత ధర్మదేవత బిరుదాంకితులు శ్రీశ్రీ శైవక్షేత్ర పీఠాధిపతులు బ్రహ్మచారి శివస్వామీజి, వేద పండితులు కారంచేటి నగేష్ కుమార్, కార్తీక్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్ఫటిక శివలింగానికి పంచామృతాలతో అభిషేకం, మంత్ర పుష్పంతో పాటు సాగర హారతి చేశారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు తాడివలస దేవరాజ్, జ్వాల నరసింహం, పిక్కి నారాయణ, గురవయ్య, రామకృష్ణ, వెంకటేష్, గోపి, మారుతి, శ్రీనివాస్, శబరి, గుప్త, శ్రీనివాస్, మహిళ భజన బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

వీరయ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి

చినగంజాం : పెదగంజాం-1 నీటి వినియోగదారుల సంఘం నెంబరు-364కు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పొద వీరయ్యను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మండల పరిధిలోని టీడీపీ నాయకులు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఆరు నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన టీడీపీ మద్దతుదారులుగా జయకేతనం ఎగురవేసిన టీసీ సభ్యులకు అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు తెలిపారు.

ఏకపక్షం.. ఏకగ్రీవం

(5వ పేజీ తరువాయి)

ఉన్నతాధికారులకు పంపారు. వాటిని ధ్రువీకరించి గెజిట్ పబ్లికేషన్ చేయనున్నారు. ఇదిలా ఉండగా మేజర్ ఇరిగేషన్‌లోని ఎన్నెస్పీలో ప్రస్తుతం గెలుపొందిన 88 డబ్ల్యూయూఏల అధ్యక్షులు తమ స్థాయిలో ఉండే డీసీ చైర్మన్, వైస్‌చైర్మన్లను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ ఎన్నికను ఈనెల 17న నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 10 డీసీలు ఎన్నెస్పీ పరిధిలో ఉన్నాయి.

శింగరకొండలో ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ ఏర్పాట్లు

- 40 ఏళ్ల కిందట ఏర్పాటు
- శిథిలం కావడంతో తిరిగి ఏర్పాటుకు సన్నాహాలు
- ముందుకొచ్చిన నాటి దాత మేదరమెట్ల శంకరారెడ్డి

అద్దంకి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వద్ద ఉన్న ఇత్తడి తొడుగుతో ఉన్న ధ్వజ స్తంభం శిథిలావస్థకు చేరిం ది. దీంతో పునఃప్రతిష్ఠకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సుమారు 6 కోట్ల



కలశ ప్రతిష్ఠకు హాజరైన భక్తులు



శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వద్ద ఇత్తడి తొడుగు తొలగించిన ధ్వజ స్తంభం

రూపాయలతో దేవాలయం రాతి ముఖ మండపం నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ధ్వజ స్తంభం పరిస్థితిని గమనించేందుకు ఇటీవల ఈవో తిమ్మానాయుడు ఆధ్వర్యంలో ఇత్తడి తొడుగును తొలగించారు. పరిశీలించగా ధ్వజ స్తంభం కింద భాగం దెబ్బతిని ఉంది. 1984 ఆగస్టు 13 వ తేదీ ప్రస్తుతం ఉన్న ధ్వజస్తంభంను పీడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ మేదరమెట్ల శంకరారెడ్డి ఏర్పాటు చేయించారు. అప్పట్లో ధ్వజ స్తంభం, ఇత్తడి తొడుగు, అన్నదానం కలిపి సుమారు లక్ష రూపాయలు ఖర్చు అయినట్లు తెలుస్తుంది. 40 సంవత్సరాల తరువాత మరలా ధ్వజస్థంభం పునఃప్రతిష్ఠకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొత్త ధ్వజ స్తంభాన్ని రాగి తొడుగుతో ఏర్పాటు చేయించేందుకు కూ డా శంకరారెడ్డి, కుటుంబసభ్యులు సిద్ధ మయ్యారు. ప్రస్తుతం 15లక్షల రూపాయలకు పైగా ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఫిబ్రవరి నాటికి రాతి ముఖమండపం నిర్మాణ పనులు పూర్తి చేసి మార్చి లో జరిగే వార్షిక తిరుణాళ్లకు పాత దేవాలయంలో పూ జలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్న నేపథ్యంలో అదే సమయానికి ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ చేసేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలస్తుంది.

వైభవంగా మాధవస్వామి దేవాలయం శిఖర కలశ పునఃప్రతిష్ఠ

అద్దంకి : అద్దంకి పట్టణంలోని పురాతన దేవాలయాలలో ఒకటైన మాధవస్వామి దేవాలయం శిఖర కలశ పునః ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కలశ ప్రతిష్ఠ ను భక్తి శ్రద్ధలతో తిలకించారు. బుధవారం నుండి ప్రారంభమైన కలశ పునః ప్రతిష్ఠ పూజా కార్య క్రమా లు శనివారం వరకు జరిగాయి. శనివారం ఉదయం ప్రత్యేక పూజలు, హో మం, కలశ ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, కుంభ ఉద్వాసన, ప్రోక్షణ, శాంతి కల్యాణమహోత్సవం జరిగాయి. ఈ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టెక్ మహీంద్రకు 25మంది ఎంపిక

కందుకూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం టెక్ మహీంద్రా నిర్వహించిన పూల్ క్యాంపస్ ఇంటర్వ్యూలో 25మంది కళాశాల విద్యార్థులు ఉద్యోగ నియామక పత్రాలు పొందేందుకు అర్హత సాధించినట్లు కాలేజీ డైరక్టర్ కె. విజయ్‌శ్రీనివాస్ వెల్లడించారు. ఈ నియామకాలకు ఎంపికైన వారు హైదరాబాద్ బ్రాంచిలో టెక్‌సపోర్టు ఇంజనీర్లు హోదాతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఏడాదికి రూ.3.5 లక్షల వేతనాన్ని పొందుతారని హెచ్‌ఆర్‌లు ఖాదర్, నవీన్, హరి, రితిల్ తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టరు సిహెచ్ రవికుమార్, డీన్ ఎం.లక్ష్మణరావు, అకడమిక్ ఇన్‌చార్జి ఎస్ఎన్. మీరావలి, ఏపీఓ సాహిత్య సుమలత పర్యవేక్షించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ కంచర్ల రామయ్య



విద్యార్థుల పేర్లను పరిశీలిస్తున్న యాజమాన్యం

అభినందించారు. కందుకూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం టెక్ మహీంద్రా నిర్వహించిన పూల్ క్యాంపస్ ఇంటర్వ్యూలో 25మంది కళాశాల విద్యార్థులు ఉద్యోగ నియామక పత్రాలు పొందేందుకు అర్హత సాధించినట్లు కాలేజీ డైరక్టర్ కె. విజయ్‌శ్రీనివాస్ వెల్లడించారు. ఈ నియామకాలకు ఎంపికైన వారు హైదరాబాద్ బ్రాంచిలో టెక్‌సపోర్టు ఇంజనీర్లు హోదాతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఏడాదికి రూ.3.5 లక్షల వేతనాన్ని పొందుతారని హెచ్‌ఆర్‌లు ఖాదర్, నవీన్, హరి, రితిల్ తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టరు సిహెచ్ రవికుమార్, డీన్ ఎం.లక్ష్మణరావు, అకడమిక్ ఇన్‌చార్జి ఎస్ఎన్. మీరావలి, ఏపీఓ సాహిత్య సుమలత పర్యవేక్షించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందించారు.

నేటి నుంచి జాతీయస్థాయి సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలు

ఏపీ బాలురు, బాలికల జట్లు ఎంపిక

రామచంద్రపురం(ద్రాక్షారామ), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో నేటి నుంచి జరగనున్న జాతీయస్థాయి సబ్ జూనియర్స్ బాస్కెట్ పోటీలకు ఏపీ బాలురు, బాలికల జట్లను ఎంపిక చేశారు. తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో ఈనెల 1 నుంచి 14 వరకు సబ్ జూనియర్ జాతీయ బాస్కెట్‌బాల్ కోచింగ్ క్యాంపు శాప్ పర్యవేక్షణలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి రామచంద్రపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గతంలో నిర్వహించిన పోటీల నుంచి ఎంపిక చేసిన 18 మంది క్రీడాకారుల నుంచి సబ్ జూనియర్స్ జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల ఏపీ జట్టును ఎంపిక చేసినట్టు శాప్ కోచ్ ఎస్.సంతోష్‌కుమార్ తెలిపారు. అదే విధం గా పశ్చిమ గోదావరి జిల్లా ఉల్లంపర్రు, మాంటిస్సోరి పాఠశాలలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీ ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 14 వరకు బాలికల జాతీయ బాస్కెట్‌బాల్ కోచింగ్ నిర్వహించినట్టు శాప్ కోచ్ పి.జగదీష్ తెలిపారు. జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ సబ్ జూనియర్ బాలికల పోటీలో



సబ్ జూనియర్ జాతీయ స్థాయి ఏపీ బాలికల జట్టు

పాల్గొనే ఏపీ బాలిక జట్టును ఎంపిక చేసినట్టు తెలిపారు. శిక్షణ పర్యవేక్షించిన బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీ రాష్ట్ర కార్యదర్శి గన్నమని చక్రవర్తి ఎంపికైన బాలురు,బాలికల జట్లు, క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

బాలుర జట్టు

ఎస్.శ్రీసాయి చరణ్, వై.సుశ్రిత్, కె.ప్రణీత్, టి.గౌతమ్(తూర్పుగోదావరి), ఇ.చార్లెస్ వెస్లీ(పశ్చిమగోదావరి), జి.జగదీష్, ఎ.మనోఅభిరామ్ (కృష్ణాజిల్లా), పి.జీవన్, బి.ఉజ్వల ఈశ్వర్‌సాయి,ఎం.సంతోష్ (అనంతపురం), ఎస్.కార్తికేయ(విశాఖ), బి.సత్యేంద్ర(గుంటూరు) ఎంపికయ్యారు. స్టాండ్ బై క్రీడాకారులు గా వి.కిరణ్(తూగో), వి.వహివాట్సన్ (విశాఖ), వి.హర్షిత్(గుంటూరు) ఎంపిక చేశారు.

బాలికలు జట్టు వీరే:

సీహెచ్ ఐశ్వర్యాంబిక, బి.సాలిని రత్న మాధురి, సీహెచ్ భువనేశ్వరి, డి.హాసిని(తూర్పుగోదావరి జిల్లా), బి.కుసుమ, బి.వర్షిణి, ఆర్.వర్షిణి(కృష్ణా), కె.ఆము క్త, వై.హిమవర్షిణి(విశాఖ), టి.అంజలి, ఎస్. జాస్మిన్(చిత్తూరు), ఏవీఎల్ అక్షయ(గుంటూరు) ఎంపిక చేశారు. స్టాండ్ బై క్రీడాకారిణిలుగా పి.శాంతి, డి.శంకరి(తూర్పుగోదావరి), ఎస్. ఎస్.ఎన్.ఎస్. ఆకర్షలను ఎంపిక చేసినట్టు కోచ్ పి.జగదీష్ తెలిపారు.

నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

49 సాగునీటి సంఘాల చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లకు మంత్రి అభినందనలు

అద్దంకి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి నియోజకవర్గంలో మొత్తం 35 మేజర్ ఇరిగేషన్ (ఎన్నెస్పీ), 14 చెరువులకు సంబంధించి సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. అన్నింటినీ కూటమి నేతలు కైవసం చేసుకున్నారు. నియోజకవర్గంలోని 49 సాగునీటి సంఘాల చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, టీసీ మెంబర్లుగా ఎన్నికైన అందరికీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందనలు తెలిపారు.

అద్దంకి మండలంలో జరిగిన ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. వైసీపీ నేతలు ఎన్నికలకు దూరంగా ఉన్నారు. అయితే అద్దంకి-1లో టీసీ మెం బర్‌లు ఏకగ్రీవం అయినప్పటికీ చైర్మన్ విషయంలో కాకానిపాలెం, దామావారిపాలెం రైతులు ఎవరికి వారే పట్టుబట్టారు. దామావారిపాలెంకు చెం దిన 4 టీసీ మెంబర్‌లు అలకబూని వెళ్లిపోవటంతో మిగిలిన 8 మందిలో చైర్మన్‌గా బండ్లమూడి స్వాములు, వైస్ చైర్మన్‌గా వడిగినేని చింపరయ్యను ఎన్నుకున్నారు. చినకొత్తపల్లి-1కి సంబంధించి గోవాడ, వెంపరాల, చక్రాయపాలెం రైతులు మధ్య గొడవ జరిగింది. టీడీపీ నేతలు సర్దిచెప్పారు.

చైర్మన్‌గా మాదాల రామాంజనేయులు, లింగా హరికృష్ణను ఎన్నుకున్నారు. అద్దంకి-3కి ధూళిపాళ్ల వీరాస్వామి, కూకట్ల సురేష్‌బాబు, అద్దంకి4కి మందపల్లి హనుమంతరావు, మంగమూరి వీరాంజనేయులు, అద్దంకి5 (భవనాసి చెరువు)కు నర్రా సుబ్బారావు, యర్రా వెంకటేశ్వర్లు, చినకొత్తపల్లి 2 బండారుపల్లి శ్రీనివాసరావు, బాదం అయ్యప్పరెడ్డి, కలవకూరు1కి అచ్చిబోయిన పిచ్చయ్య, చెన్నుపాటి రామారావు, కలవకూరు2(చెరువు)కు చిట్టిబోయిన సమేలు, లక్ష్మయ్య, మణికేశ్వరానికి గడ్డమడుగు శ్రీనివాసరావు, సన్నపురెడ్డి సుధాకరరెడ్డి, రామాయపాలెం పరిటాల పవన్‌కుమార్, గంగినేని రామకోటేశ్వరరావు, రాళ్లపల్లి (చెరువు)కు చంద్ర బ్రహ్మయ్య, అంబటి హరికృష్ణ, కొటికలపూడికి కోట శివయ్య, భీమని వెంకటేశ్వర్లు, మోదేపల్లికి నాగినేని రంగా, పోతురాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చీమకుర్తి పరిధిలో ఉన్న ధేనువకొండ మేజర్ నీటి సంఘానికి పులగాల సుబ్బారావు, జొన్నలగడ్డ రామారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, టీసీ మెంబర్‌లు ఆయా అధికారుల నుంచి పత్రాలను అందుకున్నారు.

అంతా ఇష్టారాజ్యం

(5వ పేజీ తరువాయి)

ఉద్యోగోన్నతులు కల్పించేందుకు సిద్ధమైనట్లు తెలియడంతో పలువురు నర్సులు తమకు అన్యాయం జరుగుతుందని ఫిర్యాదులు చేశారు. దీంతో ఆ ఉద్యోగోన్నతుల జాబితా నిలుపుదల చేసినట్లు సమాచారం. మరోవైపు ఒక ఉద్యోగి కార్యాలయ విధులకు రావడం లేదు. ఏడాదిన్నర తర్వాత తనకు ఉద్యోగం కావాలని అర్జీ పెట్టుకుంటే ఆయనకు వెంటనే పోస్టింగ్ ఇచ్చారు. ఏడాదిన్నర పాటు ఉద్యోగం చేయని వ్యక్తికి అంత హడావుడిగా ఏవిధంగా ఉద్యోగం ఇచ్చారనేది ఎవరికీ అంతుపట్టడం లేదు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యం

గత వైసీపీ ప్రభుత్వ కాలంలో వైద్యశాఖ అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. అప్పట్లో ఉద్యోగ నియామకాల నుంచి డిప్యుటేషన్ల వరకు జరిగిన అక్రమాలపై అనేక విచారణలు చేసి నివేదికలు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకున్న పరిస్థితి లేకుండా పోయింది. అప్పట్లో అక్రమాలకు పాల్పడిన అధికారులు పైస్థాయిలో ఉండటంతో క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులు కూడా తమకు ఏమీ కాదులే అన్న భరోసాతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

● ఎస్పీకి ఏపీయూడబ్ల్యూజే వినతి

ఒంగోలు(క్రైం), డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎస్పీ దామోదర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. శనివారం ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి జిల్లాలో జర్నలిస్టులపై దాడులు జరగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా పులివెందుల నియోజకవర్గంలో జర్నలిస్టులపై జరిగిన దాడి అనాగరికమని, దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో టీవీ చానళ్ల ప్రతినిధులపై జరిగిన దాడి అనాగరికమని, అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.సురేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వీ.రమణ, దాసరి కనకయ్య, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటరావు, ఇ.శంకర్, నాయకులు పగడాల శ్రీనివాస్, కె.శ్రీనివాసరావు, సాబీర్, రంగారావు, పట్నం శ్రీనివాసులు పాల్గొన్నారు.



మంత్రి గొట్టిపాటికి మొక్కను అందజేసి కృతజ్ఞతలు చెప్తున్న జబ్బార్, ఇతర న్యాయవాదులు

స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా జబ్బార్

అద్దంకి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా న్యాయవాది షేక్ జబ్బార్‌ను నియమించారు. షేక్ జబ్బార్‌తో పాటు పలువురు న్యాయవాదులు ఎం.సుభాష్‌బాబు, వడ్డవల్లి వీరనారాయ ణ, గృహలక్ష్మి, రామకృష్ణ తదితరులు చిలకలూరిపేటలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జబ్బార్ మున్సిపాలిటీకి సంబంధించిన సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులో వాదించడంతో పాటు అవసరమైన సమయంలో మున్సిపాలిటీకి న్యాయపరమైన సలహాలు అందించనున్నారు. జబ్బార్‌ను పలువురు న్యాయవాదులు అభినందించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

మేదరమెట్ల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందన షేక్ మస్తాన్‌వలి, అమీర్‌నున్ని కుటుంబ సభ్యులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. శనివారం మేదరమెట్ల లోని మస్తాన్‌వలి తండ్రి షేక్ మాబు దంపతులకు ఆయన ధైర్యం చెప్పారు.

మేదరమెట్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును మంత్రి రవికుమార్ ప్రారంభించారు. పెట్రోల్ బంక్ యజమానికి మద్దాలికి శుభాకాంక్షలు తెలిపారు.

సుబ్బారావుకు పలాస ఎమ్మెల్యే నివాళి



సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శిరీష

పర్చూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు మండలం చిన్ననందిపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మువ్వా సుబ్బారావు గురువారం రాత్రి మృతి చెందారు. శనివారం ఉదయం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు శ్రీకాకుళం జిల్లా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరై సుబ్బారావు మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మువ్వా వెంకట శివరావు, మువ్వా నాగేశ్వరరావు, రవికిరణ్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్ పాల్గొన్నారు.

వృద్ధురాలు మృతి

అద్దంకి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వంట పనికి వెళ్లి వస్తున్న వృద్ధురాలు షేక్ హుస్సేన్‌బీ(70) మృత్యు ఒడికి చేరింది. స్థానికుల కథనం మేరకు.. అద్దంకి పట్టణంలోని దూదేకులపాలెంకు చెందిన షేక్ హుస్సేన్‌బీ శనివారం మండలంలోని చక్రాయపాలెంలో వంట పనికోసం వెళ్లింది. పని ముగించుకొని మరో ఇద్దరు మహిళలతో కలిసి అద్దంకి వచ్చేందుకు చక్రాయపాలెం వద్ద శనివారం రాత్రి నామ్ రోడ్డు దాటుతుండగా చినకొత్తపల్లి నుంచి అద్దంకి వస్తున్న మోటార్‌సైకిలిస్టు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో హుస్సేన్‌బీ అక్కడికక్కడే మృతి చెందింది. 108 సిబ్బంది సంఘటాస్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

అన్నమయ్య అకాడమీ సర్టిఫికెట్లు అందజేత



సర్టిఫికెట్లను అందజేస్తున్న అన్నమయ్య అకాడమీ ప్రిన్సిపాల్

ఇంకొల్లు, డిసెంబరు 14, (ఆంధ్రజ్యోతి) : నవంబరు 24వ తేదీన తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగిన అన్నమాచార్య సంకీర్తనలో ఇంకొల్లుకు చెందిన శ్రీరాధా మురళీ భజన సమాజం తరుఫున 14 మంది మహిళలు పాల్గొన్నారు. సుమారు 2024 మంది పాల్గొని 10 నిమిషాల పాటు బ్రహ్మ ఒక్కడే పరబ్రహ్మ ఒక్కడే శరణం నిరంతరాయంగా ఆలపించి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించారు. అందుకుగాను సర్టిఫికెట్లను తిరుపతి అన్నమయ్య అకాడమీకి పంపగా శనివారం అకాడమీ ప్రిన్సిపాల్ శ్రీరామూర్తి ఇంకొల్లులోని కృష్ణమందిరం లో శ్రీరాధామురళీ భజన మండలికి చెందిన 14 మంది మహిళలు చుండూరి మ ణిమంజరి, రోహిత్, శిరీష, చందన వెంకటసాయి, సృజన, సాహితి, లలిత, రోహి ణి, గాయత్రి, ప్రియాంక, భార్గవి, వెంకటలక్ష్మి, నీరజ, దుర్గాభవానికి అందజేశారు.

లోక్ అదాలత్‌లో 1305 కేసులు పరిష్కారం

సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి



కక్షిదారులతో మాట్లాడుతున్న న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి

అద్దంకి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : లోక్ అదాలత్ లో ఇచ్చిన తీర్పులే అంతిమ తీర్పు అని సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి అన్నారు. అద్దంకి కోర్టు భవనాల సముదాయంలో శనివారం సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి, అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి శ్రావణి ప్రియదర్శిని ఆధ్వర్యంలో రెండు బెంచ్‌లలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 1305 కేసులు పరిష్కారం అయ్యాయి. 33 సివిల్ కేసులు, 160 ఐపీసీ కేసులు, 3 ఎగ్జిక్యూటివ్ పిటిషన్ కేసులు, 18 ఒరిజనల్ మనీ సూట్‌లు, 185 ఎక్సైజ్ కేసులు, 4 భరణం కేసులు, 3 గృహహింస కేసులు, 7 చెక్ బౌన్స్ కేసులు రాజీ అయ్యాయి. వీటితో పాటు 900 సమ్మర్ ట్రైల్ కేసులు రాజీ అయ్యాయి. లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు షేక్ మహ్మద్ రఫీ, ఆకుల సత్యవతి, మార్తా శ్రీను, హయ గ్రీవాచారి పాల్గొన్నారు.

చర్చలతో అందరికీ సంతోషం

చీరాలటౌన్ : వాదనలతో ఒకరికి మాత్రమే సంతోషం ఉంటుందని, చర్చించుకుంటే రెండు వర్గాలూ విజయాలు సాధిస్తారని న్యాయాధికారి సుధ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా సివిల్, పలు రకాలకు సంబంధించిన రెండు వర్గాలతో చర్చలు జరిపి 1249 కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె రెహానా, ఎఎమ్ఎమ్ నిషాద్‌నాజ్, న్యాయవాదులు, కక్షదారులు పాల్గొన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో నలుగురున్న కుటుంబం గడవడం గగనంగా మారింది. పిల్లల చదువులు.. ఇంటి అద్దెలు.. నిత్యావసరాల ధరలు.. పెరిగిన ఖర్చులు.. ఇలా అన్నీ అధికం అయిపోతున్న తరుణంలో బతుకు సాగడం కష్టంగా ఉన్న రోజులివి. భర్త ఏదో ఒక పనిచేసి సంపాదిస్తున్నా ఎంతకీ చాలని పరిస్థితి. వచ్చే ఆదాయం చాలక, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న భర్తలకు తామూ అండగా నిలవాలనుకున్నారు ఆ అతివలు. సమాజం ఏమనుకున్నా.. కుటుంబమే మిన్నగా భావించి బాడుగ ఆటోలు నడుపుతూ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. జీవనపోరాటంలో జీవిత చక్రాన్ని(స్టీరింగ్) తిప్పుతూ ముందుకు దూసుకుపోతున్నారు. రోజుకు వెయ్యి రూపాయలకు పైగా సంపాదిస్తూ.. కుటుంబానికి ఆర్థికంగా, అండగా నిలుస్తున్నారు ఈ ఆటోరాణులు.


ప్రయాణికుల నుంచి బాడుగ తీసుకుంటున్న రాణి

అతివలు ఆటోరాణులు

కుటుంబపోషణలో తమవంతు చేయూత

బతుకు భారమై..

ఆర్థిక ఇబ్బందులతో కొందరు

చేదోడుగా నిలవాలని మరి కొందరు

ఇతరుల వద్ద ఉపాధి కోసం వెళితే అవమానాలు

ఎవరివద్దా తలవంచకుండా ఆటో నడుపుతున్న మహిళలు



సాధారణంగా ఇంట్లో భర్త, భార్యాపిల్లలు, అత్తామామలు ఇదీ కుటుంబం. ఈ కుటుంబానికి భరోసాగా ఉండేది మగ వారు. ఉంటే చిన్నపాటి ఉద్యోగం లేదా రోజువారీ కూలీ పని చేసి ఇంటిని నెట్టుకొస్తుంటారు.అయితే మారిన పరిస్థితుల్లో అన్నింటి ధరలు విపరీతంగా పెరిగి పోయాయి. వచ్చే రాబడి తక్కువ కాగా ఖర్చులు మాత్రం అధికంగా ఉంటున్నాయి. దీనికితోడు పిల్లల చదువులు, ఇంటి అద్దెలకు చెప్పలేని వ్యయం అవుతోంది. ఈ తరుణంలో చాలీచాలని ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న భర్తలకు అండగా నిలుస్తూ తమదైన రీతిలో రాణిస్తున్నారు చీరాల ప్రాంత మహిళలు. జీవనాధారంగా ఆటోలను నడుపుతూ వచ్చే ఆదాయంతో కుటుంబపోషణలో తమవంతు సాయంగా నిలుస్తున్నారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న భర్తకు అండగా ఉంటున్నారు. ఎవరో ఒకరి దగ్గరకు పనికి వెళితే మహిళలనే చులకన భావం, వేధింపులు తప్పడం లేదని, అందుకే తామే సొంతంగా ఆటోలను నడుపుతూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటున్నామని పలువురు మహిళా ఆటో డ్రైవర్లు తెలిపారు.

- ఆంధ్రజ్యోతి, చీరాలటౌన్,

ఆర్థిక సమస్యలు చూడలేక..



నా భర్త రమేష్ బాబు చిరుద్యోగి. నేను డిప్లొమా కంప్యూటర్ ఇంజనీరింగ్ పూర్తి చేశాను. మాకు ముగ్గురు కుమార్తెలు. పెద్దమ్మాయి నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటోంది. రెండో అమ్మాయి ఇంటర్ సెకండియర్, మూడో అమ్మాయి పదో తరగతి చదువుతోంది. ముగ్గురు ఆడ పిల్లలతో అద్దె ఇంట్లో అవస్థలు పడి అప్పు చేసి స్థలం కొన్నాం. అందులో ఇల్లు కూడా కట్టాం. ఈక్రమంలో పిల్లల చదవులు, అప్పులు చక్కదిద్దేందుకు నాభర్త చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆయనకు తోడుగా ఉండాలనుకున్నాను. ప్రైవేటుగా ఉద్యోగాలు దొరక్కపోవడంతో భర్తను ఒప్పించి ఆటో నడుపుతున్నాను. మొదట్లో చాలామంది హేళన చేశారు. అయినా కుటుంబం కంటే ఏదీ ఎక్కువ కాదనుకున్నాను. అందుకే ఆటో నడుపుతున్నాను. ప్రస్తుతం రోజుకు రూ.వెయ్యి వస్తుంది. ఆటో వాయిదా, ఆయిల్‌కు రూ.500 పోగా, రూ.500 కటుంబానికి మిగులుతున్నాయి.

- వల్లూరి రాణి, సాయి కాలనీ

కుటుంబమే నాకు ముఖ్యం



నా భర్త కోటిరెడ్డి ప్రైవేటు ఎలక్ట్రీషియన్. అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాం. మా పిల్లలు ఒకరు 5వతరగతి, 1వ తరగతి చదువుతున్నారు. అనుకోని రీతిలో అప్పులబారిన పడ్డాం. నాభర్త శ్రమను చూడలేకపోయాను. తోడుగా కష్టంలో పాలు పంచుకోవాలనుకున్నాను. ఎక్కడైనా పనికి వెళితే.. వేధింపులు తాళలేక ఇబ్బందులు పడాల్సి వచ్చేది. అందుకే కుటుంబ పోషణ కోసం ఆటో నడుపుతున్నాను.

- కోమట్ల సుప్రజ, ఆటో డ్రైవర్

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు

కలెక్టర్ తమీమ్ అన్సారియా



ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పరిశ్రమలు, వ్యవసాయం-దాని అనుబంధ రంగాలను బలోపేతం చేయడం ద్వారా జిల్లాను సమగ్ర అభివృద్ధిపథంలో నడిపించేలా దృష్టి సారించినట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈనెల 11,12తేదీల్లో అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సమావేశంలో జిల్లాకు సంబంధించి రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌లోని పలు అంశాలను ప్రధానంగా ప్రస్తావించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక పత్రికా ప్రకటనను కలెక్టర్ విడుదల చేశారు.

పారిశ్రామికంగా ముందుకు..

పామూరులో నిమ్జ్, దొనకొండలో పారిశ్రామికకారిడార్‌ను అభివృద్ధి చేయడం ద్వారా జిల్లాను పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో విరివిగా భూములు అందుబాటులో ఉండటంతో పాటు జాతీయ రహదారులు, నడికుడి-శ్రీకళహస్తి రైల్వే లైను కూడా ఈ ప్రాంతం నుంచి వెళ్లడం సానుకూల పరిణామమన్నారు. దొనకొండ ఇండస్ట్రీయల్ ఏరియా అభివృద్ధి కోసం వెలిగొండ ప్రాజెక్టు నుంచి నేరుగా ప్రత్యేక వాటర్ పైపులైన్ ఏర్పాటు చేయడం ద్వారా పారిశ్రామిక అవసరాలకు నీటి సమస్య లేకుండా చూడవచ్చని కలెక్టర్ తెలిపారు.

ఫిషింగ్‌హార్బర్ జిల్లాకు ఉపయోగకరం

కొత్తపట్నం వద్ద ఫిషింగ్ హార్బర్ రావడం వల్ల మత్స్యకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. దీనికి తోడు పాలేరు, ముసి నదులను అనుసంధానం చేస్తే ఆక్వా కల్చర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు రూ. 75 కోట్ల వరకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. తమిళనాడు నుంచి ప్రత్యేక సోనా బోట్లలో వస్తున్న మత్స్యకారుల వల్ల స్థానిక మత్స్యకారులకు సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని, ఈవిషయం తమదృష్టిలో ఉందని చెప్పినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి కృషి

జిల్లాలో పత్తి, పొగాకు,శనగ పంటల దిగుబడిని పెంచడంతో పాటు ప్రకృతి సేద్య విధానాన్ని మరిత ప్రోత్సహించేందుకు ఉన్న అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో వివరించినట్లు కలెక్టర్ తెలిపారు. కరువు పరిస్థితుల్లోనూ పంటలపై పెద్దగా ప్రతికూల ప్రభావం పడకుండా ఫెర్టిగేషన్ టెక్నాలజీతో సేద్యాన్ని ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. పశ్చిమప్రాంతంలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం 90వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగు అవుతున్నాయని, మరో లక్షా 50వేల హెక్టార్లకు సూక్ష్మసేద్యం ద్వారా దీనిని విస్తరించేలా దృష్టి పెట్టినట్లు కలెక్టర్ అన్సారియా తెలిపారు.

గోదాముల ఏర్పాటుపై దృష్టి

జిల్లాలోని ఖాళీగోదాములను అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి వాణిజ్యసంస్థలు లాజిస్టిక్ హబ్స్‌గా వినియోగించుకొనేలా దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా సంస్థలకు చెన్నై, హైదరాబాద్‌లలో ఇలాంటి హబ్స్ ఉన్నాయన్నారు. ఈ నగరాలకు మధ్యలో ఉన్న ప్రకాశం జిల్లా గుండా జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉన్నందున స్థానిక గోదాములను ఈ విధమైన లాజిస్టిక్స్ హబ్‌లుగా వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నిధులు కేటాయించాలని కోరిన కలెక్టర్

జిల్లాకు ప్రధాన నీటి వనరుగా నిలువనున్న వెలిగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తిచేసేందుకు నిధులు కేటాయించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రభుత్వాన్ని కోరారు. తద్వారా జిల్లాలో సాగు, తాగునీటి అవసరాలకు ఎలాంటి సమస్య ఉండదన్నారు. ఆ దిశగా ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు. ఒంగోలులో ప్రకాశం పంతులు పేరుతో ఏర్పాటు చేసిన ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయానికి పూర్తి స్థాయిలో సిబ్బందిని కేటాయించి బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ ప్రస్తావించారు. స్వంత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయింపుతో పాటుట్రిపుల్ ఐటీ కోసం నిధులు కావాలని కలెక్టర్ కోరారు.

డెయిరీ పునరుద్ధరణపై ప్రభుత్వం దృష్టి సారించాలి

జిల్లాకు తలమానికంగా నిలిచిన ఒంగోలు డెయిరీ పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళలను లక్షాధికారులుగా చేయడానికి, ప్రధానంగా ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామిక వేత్తగా ఎదిగేలా చూడాలన్న ప్రభుత్వ ఆలోచనను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ డెయిరీ పునరుద్ధరణ కూడా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పశుపోషణ ఆధారంగా జీవనోపాధి పొందుతున్న వారిని ఆర్థికంగా మరింత బలోపేతం చేసి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి డెయిరీ పునరుద్ధరణ ప్రత్యేక ఉత్ప్రేరకంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.

పర్యాటక అభివృద్ధికి సముచిత స్థానం కల్పించాలి

స్వర్ణాంధ్ర-47 విజన్ డాక్యుమెంట్‌లో ప్రస్తావించిన పర్యాటక అభివృద్ధి ప్రణాళికలో జిల్లాకు కూడా సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ఉన్న తీర ప్రాంతం, అధ్యాత్మిక కేంద్రాలు, చారిత్రక విశిష్టత కలిగిన మానవ నిర్మిత కంభం చెరువు, తదితర అంశాలను కలెక్టర్ తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ప్రస్తావించారు. వీటిని తగిన విధంగా అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకంగా జిల్లాముందడుగు వేస్తుందని తెలిపారు. తద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని కలెక్టర్ తెలిపారు.

అభివృద్ధి పథంలో రియల్ ఎస్టేట్

జిల్లానుంచి జాతీయ, రాష్ట్ర రహదారులు, రైలు మార్గాలు వెళ్తున్నందున కనెక్టివిటీ పెరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. దీనికి తోడు అమరావతికి దగ్గరలో ఉండటం వల్ల ఇప్పటికే రియల్ ఎస్టేట్ అభివృద్ధి పథంలో సాగుతుందన్నారు. జిల్లాలో స్థానిక అవసరాలకు తగినట్లుగా మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా స్థిరాస్తిరంగం మరింతఅభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఈ దిశగా ఉన్న మరిన్ని అవకాశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో మానవ వనరులు పుష్కలంగా ఉన్నందున వారి ఆసక్తి మేరకు వివిధరంగాల్లో తగిన నైపుణ్యం కల్పించడం కోసం ప్రస్తుతం చేపట్టిన చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను కూడా కలెక్టర్ అన్సారియా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.


మహాసభలో పాల్గొన్న నాయకులు

ప్రకాశించాలంటే రూ.10వేల కోట్లు కేటాయించాలి

- సీపీఎం జిల్లా మహాసభ తీర్మానం
- చీమకుర్తిలో ప్రతినిధుల సభ ప్రారంభం
- హాజరైన రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

చీమకుర్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి) : ప్రకాశం జిల్లా వెలుగులు విరజిమ్మాలంటే జిల్లా అభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించాలని సీపీఎం జిల్లా మహాసభ తీర్మానం చేసింది. సీపీఎం జిల్లా మహాసభల్లో భాగంగా చీమకుర్తిలో రెండోరోజైన శనివారం ప్రతినిధుల సభ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపు విషయంలో గత ప్రభుత్వం లాగే కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కేంద్రప్రభుత్వం మతోన్మాద అజెండాను అమలు చేస్తుందని ఆరోపించారు. ఇక మద్యం వద్దన్నా ఊరువాడా విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతుండటం బాధాకరమని చెప్పారు. క్రిమినల్ చట్టాల్లో మార్పులు ప్రభుత్వం మీద ప్రజల్లో పెరిగే వ్యతిరేకతను దారిమళ్లించాటానికేనని తెలిపారు. ఈఎస్ఐ ఆసుపత్రిని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. కర్నూల్‌రోడ్‌ను నాలుగులైన్ల రహదారిగా ఒంగోలు-బేస్తవారపేట రహదారిని విస్తరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కారుసాల సుబ్బరావమ్మ, ఉమామహేశ్వరరావు, మాల్యాద్రి, ఎస్‌కే.మాబు, కొండారెడ్డి, సయ్యద్ హనీఫ్, ఆంజనేయులు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రైలులో నుంచి జారిపడి ఒకరికి గాయాలు

ఒంగోలు(క్రైం), డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి): రైలులో నుంచి జారి పడిన ప్రయాణికుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ ఘటన ఒంగోలు-అమ్మనబ్రోలు మధ్యలో శుక్రవారం రాత్రి జరిగింది. హైదరాబాద్ వెళుతున్న పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలులో నుంచి జారిపడిన వ్యక్తి బత్తుల మునలయ్యగా పేరు చెబుతున్నాడు. అయితే మిగిలిన వివరాలు చెప్పలేకపోతున్నాడు. క్షతగాత్రుడిని రిమ్స్‌కు తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు తెలిసిన వారు 9440627647, 9440627646 సెల్ నంబర్లకు సమాచారం తెలియజేయాలని కోరారు.

పరిశ్రమల లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పరిశ్రమల లైసెన్సులను వాటి యజమానులు ఈనెలాఖరులోపు రెన్యువల్ చేయించుకోవాలని పరిశ్రమల జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శైలేంద్రకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 సంవత్సరానికి గాను లైసెన్సు ఫీజును అపరాధ రుసుం లేకుండా రెన్యువల్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే వార్షిక రిటన్స్‌ను వచ్చే ఏడాది ఏప్రిల్‌లోగా ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని ఆయన కోరారు.

నేడు అమరజీవి వర్ధంతి కార్యక్రమాలు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పదిగంటలకు ఒంగోలులోని సీవీఎన్ రీడింగ్ రూం వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమశాఖ అధికారి ఎం.అంజల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా అక్కడి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు కూడా హాజరవుతారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

దయామణి కోసం పోలీసుల వేట

- చిన్న బిడ్డలను విక్రయిస్తున్న వైనం
- ఏడాది క్రితం బాలికను కిడ్నాప్ చేసింది ఈ ముఠా పనేనా?

ఒంగోలు(క్రైం), డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులో గత శుక్రవారం కిడ్నాప్‌కు గురైన బాలుడిని పోలీసులు క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. అయితే ఇక్కడే పోలీసులకు కొత్త అనుమానం వచ్చింది. ఏడాది క్రితం కిడ్నాప్ గురైన బాలికను అపహరించింది ఈ ముఠా పనేనా అనే కోణంలో విచారిస్తున్నారు. స్థానిక బాలాజీనగర్‌లోని పోతురాజుపాలెంనకు చెందిన దయామణికి ముగ్గురు పిల్లలు, భర్త ఉన్నారు. అయితే ఏడాది క్రితం ఆమె వారిని వదిలేసి ప్రగతీనగర్‌లో నివాసం ఉంటున్న మణికంఠతో కలిసి ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాది బాతులు కాసుకుంటూ జీవనం సాగిస్తున్న నెల్లూరు జిల్లాకు చెందిన వారు స్థానిక అగ్రహారం గేటు సమీపంలో నివాసం ఉంటున్నారు. వారి తొమ్మిది నెలల బాలిక తల్లి పక్కలో ఉండగా ఓ జంట వచ్చి అపహరిచుకెళ్ళారు. అయితే ఇంత వరకు ఆ బాలిక ఆచూకీ తెలియ లేదు. దీంతో దయామణి జంట ఈ నేరానికి పాల్పడి ఉంటారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అయితే గుడ్లూరు మామిడితోటలలో శుక్రవారం రాత్రి పదినెలల బాలుడిని అపహరించిన దయామణి, మణికంఠలు పరారీ కావడంతో అనుమానం ఇంకా బలపడింది. అంతేగాకుండా దయామణిది పోతురాజుపాలెం కావడం, బాతులు కాసుకునే వారు సమీపంలో నివాసం ఉండటం, దీంతో బాలిక కిడ్నాప్ ఉదంతంపై ఆరా తీస్తున్నారు. పోలీసులు వారి కోసం గాలిస్తున్నారు. వారు పోలీసులకు పట్టుబడితే బాలిక కిడ్నాప్ కేసులో పురోగతి వచ్చే అవకాశం ఉంది. దయామణి పిల్లలను అపహరించి విక్రయిస్తూ ఉంటుందని ప్రాథమికంగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. దీంతో నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చేస్తున్నారు.

కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

- సీఎం చంద్రబాబును కలిసి విజ్ఞప్తి


సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల జేఏసీ ప్రతినిధులు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసును రెగ్యులర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు లెక్చరర్ల జేఏసీ నాయకులు కోరారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబునాయుడును కలిసి ఈమేరకు వినతిపత్రాన్ని జేఏసీ చైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో చైర్మన్ కల్లూరి శ్రీనివాసులు అందజేశారు. కొన్నిశాఖల ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు రాగా ఏప్రిల్ 1నుంచి వారంతా సేవలు అందిస్తున్నారని సీఎం దృష్టికి తీసుకెళ్ళారు. అదే ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులుగా ఉన్న కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీస్ వివరాలన్ని న్యాయ సలహాకోరుతూ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ పంపారన్నారు.

ఆ సమయంలోనే ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియ మొత్తం నిలిచిపోయిందని, అందువల్ల కాంట్రాక్టు లెక్చరర్లని రెగ్యులర్ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, కాంట్రాక్టు లెక్చరర్ల రెగ్యులరైజేషన్ పెండింగ్ అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారని జేఏసీ చైర్మన్ సురేష్ తెలిపారు.

కనులపండువగా కనకదుర్గ భవానీ నగరోత్సవం

చీమకుర్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి) : చీమకుర్తిలో కనకదుర్గా భవానీ అమ్మవారి 34వ వార్షిక నగరోత్సవం శనివారం కనుల పండువగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీగంగా పర్వతవర్ధిని సమేత సాక్షి రామలింగేశ్వరస్వామి దేవస్థానం వద్దకు 516 కలశాలను చేబూని 516మంది మహిళా భక్తులు గాంధీనగర్‌లో కోదండరామస్వామి దేవస్థానం నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి అభిషేకాన్ని నిర్వహించారు.

బాలికలు దివ్యజ్యోతులతో ఊరేగింపులో ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో గురుభవాని సూది వెంకట్రావు, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, శేషారెడ్డి, భీమన రమణయ్య, రామలింగం, తుమ్మల సుబ్బారావు, గోసి శ్రీనివాసరావు, సర్వదీక్షాస్వాములు, భక్తులు పాల్గొన్నారు.


నగరోత్సవంలో పాల్గొన్న దీక్షాదారులు

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

క్లీన్ స్వీప్ చేసిన టీడీపీ మద్దతుదారులు ● ఎన్నికలను వైసీపీ బహిష్కరణతో బరిలో నిలిచేందుకు ముందుకు రాని అభ్యర్థులు



చీమకుర్తి మైనర్ చెరువు కమిటీ సభ్యులను సత్కరించిన నాయకులు

ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి నియోజకవర్గాల్లో శనివారం సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాతంగా జరిగాయి. ఈ సందర్భంగా దాదాపు అన్ని చోట్ల టీడీపీ మద్దతుదారులు కమిటీలను ఏకగ్రీవంగా కైవసం చేసుకోవడం విశేషం. వైసీపీ ఈ ఎన్నికలను బహిష్కరించడంతో బరిలో నిలిచేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఎన్నికల్లో సత్తా చాటడంతో టీడీపీ నాయకులు పలు చోట్ల సంబరాలు చేసుకున్నారు.

ఒంగోలు మండలంలో..

ఒంగోలు(రూరల్), డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం పెళ్లూరు చెరువు నీటిసంఘం ఎన్నిక శనివారం పండ గ వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగింది. సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఎన్నికల్లో అభ్యర్థిగా మద్దు లూరి అయ్యన్న, సభ్యులుగా నీలి రమణయ్య, గద్దగుంట బ్ర



పెళ్లూరు చెరువు నీటి సంఘం సభ్యులు

హ్మయ్య, నాగం వెంకటేశ్వర్లు, వడ్డానపు శ్రీను, టి.వెంక టసుబ్రహ్మణ్య అన్వేష్ ఒక్కొక్క నామినేషన్ వేయటంతో ఎ న్నిక ఏకగ్రీవం అయింది. వైస్ ప్రెసిడెంట్‌గా నాగం వెంకటే శ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేట ర్ నాగం వెంకటశేషయ్య, నాయకులు అంచెల చంద్రశేఖర్, రావెళ్ల వెంకటరావు, సన్నెబోయిన జాలయ్య, వేవనబోయిన ప వన్‌కళ్యాణ్, మట్టి కిరణ్, మద్దులూరి శేఖర్, జనసేన నా యకుడు మెరికన పల్లి నరేంద్రబాబు పాల్గొన్నారు.

కొత్తమామిడిపాలెంలో..

ఒంగోలు నగరం కొత్తమామిడిపాలెంలో శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా పెం డ్యాల రోశయ్య, ఉపాధ్యక్షుడిగా మేదరమెట్ల రవిచంద్రబాబు ల ను ఎన్నుకున్నారు. పబ్బిశెట్టి వనజాక్షి, మేదరమెట్ల రవిచం ద్రబాబు, మేదరమెట్ల హరికృష్ణ, పెండ్యాల రోశయ్య, గండి రా ఘవరావు, దగ్గుబాటి వెంకటేశ్వర్లు మాత్రమే ఒక్కో నామినే ష న్ వేశారు. ఎన్నికల అధికారిగా ఏఈ కిరణ్ వ్యవరించారు.

కొప్పోలులో..



విజయసంకేతం చూపుతున్న కొప్పోలు1, 2 నీటి సంఘాల అధ్యక్షులు

కొప్పోలు-1 నీటి సంఘం అధ్యక్షుడుగా బత్తినేని కృష్ణమూ ర్తి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు కొప్పోలు ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన ఎన్నికల్లో జిల్లెలమూడి నర సింహారావు, బొల్లినేని రామ్‌మోహనరావు, కుర్రి వెంకారెడ్డి, బ ట్టు కోటేశ్వరరావు, కాట్రగడ్డ వెంకట కృష్ణారావు, దొండపాటి శేషయ్య, బత్తినేని కృష్ణమూర్తి, కాట్రగడ్డ దేవేంద్రరావు, కా ట్ర గడ్డ రణధీర్, కనుబద్ది కృష్ణారెడ్డి, పల్లపోలు శింగారెడ్డి, తా టిపర్తి జనార్దనరెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా జిల్లెలమూ డి నరసింహారావును ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఏ ఈ సుష్మ వ్యవహరించారు.

కొప్పోలు-2 నీటి సంఘం అధ్యక్షుడిగా పోతినేని వేణుబాబు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. ఒంగోలులోని ఎఫ్‌సీఐగూడెంలో జరిగిన ఎన్నికల్లో కాట్రగడ్డ వీరరాఘవరావు, రావి శ్యామల, భైరపునేని తిరుపతిరావు, బాలినేని వెంకటశేషమ్మ, పి.మోషే, ఉంగారాల పెద్దవెంకయ్య పైనేని వెంకట్రావు, పోతినేని వేణు బాబు, రాపూరి సుధీర్‌కుమార్, మన్నెం వెంకటసురేష్‌బాబు, ఉప్పుటూరి వెంకటసుబ్బారావు ఏకగ్రీవమయ్యారు. అయితే 6వ టీసీకి ఎవరూ నామినేషన్ వేయలేదు. ఉపాధ్యక్షుడిగా కా ట్రగడ్డ వీరరాఘవరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్ని కల అధికారిగా డి.శివప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమం లో కార్పొరేటర్ దాచర్ల వెంకటరమణయ్య, ఎన్నికల టీడీపీ ఇ న్‌చార్జి షేక్ కపిల్‌బాషా, నాయకులు కాట్రగడ్డరఘుపతి, న డిపినేని భాస్కర్, వడ్లమూడి మునీంద్ర, గద్దల శ్రావణ్, కా ట్రగడ్డ వెంకటరమణయ్య, దొడ్డా చంద్రశేఖర్, ఉప్పుటూరి నా గేశ్వరరావు, ఈదర వంశీ, పారా రమేష్, వెంకటస్వామి, పు ల్లా ప్రభాకర్, గోనుగుంట సుబ్బారావు, శనగల నరసారెడ్డి, మన్నెం వెంకటసురేష్, షేక్ రహిమునీషా పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

యరజర్లలో..

ఒంగోలు మండలం యరజర్లలోని స్కూలులో జరిగిన నీటి సంఘ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. అధ్యక్షుడిగా గోదాసు వెంకటస్వామి, ఉపాధ్యక్షుడిగా కంకణాల ఆంజనేయులు, స భ్యులుగా మక్కెన రాంబాబు, కంకణాల ఆంజనేయులు, అన్న పురెడ్డి వెంకటరావు, కోమటినేని ఉమామహేశ్వరరావు, పు వ్వాడ వెంకటరావు, గోదాసు వెంకటస్వామి, తాళ్లూరి శ్రీనివా సులు, సన్నిబోయిన రమేష్, గంగి అనిల్, నలమలపు శ్రీకాం త్‌రెడ్డి, తోటకూర శ్రీకాంత్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎం పీటీసీ జి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు మండలంలో 17 సంఘాలు ఏకగ్రీవం

సంతనూతలపాడు: మండలలో 12 మేజర్లకు సంబంధించి 18 నీటి సంఘాలకు శనివారం అధికారులు ఎన్నికలు నిర్వ హించారు. వాటిలో 17 నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎ న్నిక ఏకగ్రీవం అయ్యాయి. సంతనూతలపాడు-1 నీటి సం ఘం అధ్యక్షుడిగా చెరుకూరి శ్రీను, ఉపాధ్యక్షుడు ముప్పారాఘ వు, సంతనూతలపాడు-2కి అధ్యక్షుడిగా మన్నం రంగనాయక మ్మ, ఉపాధ్యక్షుడిగా తుల్లిబల్లి బ్రహ్మయ్య. పి.గుడిపాడు అధ్య క్షుడిగా కాజా పరశురాంరెడ్డి, ఉపాధ్యక్షుఇగా నాదెండ్ల రా మ క్రిష్ణ, గుమ్మళంపాడు-1 అధ్యక్షుడిగా నువ్వుల శ్రీనివాసరావు, ఉ పాధ్యక్షులుగా బొడ్డపాటి శేషారావు, గుమ్మళంపాడు-2 అధ్యక్షు డిగా బొడ్డపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా చిట్టిబోయిన శ్రీనివాసరావు, చిలకపాడు అధ్యక్షుడిగా బొమ్మినేని తిరుపతి స్వామి, ఉపాధ్యక్షుడిగా నూతలపాటి వెంకటేశ్వర్లు, మంగమూ రు అధ్యక్షుడిగా అబ్బూరి శ్రీను, ఉపాధ్యక్షుడిగా నల్లూరి వంశీ క్రిష్ణ, పేర్నమిట్ట-1 అధ్యక్షుడిగా నల్లూరి క్రిష్ణారావు, ఉపాధ్యక్షు డిగా కందుకూరి సుబ్బారావు, పేర్నమిట్ట-2 అధ్యక్షుడిగా అన్ను రమేష్, ఉపాధ్యక్షుడిగా ఆదిరెడ్డి సుబ్బారెడ్డి, పేర్నమిట్ట-3 అధ్య క్షుడిగా మాదాసు వెంకటరమణమ్మ, ఉపాధ్యక్షుడిగా పర్వతరె డ్డి శ్రీనివాసరావు, ఎండ్లూరు-1 అధ్యక్షుడిగా గోరంట్ల సుబ్బా రావు, ఉపాధ్యక్షుడిగా గుర్రం క్రిష్ణారావు, ఎండ్లూరు-2 అధ్యక్షు డిగా గుర్రం కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడి గా కోయి తిరుపత య్య, ఎనికపాడు అధ్యక్షుడిగా బొడ్డపాటి వెంకటేశ్వర్లు, ఉపా ధ్యక్షుడిగా కోయి సింగయ్య, మద్దులూరు అధ్యక్షుడిగా నన్నూరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా అనుమాల సత్యనారాయణలు ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు.

మైనంపాడులో..

మైనంపాడు నీటి సంఘానికి 7 టీసీలు ఏకగ్రీవం కాగా 5 టీసీలకు ఎన్నిక జరగలేదు. మైనంపాడు-1 అధ్యక్షుడిగా ఉప్ప లపాటి శేషగిరి, ఉపాధ్యక్షుడిగా రాయపాటి ఆదిశేషు, మైనం పాడు-2 అధ్యక్షుడిగా పోతినేని వెంకట్రావు, ఉపాధ్యక్షుడిగా పో తినేని వెంకటనరశింహారావు, మైనంపాడు-3 అధ్యక్షుడిగా గోగి నేని రమేష్, ఉపాధ్యక్షుడిగా ఆళ్ల బ్రహ్మయ్య, రుద్రవరం అధ్య క్షుడిగా కాకర్ల వెంకటచలపతిరావు, ఉపాధ్యక్షుడిగా ఉప్పలపా టి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

రెండు టీడీపీ..మరోటి స్వతంత్ర అభ్యర్థి కైవసం

నాగులుప్పలపాడు: మండల పరిధిలోని అమ్మనబ్రోలు, తి మ్మసముద్రం 1, 2 ప్రాదేశికాల నీటి సంఘాల ఎన్నికల్లో రెం డు చోట్ల తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎ న్నిక కాగా మరో చోట స్వతంత్ర అభ్యర్థి ఎన్నికయ్యారు. అమ్మ నబ్రోలులో 6 ప్రాదేశికాలకు, తిమ్మసముద్రం-1 లో 12 ప్రాదేశికాలకు, తిమ్మసముద్రం-2లో 12 ప్రాదేశికాలకు శనివా రం అధికారులు ఎన్నికలు నిర్వహించారు. అమ్మనబ్రోలులో మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరి, తిమ్మసము ద్రం-2లో టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్‌కుమార్, ప్రధానకార్యదర్శి కాకర్ల లక్ష్మీవరప్రసాద్ అభ్యర్థులను సమన్వ



అమ్మనబ్రోలులో నియామకపత్రం అందిస్తున్న ఎంపీడీవో మహాలక్ష్మి

యం చేసి నామినేషన్‌లు దాఖలు చేయించారు. తిమ్మసము ద్రంలో తొలుత పోటీలో ఉండేందుకు ప్రయత్నాలు చేసిన ప్ర త్యర్థులు చివరికి వెనుదిరిగారు. దీంతో ఎన్నికలు ఏకగ్రీవమైన ట్లు అధికారులు ప్రకటించారు. తొలుత టీడీపీ మద్దతుతో గెలి చి నియామక పత్రం అందుకొన్న తరువాత తాను స్వతం త్ర అభ్యర్థిగా ప్రకటించుకోవడంతో మూడు నీటి సంఘాలకు రెండు టీడీపీ, తిమ్మసముద్రం-1లో స్వతంత్ర అభ్యర్థి ఎన్నిక య్యారు. అమ్మనబ్రోలు నీటి సంఘం అధ్యక్షుడిగా వలేటి పాం దురంగారావు, ఉపాధ్యక్షుడిగా పోకూరి రవికిరణ్‌కు ఎంపీ డీవో మహాలక్ష్మి నియామక పత్రం అందించారు. తిమ్మసము ద్రం-1లో అధ్యక్షుడిగా బాలిన రామమూర్తి(స్వతంత్ర), ఉపా ధ్యక్షు డిగా కొండ్రగుంట శ్రీనివాసరావు, తిమ్మసముద్రం-2లో అధ్యక్షు డిగా తేళ్ల శేషుబాబు, ఉపాధ్యక్షుడిగా ఎడవల్లి వీరయ్య లకు తహసీల్దార్ కె.ప్రవీణ్‌కుమార్, డీటీ వాసుదేవరావులు నియా మకపత్రాలను అందజేశారు. మొత్తంగా ప్రశాంతంగా సాగు నీటి ఎన్నికలు ముగిశాయి.

కొత్తపట్నం మండలంలో..

కొత్తపట్నం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు సాగు నీటి సంఘాలకు శనివారం ఎన్నికలు ప్రశాంతం గా జరిగాయి. అన్ని చోట్లా టీడీపీ మద్దతుదారులే విజయం సాధించారు. వైసీపీ వర్గీయులు ఎక్కడా పోటీకి దిగలేదు. పా దర్తి నీటి సంఘానికి చైర్మన్‌గా మూగ పోలురాజు, వైస్ చైర్మన్‌గా వాటంబేటి శ్రీరాములు ఎన్నికయ్యారు. ఆలూరు నీటి సంఘానికి కనుబద్ది పుల్లారెడ్డి చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా గాదె లింగారెడ్డి, ఈతముక్కల-1 నీటిసంఘానికి చైర్మన్‌గా సూరగాని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పొన్నెపూడి చిన్న, ఈతముక్కల -2కు చైర్మన్‌గా బద్దెల రామసుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడిగా మట్టా మోహనరావు ఎన్నికయ్యారు. అల్లూరు చెరువు సాగునీటి సం



కమిటీతో మాట్లాడుతున్న తహసీల్దార్ మధుసూదనరావు

ఘానికి అధ్యక్షులుగా గుత్తికొండ వెంకటసుబ్బమ్మ, ఉపాధ్యక్షు డిగా మిట్నసల జయరావు, అల్లూరు-కొత్తపట్నం సాగునీటి సంఘం-1 అధ్యక్షులుగా బంకా వెంకయ్య, ఉపాధ్యక్షులుగా బొ మ్మిరెడ్డి శీనారెడ్డి ఎన్నికయ్యారు.

మద్దిపాడు మండలంలో..

మద్దిపాడు: మండల పరిధిలో ఉన్న నాలుగు నీటి సం ఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. లింగం గుంట నీటి సంఘానికి పాలెపు రమేష్ చంద్రశేఖర్ అధ్యక్షు నిగా, బెజవాడ శ్రీనివాసరావు ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. దొడ్డవరం నీటి సంఘానికి గోరంట వెంకటేశ్వర్లు అధ్యక్షునిగా,



దొడ్డవరం నీటి సంఘంతో అధికారులు

మండేపూడి రామాంజనేయులు ఉపాధ్యక్షునిగా ఎన్నిక కాగా, నేలటూరుకు అధ్యక్షునిగా చెరుకూరు అంజయ్య, ఉపాధ్యక్షుని గా కుంచాల వెంకటేష్, అలాగే ధేనువకొండ-1 నీటి సంఘా నికి పొలగాల సుబ్బారావు అధ్యక్షునిగా, జొన్నలగడ్డ రామారా వు ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. వైసీపీ ఈ ఎన్నికలను బ హిష్కరించటంతో అన్ని చోట్లా టీడీపీకి చెందిన వారి ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

కొండపి నియోజకవర్గంలో 46 సంఘాలు ఏకగ్రీవం



కొండపి చెరువు సాగునీటి సంఘం సభ్యులు

కొండపి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సాగు నీటి సంఘా ల ఎన్నికల్లో టీడీపీ క్లీన్ స్వీప్ చేసింది. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 46 డబ్ల్యూయూఏలకు శనివారం ఎన్నికలు జరిగాయి. అన్ని చోట్లా చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల పద వులను అధికార పార్టీ మద్దతుదారులు ఏకగ్రీవంగా కైవసం చే సుకున్నారు. ప్రతిపక్ష వైసీపీ పోటీకి దూరం అని ప్రక టించింది. ఈనేపథ్యంలో ఒక్క టీసీలో కూడా వైసీపీ సభ్యులు నామినేషన్ వేయలేదు. దీంతో వందశాతం చెరువుల పాలకవ ర్గాలు టీడీపీ ఖాతాలో చేరాయి.

కొండపి మండలంలో..

కొండపి మండలంలోని ఆరు సాగునీటి చెరువులకు ఎ న్ని కలు నిర్వహించగా అన్నీ ఏకగ్రీవమయ్యాయి. కొండపి పీ డ బ్ల్యూడీ చెరువుకు అధ్యక్షుడిగా గతంలో పనిచేసిన మాని కొం డ వెంకటేశ్వర్లు తిరిగి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ము ప్ప రాజు గోపాల్ ఏకగ్రీవమయ్యారు. ముప్పవరం గుర్రప్ప చెరు వు సంఘం అధ్యక్షుడిగా బొడ్డపాటి సుధాకర్, ఉపాధ్యక్షురా లిగా గంగిశెట్టి పున్నమ్మ, తాటాకులపాలెం చెరువు సంఘం అధ్యక్షుడిగా గంగిరెడ్డి కోటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా శిరిగిరి భీ మారెడ్డి ఎన్నికయ్యారు. పెట్లూరు ఊరచెరువు సంఘం అధ్య క్షుడిగా కందిమళ్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడిగా వే ముల లచ్చేర్సు, పెట్లూరు కొండపనాయుడు చెరువు సంఘం అధ్యక్షు డిగా తానికొండ అంజనేయులు, ఉపాధ్యక్షుడిగా లక్కు బాల య్య, పెట్లూరు పిల్లివాగుచెరువు అధ్యక్షుడిగా వేముల మల్లికా ర్జున, ఉపాధ్యక్షుడిగా చేరెడ్డి చెన్నయ్య ఏకగ్రీ వమయ్యారు.

జరుగుమల్లి మండలంలో...



కామేపల్లి చెరువు సాగునీటి సంఘం సభ్యులు

మండలంలో మూడు చెరువులున్నాయి. కామేపల్లి చెరువు సంఘం అధ్యక్షురాలిగా మల్లెల ఆదిలక్ష్మమ్మ, ఉపాధ్యక్షుడిగా ప త్తి నరసింహం ఎన్నికయ్యారు. గొంగటిరెడ్డిపాలెం బ్రహ్మిళ్ల చెరువు సంఘం అధ్యక్షుడిగా మూలె చిన్నపరెడ్డి, ఉపాధ్యక్షు డి గా మూలె కృష్ణారెడ్డి, కె.బిట్రగుంట చెరువు సంఘం అ ధ్య క్షుడిగా చిమ్మిరి సురేష్, ఉపాధ్యక్షుడిగా కల్లగుంట హరి బాబు ఏకగ్రీవమయ్యారు.

పొన్నలూరు మండలంలో..

మండలంలో 5 సాగునీటి చెరువులున్నాయి. పొన్నలూరు చెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా మండవ ప్రసాద్, ఉపాధ్య క్షుడిగా పైడి సుబ్బారావు, చౌటపాలెం చెరువు సంఘం అధ్య క్షుడిగా ఉన్నం శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా మాదాల మాల కొండయ్య ఎన్నికయ్యారు. చెరుకూరు చెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా నల్లూరి తిరుపతినాయుడు, ఉపాధ్యక్షుడిగా కోటు



పొన్నలూరులో ఎంపికపత్రం తీసుకుంటున్న మండవ ప్రసాద్

మాలకొండయ్య, భోగనంపాడు నీటి సంఘం అధ్యక్షుడిగా డ బ్బుగొట్టు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా పిల్లి శ్రీనివాసరెడ్డి ఏ కగ్రీవమయ్యారు. జడ్.మేకపాడు చెరువు సంఘం అధ్యక్షుడి గా సన్నమూరి నరసింహారావు, ఉపాధ్యక్షుడిగా షేక్ మహ బూబ్ సుబాని ఎన్నికయ్యారు.

మర్రిపూడి మండలంలో..

మర్రిపూడి: మండలంలోని 13 నీటి సంఘాలకు శనివారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అన్నింటినీ టీడీపీ మద్దతు దారులు కైవసం చేసుకున్నారు. మర్రిపూడి పెద్దచెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా సారెడ్డి నర్సింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఆయన టీడీపీ ఆవిర్భావం నుంచి ఎలాంటి పదవు లు ఆశించకుండా నిబద్ధతతో పనిచేశారు. సుదీర్ఘకాలం తర్వా త నర్సింహారెడ్డికి పదవి దక్కడం పట్ల పార్టీ కార్యకర్తలు హ ర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షుడిగా గురిజాల తిరుపాలు ఎ న్నికయ్యారు. గంగపాలెం చెరువు అధ్యక్షుడిగా కుర్రా రమణ య్య, ఉపాధ్యక్షుడిగా కొప్పర్తి వెంకటేశ్వరరెడ్డి, గుండ్లసముద్రం అధ్యక్షుడిగా రేగుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కిలారి నా గయ్య, కెల్లంపల్లి చెరువు సంఘం అధ్యక్షుడిగా నెలకుర్తి చెం చయ్య, ఉపాధ్యక్షుడిగా భైరపునేని వెంకటాద్రి, పన్నూరు అధ్య క్షుడిగా రావులపల్లి నారాయణ, ఉపాధ్యక్షుడిగా విరిగిన చిన్న నర్సయ్య ఏకగ్రీవమయ్యారు. శివరాయునిపేట నీటి సంఘం అధ్యక్షుడిగా వేమిరెడ్డి రామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా జాజుల వెం కటప్ప, కాకర్ల అధ్యక్షుడిగా టీడీపీ సీనియర్ నాయకుడు చెరు కూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కొప్పాకు కోటేశ్వరమ్మ, చి





మర్రిపూడి నీటిసంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు తిరుపాలు

మట అట్లేరు చెరువు అధ్యక్షుడిగా కొప్పర్తి బ్రహ్మారెడ్డి, ఉపా ధ్యక్షుడిగా కొప్పర్తి కొండారెడ్డి, రామాయపాలెం చెరువు సం ఘం అధ్యక్షుడిగా యర్రమోతు కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడి గా పోకూరి కోటేశ్వరరావు, వేమవరం అధ్యక్షుడిగా కాకుమాని పేర య్య, ఉపాధ్యక్షుడిగా ముప్పరాజు శ్రీనివాసులు, తంగెళ్ల అధ్య క్షుడిగా గంగవరపు ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా బాలరాజు శ్రీ నివా సరాజు ఎన్నికయ్యారు. నర్సాపురం చెరువు సంఘం అధ్య క్షుడి గా నల్లూరి నరసింహం, ఉపాధ్యక్షుడిగా కట్టా శేషారావు, చి మటలోని లింగప్ప చెరువు అధ్యక్షుడిగా తూగుంట్ల నగిరిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఓగిరాల మాలకొండారె డ్డిని ఎన్నుకున్నారు.

సింగరాయకొండ మండలంలో..

సింగరాయకొండ: మండలంలో ఏడు సాగునీటి విని యోగదారుల సంఘాలు ఉండగా అన్నింటినీ టీడీపీ మద్దతు దారులు ఏకగ్రీవంగా దక్కించుకున్నారు. సోమరాజుపల్లి-1 నీటి సంఘం అధ్యక్షుడిగా కలికివాయి గ్రామానికి చెందిన టీ డీపీ సీనియర్ నాయకుడు మందలపు గాంధీచౌదరి, ఉపాధ్య క్షుడిగా నర్రావారిపాలెంకు చెందిన నర్రా రాంబాబు ఎన్నిక య్యారు. సోమరాజుపల్లి-2 అధ్యక్షుడిగా వేల్పుల వెంకయ్య, ఉ పాధ్యక్షుడిగా శీలం వెంకట్రావు, పాకల-1 నీటి సంఘం అ ధ్యక్షుడుగా బత్తుల రాజగోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వడ్లమూ డి పోలురాజు, పాకల-2 అధ్యక్షుడిగా ఊళ్లపాలెం మాజీ స ర్పంచ్ బాయిరెడ్డి మురళి, ఉపాధ్యక్షుడిగా బల్లెల శ్రీనివాసు



సోమరాజుపల్లి-1 సాగునీటి సంఘం

లరెడ్డి ఏకగ్రీవమయ్యారు. బింగినపల్లి నీటి సంఘం అధ్యక్షు డిగా పూడి రోశిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా నూకసాని సుధాకర్, కను మళ్ల నీటి సంఘం అధ్యక్షుడిగా మలినేని సింగయ్య, ఉపాధ్య క్షుడిగా తన్నీరు నారాయణ, కలికివాయి సంఘం అధ్యక్షుడిగా గణిపినేని సీతారామయ్య, వల్లెపు కోటేశ్వరరావు ఎన్నికయ్యా రు. సంఘాల పరిధిలోని సభ్యుల ఎన్నిక ఏకగ్రీవమైంది.

టంగుటూరు మండలంలో..

టంగుటూరు: మండలంలోని ఆరు మేజర్, మూడు మైనర్ సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నికలు ప్రశాంతంగా జరి గాయి. అన్నింటినీ ఏకగ్రీవంగా టీడీపీ మద్దతుదారులు ద క్కించుకున్నారు. కొణిజేడులోని సాగర్ కాలువ మేజర్ సాగు నీటి సంఘం అధ్యక్షుడిగా రామా శ్రీనివాసరావు, ఉపాధ్య క్షుడిగా పొనుగుపాటి కల్యాణకృష్ణ ఎన్నికయ్యారు. కొణిజేడు-2 సంఘానికి అధ్యక్షుడిగా రావి వెంకట్రావు, ఉపాధ్యక్షుడిగా నాగేశ్వరరావు ఏకగ్రీవమయ్యారు. కొణిజేడు మైనర్ సాగునీటి సంఘం అధ్యక్షుడిగా రామా సీతారామయ్య, ఉపాధ్య క్షుడిగా పుట్టా బ్రహ్మయ్య, వల్లూరు చెరువు సాగునీటి సంఘం అధ్య క్షుడిగా బత్తుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా తుళ్లూరి హరిబా బును ఎన్నుకున్నారు. సూరారెడ్డిపాలెంలో ఎన్నిక జరిగిన వా సేపల్లిపాడు మైనర్ ఇరిగేషన్ సాగునీటి సంఘం అధ్యక్షురా లిగా నీలి విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడిగా రామయ్య, వాసేపల్లి పాడు మేజర్ ఇరిగేషన్ సంఘం అధ్యక్షుడిగా దూడల రవి, ఉపాధ్యక్షుడిగా శ్రీహరి, కందులూరు మేజర్ సాగునీటి సం ఘం అధ్యక్షుడిగా బొల్లినేని వెంకటసుబ్బారావు, ఉపాధ్యక్షుడి గా ఉప్పుటూరి శ్రీనివాసులు ఏకగ్రీవమయ్యారు.

చీమకుర్తి మండలంలో..

చీమకుర్తి, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): నీటి సంఘాల ఎ న్నికలు చీమకుర్తి మండలంలో శనివారం ప్రశాంతంగా ముగి శాయి. చీమకుర్తి మేజర్ కాలువలకు సంబంధించి 54 నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మండలంలోని ఆ రు మైనర్ ఇరిగేషన్ చెరువులకు ఐదింటిలో ఏకగ్రీవం అ య్యాయి. జీఎల్‌పురం చెరువుకింద 28మంది ఓటర్లు ఉండగా ఒక్కరూ కూడా నామినేషన్ దాఖలు చేయకపోవటంతో ఎన్ని క నిలిచిపోయింది. కాగా చీమకుర్తి నీటి సంఘానికి అధ్య క్షుడిగా గోగినేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కన్నెగంటి శ్రీ నివాసరావు, పల్లామల్లికి అన్నంనేని రాఘవయ్య, బెల్లంకొండ రామచంద్రరావు, చంద్రపాడుకు దొడ్డా వెంకట్రావు, పాలపర్తి జయపాల్, అలాగే సూరాయపాలెం అధ్యక్షునిగా నిప్ప ట్లపా డుకు చెందిన ముప్వా సుబ్బారావు, ఉపాధ్యక్షునిగా శ్రీని వా సరావులు, ఇక మంచికలపాడుకు చలువాది శ్రీనివాసరావు, మ న్నం రాములు ఎన్నికయ్యారు. గోనుగుంట-1కు పాలడుగు వెంకటనారాయణ, బత్తుల వెంకట్రావు, గోనుగుంట-2కు పూనాటి యలమంద, పాపినేని సుబ్బారావు, పిడతలపూడికి వేల్పుల వెంకటేశ్వర్లు, ముండ్లమూరి నారాయణ, పులికొండ నీటి సంఘ అధ్యక్షుడిగా బెల్లం శ్రీనివాసరావు, మైలవరంనకు మన్నం శేషయ్య, కిలారి యలమంద, బండ్లమూడికి చినకో టయ్య, వెంకటసుబ్బారెడ్డి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికయ్యా రు. ధేనువకొండకు సుబ్బారావు, రామారావు, ఇక నేలటూరు



సూరాయపాలెం కమిటీ అధ్యక్షుడుగా సుబ్బారావు

కు చెరుకూరి అంజయ్య, కుంచాల వెంకటేష్ ఎన్నికయ్యారు. చీ మకుర్తి చెరువుకు ప్రెసిడెంట్‌గా శ్రీనివాసరెడ్డి, గొల్లపూడి నాగేశ్వరరావు, గోనుగుంటకు నల్లూరి మధుబాబు, కాలేషా, బూ సరపల్లికి తిరుపతిస్వామి, సుబ్బారావు, పులికొండకు తిరు పత య్య, సుబ్బారావు, చంద్రపాడుకు నల్లూరి రమాదేవి, కృష్ణ మూర్తిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరందరిని పట్టణ, మం డల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, రాఘవరావు, రమణయ్య, పూనాటి వెంకట్రావు అభినందనందించారు

పేస్ ముగిసిన అటల్ ఎఫ్‌డీపీ



సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, నిర్వాహకులు

ఒంగోలు విద్య, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని పేస్ ఇంజనీరిం గ్ కళాశాలలో రెండు వారాల నుంచి జరుగుతున్న ఫేస్ టు ఫేస్ అటల్ అడ్వా న్డ్ ఎఫ్‌డీపీ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమం ఏఐసీటీఈ న్యూఢిల్లీ అటల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగింది. ఇండస్ట్రీ విజిట్‌లో భాగంగా సెమీ కండక్టర్‌పై అవగాహన కల్పించారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రెడ్డి స ుధీర్ టీం ఆర్టికల్ అప్లికేషన్స్‌పై వివరించారు. అనంతరం కళాశాల కరస్పాం ఎంట్ ఎం.శ్రీధర్ మాట్లాడుతూ 14 రోజుల పాటు జరిగిన ఎఫ్‌డీపీ కార్యక్ర మాన్ని విజయవంతం చేసిన ఎఫ్‌డీపీ కో ఆర్డినేటర్‌డాక్టర్ జి.ఎర్నాను అభినం దించారు. ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, విభాగాధిపతి ఎం.అప్పారావు, కో ఆర్డినేటర్ ఎం.వెంకటేశ్వరరావు, డీన్ అనిల్‌కుమార్, సీవీ.సుబ్బారావు పాల్గొన్నారు.

మోటార్ సైక్లిస్టుకు గాయాలు

మద్దిపాడు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): గుండ్లాపల్లి పరిశ్రమల కేంద్రం ద గ్గర శనివారం జరిగిన ప్రమాదంలో యువకునికి గాయాలయ్యాయి. నాగులు ప్పలపాడుకు చెందిన ఆర్.మహేష్‌బాబు మార్టూరు వైపు మోటార్‌సైకిల్‌పై ప్ర యాణిస్తూ మరో మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో మహేష్‌బాబుకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

యూజర్స్ కన్సల్టేటీవ్ కమిటీ సభ్యునిగా సుధాకర్‌రావు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యో తి): విజయవాడ రైల్వే డివిజన్ యూజర్స్ కన్సల్టె టీవ్ కమిటీ సభ్యునిగా నాదెండ్ల సుధాకరరావు ని యమితులయ్యారు. స్థానిక రామనగర్‌లోని మా గుంట కార్యాలయంలో శనివారం సుధాకర్‌రావుకు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి నియామకప త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మా గుంటను శాలువతో సత్కరించారు. మాగుంట సి ఫార్సు మేరకు తనను నియమించడం సుధార్‌రా వు పట్ల హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో టీ డీపీ నాయకులు బెల్లం సత్యనారాయణ, తాతా ప్ర సాద్, కండే శ్రీనివాసులు, అయినాబత్తిన ఘన శ్యాం, కుప్పా రంగసాయి, చదలవాడ చంద్రశేఖర్,



సుధాకర్‌రావుకు నియామకపత్రం అందజేస్తున్న ఎంపీ మాగుంట

కోటపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం కర్నూలురోడ్డులో ఇటీవల ప్రారంభించిన సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌ను ఎంపీ మాగుంట సం దర్శించారు. ఇక రామనగర్‌లో రెండు రోజుల క్రితం ప్రారంభించిన మెడికవ్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను ఆయన సందర్శించారు. ఆ హాస్ప టల్ డాక్టర్లు శ్రీధర్‌బాబు, శ్రీనాథ్, రవళిలు ఆయ నకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ఏర్పాటు చేసిన నూతన సాంకేతిక మిషన్లను పరిశీలించారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని కేంద్రీయ విద్యాలయంలో జరుగుతు న్న కేవీఎస్ వ్యవస్థాపక దినోత్సవంలో మాగుంట పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మనీష్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్, కార్పొరేటర్ ఈద ర సురేష్, టీడీపీ నాయకులు తాతా ప్రసాద్, కొ లా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రవణానందకరం నాదయోగం

ఒంగోలు(కల్చరల్), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో శనివారం నాదయోగ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన అభ్యుదయ సినీ సంగీత విభావరి శ్రవణానందకరంగా కొనసాగింది. ముందుగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంగీతం మనిషికి ఎంతో శక్తిని ఇస్తుందని చెప్పారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకురాలు నాగవర్ధ ని, ప్రజా గాయకుడు నూకతోటి శరత్‌కుమార్ పర్యవేక్షణలో హైదరాబాద్, వై జాగ్, చెన్నై, విజయవాడ తదితర ప్రాంతాలకు చెందిన 30 మంది గాయకులు పలు చిత్రాలలోని గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో నగర మేయర్ గం గాడ సుజాత, ప్రముఖ పారిశ్రామిక వేత్త మండవ మురళీకృష్ణ, విద్యావేత్త గోరంట్ల రవికుమార్, నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ, డాక్టర్ మం



నృత్యం చేస్తున్న కళాకారులు

డవ కమల పాల్గొన్నారు. ఇర్మియా బృందం వాద్య సహకారాన్ని అంద జేయగా నడిమింటి గణపతి, డాక్టర్ నవీన్ చెట్టి, మీర్, ప్రజ్ఞ, వారిజ, వేదా ర్చన, కమల్ కిషోర్, స్వాతి, ఇందుశ్రీ, స్వాతి శ్రీధర్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షుడిగా శేషగిరి

ఒంగోలు(కల్చరల్), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): జనశక్తి భవన నిర్మా ణ కార్మికుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా బండారు శేషగిరి ఎ న్నికయ్యారు. సంఘ సమావేశం శనివారం స్థానిక విజయనగర్ కాలనీలో జరిగింది. ప్రస్తుత జిల్లా అధ్యక్షులు తమ్మిశెట్టి యానాది అధ్యక్షతన జరి గిన సమావేశంలో శేషగిరిని నూతన నగర అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్య ల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు. కా ర్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమ్ము సుధీర్, కార్మికులు పాల్గొన్నారు.

రేపటి నుంచి తిరుప్పావై ప్రవచనాలు



బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న గీతామందిర సభ్యులు

ఒంగోలు(కల్చరల్), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సంద ర్భంగా తిరుప్పావై ప్రవచనాలు సోమవారం నుంచి ఏర్పాటు చేసినట్లు ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరి వేంకటశ్రీనివాసులు తెలిపా రు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు సౌజ న్యంతో ఏర్పాటు చేసిన ఈ తిరుప్పావై ప్రవచనాలు ఒంగోలు నగరం గాం ధీరోడ్‌లోని గీతామందిరంలో ఉదయం 9 గంటల నుంచి జరుగుతాయని చెప్పారు. వచ్చే నెల 13వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమానికి సంబంధి ంచిన బ్యానర్‌ను గీతా మందిర భక్తబృంద సభ్యులు కృష్ణ, రాజేష్, ముప్వ ల సుబ్బారావు, విజయలక్ష్మి, రాజేశ్వరి, అరుణ, అనిత, రాధ, సుబ్రహ్మణ్యం తదితరులు శనివారం గీతామందరంలో ఆవిష్కరించారు.

క్రైం సమాచారం

ఆటో ఢీకొని మోటార్ సైకిలిస్ట్ మృతి


తీవ్ర గాయాలతో రోడ్డుపైవున్న మృతుడు వెంకటేశ్వర్లు

మార్కాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆటో, మోటార్‌సైకిల్ ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతిచెందిన ఘటన స్థానిక బోడపాడు రోడ్డులో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పుల్లలచెరువు మండలం మల్లాపాలెం గ్రామానికి చెందిన జి.వెంకటేశ్వర్లు(35) మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం, మల్లాపాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు వ్యక్తిగత పనులపై ద్విచక్ర వాహనంపై మార్కాపురం వైపు వస్తున్నాడు. ఇదే క్రమంలో కర్రలలోడు ఆటోతో తర్లుపాడు మండలం తాడివారిపల్లి గ్రామానికి చెందిన టి.వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఎస్టేట్ వైపు నుంచి మార్కాపురం పట్టణంలోకి వస్తున్నాడు. ఎదురెదురుగా వస్తోన్న రెండు వాహనాలు బోడపాడు చౌరస్తా సమీపంలో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న జి.వెంకటేశ్వర్లు ఛాతిపై, తలకు బలమైన గాయాలయ్యా యి. వెంటనే 108 వాహనంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలిస్తుండగా త్రిపురాంతకం సమీపంలో మృతిచెందాడు. ఆటోడ్రైవర్ టి.వెంకటేశ్వర్లుకు స్వల్పగాయాలు కావడంతో వైద్యశాలలో చికిత్సపొందుతు న్నాడు. ఈ మేరకు పట్టణ ఎస్సై సైదుబాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా టి.వెంకటేశ్వర్లు భార్య ఉన్నారు.

లోక్ అదాలత్‌లో 463 కేసులు పరిష్కారం


మాట్లాడుతున్న న్యాయాధికారి ఓంకార్

గిద్దలూరు టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గిద్దలూరు కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 463 కేసులు పరిష్కరించారు. బాధితులకు రాజీమార్గం ద్వారా రూ.1,87,12,929 లబ్ధిచేకూరింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో న్యాయాధికారి ఓంకార్ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకొని ప్రశాంత వాతావరణంలో ఉండాలన్నారు. కేసులు పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్‌అదాలత్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. మొత్తం 463 కేసులు పరిష్కారం కాగా సివిల్ కేసులు 29, క్రిమినల్ కేసులు 102, బీఎస్ఎన్ఎల్ కేసులు 7, చెక్‌బౌన్స్ కేసులు 4, గృహహింస కేసులు 3, భరణం కేసులు 5, ఎక్సైజ్ కేసులు 32, ఇతర కేసులు 271 ఉన్నాయి. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి బి.మేరీసారా దానమ్మ, స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జడ్జి తోట శ్రీనివాసులు, న్యాయవాదులు, పోలీసు, ఎక్సైజ్, బ్యాంక్, బీఎస్ఎన్ఎల్ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

16న జాబ్ మేళా

మార్కాపురం వన్‌టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నాక్ శిక్షణ కేంద్రంలో ఈ నెల 16న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎ.రవితేజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 7013950097 నెంబరును సంప్రదించాలన్నారు.

నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

అన్ని సంఘాలు కూటమి నేతల కైవసం


మార్కాపురంలో నామినేషన్ దాఖలు చేస్తున్న శ్రీనివాసరెడ్డి

మార్కాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు శనివారం నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. అన్నిచోట్లా కూటమి వర్గీయులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మార్కాపురం నియోజక వర్గం పరిధిలో మొత్తం 23 సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. ఆయా సంఘాల పరిధిలో తొలుత ఉదయం 8.00 గంటల నుంచి అధికారులు టీసీ సభ్యులకు ఎన్నికలు నిర్వహించేందుకు నామినేషన్లు స్వీకరించారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన వాళ్లు ఎవరూ ఎన్నికల్లో పాల్గొనలేదు. దీంతో దాదాపు అన్నిచోట్లా టీసీ సభ్యులు ఏకగ్రీవమయ్యారు. మధ్యాహ్నం అధికారులు టీసీ సభ్యుల ఆమోదంతో అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. నియోజకవర్గంలోనే పెద్దదైన మార్కాపురం చెరువుకు సంబంధించి 1వ టీసీ సభ్యుడు దగ్గుల శ్రీనివాసరెడ్డిని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షులను మధ్యాహ్నం నుంచి ఎన్నుకున్నారు. మార్కాపురం సబ్‌కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహసీల్దార్ చిరంజీవిలు ఎన్నిలకలను పర్యవేక్షించారు.

అభ్యర్థులను నిలబెట్టే సత్తా వైసీపీకి లేదు

- ఏపీ టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజి
- ఏకగ్రీవాలపై హర్షం


సమావేశంలో మాట్లాడుతున్న నూకసాని బాలాజీ

ఎర్రగొండపాలెం రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నీటి వినియోగదారుల సంఘాలకు సంబంధించి అభ్యర్థులను నిలబెట్టే సత్తా ప్రస్తుతం వైసీపీకి లేదని ఏపీ టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. శనివారం ఎర్రగండపాలెంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో జరుగుతున్న నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. అన్ని మండలాల్లో గ్రామాలలో టీడీపీ తరుఫున నిలబడిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. గత పాలనతో విసిగిన ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గౌరవిస్తున్నారన్నారు. రాక్షసపాలనతో ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఎన్నికలు జరిగిన ఏకగ్రీవంగా విజయాలు సాధిస్తారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో పాలన సుభిక్షంగా ఉందన్నా రు. పథకాలపై దృష్టిసారించి అన్ని పథకాలు ప్రజలకు అందేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు మండల పార్టీ కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, నాయకులు బీవీ సుబ్బారెడ్డి, బీసీ నాయకులు పాల్గొన్నారు.

కమనీయం చెన్నయ్య శాంతికల్యాణం


స్వామివారి శాంతి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మార్కాపురం వన్‌టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాయలసీమవాసుల ఇలవేల్పు మార్కాపురంలో వెలసిన శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామివారి శాంతికల్యాణం శనివారం కమనీయంగా, కనుల పండువగా నిర్వహించారు. ప్రధానార్చకులు శ్రీపతి అప్పనాచార్యుల ఆధ్వర్యంలో చెన్నకేశవస్వామి, రాజ్యలక్ష్మీ అమ్మవార్ల మూల విరాట్‌లకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అనంతరం ఆలయ మధ్య రంగ మండపంలో నిత్యపూజలు అందుకునే శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఉత్సవర్లను శోభాయమానంగా అలంకరించారు. అనంతరం వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణ ఘట్టాలు నిర్వహించారు. కళ్యాణ ఘట్టాలు తిలకించిన భక్తులు భక్తి పారవశ్యంతో జైజై చెన్నకేశవ నామస్మరణతో ఆలయంలో మార్మోగాయి. రాయలసీమ నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష్మీచెన్నకేశవస్వామి కళ్యాణ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కల్పించారు. ఈఓ గొలమారి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది కార్యక్రమాలు పర్యవేక్షించారు.

నీటి సంఘం పేరు	అధ్యక్షుడు	ఉపాధ్యక్షుడు
కంభం మండలంలో		
హెచ్‌గూడెం	నన్నెబోయిన వెంకటలక్ష్మి	పెద్దిరెడ్డి నరేంద్రరెడ్డి
ఎల్.కోట నీటి సంఘం	రావూరి చిన్నవెంకటరాజులు	వేములపాటి చిన్నవెంకటసుబ్బయ్య
చిన్నకంభం	పార్శ ఆదినారాయణ	ఆవుల పుల్లయ్య
కంభం	నండూరి ఆదినారాయణ	తుమ్మల వెంకటేశ్వర్లు
తురిమెళ్ల మైనర్ ఇరిగేషన్	నారిశెట్టి వెంకటస్వామి	కశెట్టి రాంప్రసాద్
వై.పాలెం నీటి సంఘం	చేగిరెడ్డి చిన్నవెంకటరెడ్డి	బత్తుల మస్తాన్
లింగాపురం సాగునీటి సంఘం	కంబాల నాగయ్య	నరాల రమణరెడ్డి
కొనకనమిట్ల మండలంలో		
తువ్వపాడు నీటిసంఘం	మూడమంచు లక్ష్మి	సానికొమ్ము వెంకటేశ్వర్లు
వద్దమడుగు నీటిసంఘం	ఏరువ గురవయ్య	శ్రీనివాసరెడ్డి
వాగుమడుగు	అంబూరి వెంకటేశ్వర్లు	ఉపాధ్యక్షులు రమేష్
అంబాపురం	దుంపా కృష్ణారెడ్డి,	అమ్మిశెట్టి రామాంజనేయులు
పెదారికట్ల గ్రామం	గొంటు యోగిరెడ్డి	రమణారెడ్డి
చినారికట్ల	దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి	దగ్గుల జ్యోతి
మార్కాపురం మండలంలో		
మార్కాపురం-1	దగ్గుల శ్రీనివాసరెడ్డి	రుద్రపు శ్రీనివాసులు
మార్కాపురం 2 (బోడపాడు)	రూపనగుడి వెంకటేశ్వరరెడ్డి	ఆరేపల్లి వెంగళయ్య
పెద్ద నాగులవరం	పిన్నిక పెద్ద అల్లూరయ్య	తురగా ఏడుకొండలు
తిప్పాయపాలెం	కటకం పోలిరెడ్డి,	బాసాని అల్లూరమ్మ
పెద్దయాచవరం	మారత్తు గాలెయ్య	పిల్లబోయిన కోటయ్య
శివరాంపురం	దొండేటి సాయిరెడ్డి	వడ్లమూడి వెంకట సుబ్బయ్య
వేములకోట	కర్రా నర్సిరెడ్డి	గుంజె రంగమ్మలు
భూపతిపల్లి	గొలమారి లక్ష్మిదేవి	వెన్నా వెంకటరెడ్డి
పొదిలి మండలంలో		
రామాపురం చెరువు	తూము జయరామిరెడ్డి	మీగడ శ్రీనివాసరెడ్డి
తీగదుర్తిపాడు వర్ధన్న చెరువు	నిడమనూరు బలరాం	దరిమడుగు కేజేశ్వరరావు,
ఏలూరు మూసి ఆయకట్టు	ధర్మవరపు చెంచిరెడ్డి	దాచర్ల వెంకటేశ్వర్లు
పొదిలి పెద్దచెరువు	జమ్‌షద్ మస్తాన్	గెల్లి వెంకటేశ్వర్లు
పొదిలి చిన్నచెరువు	చాగంటి కోటేశ్వరరావు	ముల్లా మగ్బుల్
తర్లుపాడు మండలంలో		
మీర్జపేట నీటి సంఘం	కె.వెంకటేశ్వర్లు	మురారి నాసరయ్య
గండ్లోపల్లి	ఊడిగ చిన్నరాజమ్మ	అన్నపురెడ్డి రత్నమ్మ
పోతలపాడు	బత్తుల ఎల్లయ్య	గాయం చిన్నకాశిరెడ్డి
తుమ్మలచెరువు	రావి చిన్నకాశిరెడ్డి	పి.చిన్నకాశయ్యలు
కొమరోలు మండలంలో		
తాటిచర్లలోని తాడెమ్మ చెరువు	కోటా శివకాశిరెడ్డి	ఎస్ కాశీరావులు
కొమరోలు పడితప్ప చెరువు	వీరంరెడ్డి శివరామిరెడ్డి	సత్వేలి లూర్దులు
కొమరోలు దామోర్ల చెరువు	గోడి శ్రీరామిరెడ్డి	చిన్న బాలయ్యలు
పుల్లారెడ్డిపల్లి గో చెరువు	దప్పిలి శ్రీనివాసరెడ్డి	ఇడమకంటి అరుణకుమారి
రెడ్డిచర్ల చెరువు	పోలెబోయిన మద్దిలేటి	అంబవరపు జనార్దన్ రెడ్డిలు
పోసుపల్లి చెరువు	బొంతా వెంకటరెడ్డి	కే కాశయ్య
ఇడమకల్లు రావిచెరువు	బోమ్మిరెడ్డి బాలకోటారెడ్డి	గోపవరం సుబ్బారావు
ఇడమకల్లు కృష్ణంరాజు చెరువు	సయ్యద్ ఖాశిం పీరా	ఇమ్మడి వెంకటేశ్వర్లు
రాజుపాలెం చెరువు	షేక్ ఖాజా పీరాలు	పగడాల లక్ష్మయ్య
ఎర్రగొండపాలెం మండలంలో		
ఎర్రగొండపాలెం	కొప్పర్తి వెంకట రెడ్డి	ఆముదం గంగిరెడ్డి
మురారిపల్లి	బాసం లక్ష్మిరెడ్డి,	కైపు వెంకట రెడ్డి
వెంకటాద్రిపాలెం	బోడ చెన్న వీరయ్య	దూదేకుల బాదుల్లా
అమానిగుడిపాడు	పుచ్చకాయల చిన్న అంకయ్య	ఒంటేరు రాజయ్య
కొలుకుల	కర్రె నరసమ్మ	గల్లా బాదరయ్య
గంగాపాలెం	మాగులూరి బక్కయ్య	తోగ గురువర్ధిని
త్రిపురాంతకం మండలంలో		
కంకణాలపల్లి-1 (కాలువలు)	దేవినేని చలమయ్య	వై.మల్లయ్య
కంకణాలపల్లి-2 (కాలువలు)	పి.గురువారెడ్డి	రావూరి వెంకటనారాయణ
కంకణాలపల్లి-3 (కాలువలు)	ఏ.చెన్నారెడ్డి	కందుల రమణారెడ్డి
అన్నసముద్రం-1 (కాలువలు)	పి.చిన్నబుడిగయ్య	పి.నాగమల్లేశ్వరి
అన్నసముద్రం-2 (కాలువలు)	పి.లింగారావు	వేగినాటి పెద్దకోటయ్య
మేడపి (కాలువలు)	కె.కోటేశ్వరరావు	గుర్రం గాలెయ్య
మానేపల్లి	టి.వెంకటరెడ్డి	పి.వెంకటరెడ్డి
ఐ.టి.వరం	ఎం.బ్రహ్మయ్య	మేకల చిన్నకృష్ణయ్య
విశ్వనాథపురం-1	ఎన్నిక వాయిదా	
కంకణాలపల్లి-3(చెరువు)	జి.వెంకటయ్య	ఎన్నిక వాయిదా
గణపవరం	ఏవి.నారాయణ	దూదిపల్లి వెంకటేశ్వర్లు
మేడపి	ఎం.అచ్చయ్య	కోండ్రు కోటేశ్వరరావు
లేళ్లపల్లి	ఎం.వెంకటేశ్వరరెడ్డి	పారెళ్ల మల్లయ్య
కంకణాలపల్లి-4	పి.యోగయ్య	పి.వెంకటరమణ
విశ్వనాథపురం-2	కేవీ.నర్సమ్మ	కరిచేటి గాలెయ్య
త్రిపురాంతకం	ఎం.రామిరెడ్డి	కాకర్ల హనుమయ్య
దూపాడు	ఆళ్ల వెంకటరెడ్డి	కుంభగిరి చిన్నవెంకటరెడ్డి
పెద్దారవీడు మండలంలో		
పెద్దారవీడు	గొట్టం రఘురామిరెడ్డి	వల్లూరి నారాయణమ్మ
బద్వీడు	ఆకుమళ్ల పెద్ద వెంకటేశ్వర్లు	కంచర్ల పెద్దతిరుపాలు
ఓబులక్కపల్లి	దుగ్గంపూడి చిన్న కొండారెడ్డి	దుగ్గంపూడి మల్లారెడ్డి
దేవరాజుగట్టు	గుమ్మా అచ్చెయ్య	సయ్యద్ పీరా
సానికవరం	మెట్టు రవిశంకర్‌రెడ్డి	మెట్టు బాలయ్య
బోయలదుంపల-1	చిమటా గాలెయ్య	చిమటా వెంకటేశ్వర్లు
బోయలదుంపల-2	యేర్వ చిన్నఅచ్చిరెడ్డి	మానం వెంకటసుబ్బయ్య
తంగిరాలపల్లి	తంగిరాల సావిత్రి	సాదం బాలయ్య
పెద్దదోర్నాల మండలంలో		
ఎగువ చెర్లోపల్లి	సొంటి వెంకటేశ్వర్లు,	జుకుంట్ల చిన్నదావీదు
గంటవానిపల్లె	సింగంశెట్టి కోటేశ్వరరావు,	కోటపాటి వెంకటరత్నం
యడవల్లి-1	కొండా రమేష్	తెల్లమేకల కాశీలక్ష్మయ్య
యడవల్లి-2	దండా రమణా రెడ్డి	తంగిరాల అశోక్ రెడ్డి
అయినముక్కుల	బోళ్ల బాలకృష్ణా రెడ్డి	పొందుగుల కోటిరెడ్డి
కడపరాజుపల్లె	వడ్డెంపూడి చిన్నకాశయ్య	మందలపు సుబ్బారెడ్డి
తిమ్మాపురం	మండ్లా బాలరంగయ్య	పట్టాభి రామాంజనేయులు
గుడిపాడు	వడ్డెల్లి ఆవులయ్య	గొలమూరు పెద్ద ఎల్లారెడ్డి
చట్టుతాండా	బామనీభాయి	డుమావత్ సాలా భాయి
పెద్ద బొమ్మలాపురం	శాయపునేని సుందరయ్య	అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి
గిద్దలూరు మండలంలో		
ఓబులపతి తిమ్మరాజుచెరువు (ముండ్లపాడు)	నల్లగట్ల వెంకటనరసయ్య	వెలిగండ్ల బాలఅంకిరెడ్డి
సంజీవరాయునిపేట	ఇస్లావత్ గోపాల్‌నాయక్	కుంపటి వీరమ్మ
ఎదుర్లపాటి చెరువు	అంకాల స్వామిరంగయ్య	పొడతరపు ధర్మరాజు
గుంఢ్రెడ్డికుంట	వీపీహెచ్ అల్లూరయ్య	హర్ష రంగస్వామి
బురుజుపల్లె చెరువు	కాశీరావు	బాలనాగమ్మ

గిద్దలూరు మండలంలో కొమ్మునూరు నల్లగట్ల చెరువు నీటి సంఘం ఛైర్మన్‌గా ముక్కర శ్రీనివాసరెడ్డి, కొత్తకోట భవానిచెరువు ఛైర్మన్‌గా జంగాల గురువయ్య ఉయ్యాలవాడ చెరువు ఛైర్మన్‌గా పాపిరెడ్డి నారాయణరెడ్డి, గడికోట చెరువు ఛైర్మన్‌గా కసినేని పెద్దఓబులేసు, చట్రెడ్డిపల్లి సుంకిరెడ్డి చెరువుకు ఛైర్మన్‌గా ఎస్.శ్రీనివాసరెడ్డి, కంచుపల్లె చెరువు ఛైర్మన్‌గా పి.వెంకటేశ్వర్లు, కృష్ణంశెట్టిపల్లె చెరువు ఛైర్మన్‌గా బొమ్మినేని సుబ్బయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

డోన్ ప్యాసింజర్ తాత్కాలికంగా రద్దు

గిద్దలూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు-డోన్ రైలు (17228)ను గుంటూరు-గుంతకల్లు రైల్వే లైన్ డబ్లింగ్ పనుల్లో భాగంగా పది రోజులపాటు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. ఈనెల 16 నుంచి 26వ తేదీ వరకు రద్దు చేశారు. డోన్- గుంటూరు రైలును 17 నుంచి 27 వరకు రద్దు చేశారు. పూరి - గిద్దలూరు-యశ్వంత్‌పూర్ (22883) రైలును డోన్ మీదుగా కాకుండా నంద్యాల నుంచి యర్రగుంట్ల మీదుగా ఈనెల 20వ తేదీ వరకు మళ్లించారు. 21న యశ్వంత్‌పూర్-పూరి (22884) ఎక్స్‌ప్రెస్ రైలును హౌరా-యశ్వంత్‌పూర్ (22831) రైలును యశ్వంత్‌పూర్-హౌరా (22832) ఈనెల 18, 25 తేదీలలో అదే రూటు మీదుగా మళ్లించారు. బీబీఎస్-యశ్వంత్‌పూర్ (02811) రైలును ఈనెల 21న డోన్ మీద కాకుండా యర్రగుంట్ల రూటులో, యశ్వంత్‌పూర్-బీబీఎస్ (02812) రైలును ఈనెల 23న డోన్ మీద కాకుండా యర్రగుంట్ల మీదుగా మళ్లిస్తున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు-గిద్దలూరు-ఔరంగబాద్ (17253) రైలును ఈనెల 17 నుంచి 26వ తేది వరకు 2 గంటలు ఆలస్యంగా నడుస్తుందని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అసౌకర్యాన్ని గమనించి తగు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు


ప్రశ్నాపత్రాన్ని విడుదల చేస్తున్న హెచ్‌ఎం

తర్లుపాడు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేస్తవారిపేట చేయూత మిత్రమండలి ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశ్నాపత్రాన్ని హెచ్‌ఎం ఎం.సుధాకర్ విడుదల చేశారు. ఈ పరీక్షకు 155 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వరుసగా రూ.3వేలు, రూ.2వేలు, వేయి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు దూదేకుల నబీ తెలిపారు. కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు గిరీశ్‌రెడ్డి, బి.వెంకటేశ్వరరెడ్డి, రవీంద్రప్రసాద్, రామ్‌మోహన్‌రావు, సుబ్రహ్మణ్యం, రామచంద్ర పాల్గొన్నారు.

నేడు గాయత్రి మహాయజ్ఞం

గిద్దలూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గాయత్రిమాత దేవాలయంలో మార్గశిర పౌర్ణమి సందర్భంగా ఈ నెల 15న ఆదివారం ఉదయం 9 గంటలకు గాయత్రి మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు గాయత్రి పరివార్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సామూహికంగా యజ్ఞంలో పాల్గొనవచ్చని భక్తులకు సూచించారు.

సమస్యలు పరిష్కరించకుంటే మున్సిపల్ కార్యాలయం ముట్టడి


నిరసన తెలుపుతున్న కౌన్సిలర్, ప్రజలు

మార్కాపురం వన్‌టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 27వ వార్డులో సమస్యలు పరిష్కరించకుంటే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని 27వ వార్డు వైసీపీ కౌన్సిలర్ కశెట్టి నగేష్ స్థానికులు హెచ్చరించారు. స్థానిక వివేకానంద పాఠశాలలోని బోరు వద్ద కౌన్సిలర్, వార్డు ప్రజలు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. తమ వార్డులో బోరు చెడిపోయి నీళ్లకోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను మున్సిపల్ ఛైర్మన్, అధికారులను కలిసి సమస్యను వివరించినా నేటికి పట్టించుకోలేదన్నారు. మున్సిపల్ అధికారులు ఫోన్ చేసినా కూడా ఫోన్ ఎత్తి సమాధానం చెప్పే పరిస్థితిలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.



వెలిగండ్ల వెదుళ్ళచెరువు నీటిసంఘం చైర్మన్ ముక్కు తిరుపతిరెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

చెరువుల అభివృద్ధికి కృషిచేయాలి

» బెదిరింపులకు తావులేకుండా సాగునీటి సంఘాలు ఏకగ్రీవం

» ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ » ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కనిగిరి నియోజకవర్గంలో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులు లేకుండా స్వచ్ఛందంగా కూటమి బలపరిచిన వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ ఎన్నికలు నిర్వహించినా బెదిరింపులతో ఏకగ్రీవంగా మార్చుకున్నారని గుర్తుచేశారు. అలాంటి సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా అధికారుల ఎన్నికలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నీటి సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్‌లకు అభినందనలు తెలిపారు. గెలుపొందిన వారు చెరువులు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వారికి తన సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

నియోజకవర్గంలో 58 సాగు నీటి సంఘాలు ఏకగ్రీవమయ్యాయి. కనిగిరి పెద్దచెరువు కింద తమ్మినేని ప్రసూన నీటి సంఘం సొసైటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హనుమంతునిపాడు మండలంలోని హాజీపురం చెరువు నీటి సంఘం చైర్మన్‌గా కోటపాటి రమేష్‌రెడ్డి, వెలిగండ్ల మండలంలోని వెదుళ్ళచెరువు నీటి సంఘం చైర్మన్‌గా ముక్కు తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గంలోని 58 నీటి సంఘాలకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర బలపరచిన కూటమి అభ్యర్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన చైర్మన్‌లు ఆయా మండలపార్టీ నాయకులతో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రను మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.

కాగా ఎలాంటి ఘటనలకు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి కనిగిరి డివిజన్‌లోని 13 మండలాల్లో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ తీరును పర్యవేక్షించారు. గెలుపొందిన వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కనిగిరి పెద్దచెరువు చైర్మన్‌గా ఎన్నికైన ప్రసూనకు నియామక పత్రం అందజేస్తున్న అధికారులు

పామూరులో..

పామూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): పామూరు మండలంలోని నీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. కంభాలదిన్నె నీటిసంఘం చైర్మన్‌గా చుంచు కొండయ్య, బొట్లగూడూరు నీటి సంఘం చైర్మన్‌గా కమ్మ ప్రసాద్, మోపాడుకు ఎం.నరసింహారావు, తూర్పుకట్టకిందపల్లికి పసుపులేటి గురుస్వామి చైర్మన్‌లుగా ఎన్నికయ్యారు. అలాగే, పామూరు నీటి సంఘం అధ్యక్షుడిగా పాలపర్తి రమణయ్య, వగ్గంపల్లికి డేగా నాగరాజు, దూబగుంటకు చింతలపూడి మల్లికార్జునరెడ్డి, బోడవాడకు ఎల్లంకి శివయ్య, మాలకొండాపురంకు తుమ్మ ఆంజనేయరెడ్డి చైర్మన్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రేణిమడుగు నీటి సంఘం అధ్యక్షుడిగా గద్దె మోహన్‌రావు, సిద్ధవరంకు యర్రగొర్ల రమేష్, పడమటకట్టకిందపల్లికి టి.వెంకటేశ్వర్లు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ బీవీ రమణారావు, ఏవో కె.రాధ, ఉద్యానశాఖ హెచ్‌వో కె.కుసుమ, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, టీడీపీ నాయకులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, షేక్ ఖాజారహంతుల్లా, ఉప్పలపాటి హరిబాబు, గోళ్ల కొండయ్యనాయుడు, ఎం.హుసేన్‌రావు యాదవ్, మన్నం రమణయ్య, గుంటుపల్లి శ్రీనివాసులు, దేవరపు మాల్యాద్రి, ఏలూరి నరసింహారావు, గోళ్ల వీరబాబు, ననుమూరి వెంకటేశ్వర్లు, సయ్యద్ అమీర్‌బాబు, ఇర్రి కోటిరెడ్డి, మెంటా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

» అన్నిచోట్ల ఏకగ్రీవం » కూటమి శ్రేణుల్లో ఆనందం



దర్శి నీటి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ముప్పరాజు వెంకటేశ్వర్లుకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్

దర్శి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): దర్శి మండలంలో నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. అన్నీ పదవులను టీడీపీ కూటమి నాయకులు కైవసం చేసుకున్నారు. అబ్బాయిపాలెం నీటి సంఘం అధ్యక్షుడిగా వీరిశెట్టి పాపారావు, దర్శి నీటి సంఘం అధ్యక్షుడిగా ముప్పరాజు వెంకటేశ్వర్లు, తూర్పువీరాయపాలెంకు బోడపాటి వెంకటేశ్వర్లు, తూర్పువెంకటాపురంకు కొరివి నారాయణ చైర్మన్‌లుగా ఎన్నికాయ్యరు.

అలాగే, కట్టసింగన్నపాలెం నీటి సంఘం అధ్యక్షుడిగా అనుమల పెద్దకొండయ్య, కొర్లమడుగుకు పోతిరెడ్డి సుజాత, మొహిద్దీన్‌పురంకు సందాడి సుబ్బారావు, పాపిరెడ్డిపాలెంకు లక్కు వెంకటేశ్వర్లు, పోతకమూరుకు మూగసముద్రం బాలకోటయ్య చైర్మన్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజంపల్లి-1 నీటి సంఘం అధ్యక్షుడిగా కామిరెడ్డి వెలిగొండారెడ్డి, రాజంపల్లి-2కు ఫణిదపు వెంకటేశ్వర్లు, రామచంద్రాపురంకు మానికొండ మల్లికార్జునరావు, సామంతపూడికి మద్దినేని రాంబాబు, తెమ్మెదలపాడుకు కోట్ల వెంకటనర్సమ్మ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వీరితో పాటు ఆయా నీటి సంఘం పరిధిలోని ప్రాదేశిక సభ్యులు ఏకగ్రీంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు ఎం.శ్రావణ్‌కుమార్ గెలుపొందిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.



దొనకొండ: గుడిపాడు చెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన టీడీపీ నాయకుడు రామలింగయ్య

దొనకొండలో..

దొనకొండ, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పదకొండు సాగునీటి సంఘాలకు ప్రభుత్వం శనివారం నిర్వహించిన ఎన్నికలో టీడీపీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆరవల్లిపాడు దశబంధు చెరువుకు అధ్యక్షుడిగా చెన్నెబోయిన గంగయ్య, మల్లంపేటకు వల్లపునేని వెంకటస్వామి, పెద్దగుడిపాడుకు పరుచూరి రామలింగయ్య, గంగదేవిపల్లికి కర్నాటి కోటీశ్వరరెడ్డి, రుద్రసముద్రంకు వేగినాటి సుబ్బారావు చైర్మన్‌లుగా ఎన్నికయ్యారు.

రామాపురం కొండయ్యపాలెం చెరువు అధ్యక్షుడిగా దుగ్గెంపూడి వెంకటేశ్వర్లు, రామాపురంకు పత్తి చిన్నకోటయ్య, సిద్దాయిపాలెం గంగుల చెరువుకు చొప్పరపు అంకులయ్య, కొచ్చెర్లకోట నాగులచెరువుకు కడియం శ్రీను, కొచ్చెర్లకోట కొత్తచెరువుకు వినుకొండ మోషె, పుల్లాయిపల్లి నాయుడుచెరువుకు బండ్లా పెద్దరామయ్య అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఆయా నీటి సంఘాల పరిధిలో సభ్యులు ఎన్నికయ్యారు.

కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో శ్రీదేవి, డిప్యూటీ తహసీల్దార్ నాగార్జునరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎస్సై విజయ్‌కుమార్ తన సిబ్బందితో ఎటువంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

కురిచేడులో..

కురిచేడు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. మండలంలోని పడమరనాయుడు పాలెం-1 నీటి సంఘం అధ్యక్షుడిగా గడ్డం వెంకటేశ్వర్లు, కల్లూరు-1కు వల్లపునేని శ్రీను, ముష్టగంగవరంకు ఉన్నగిరి కోటేశ్వరరావు, బయ్యవరంకు బొల్లేపల్లి కనకయ్య, పడమర వీరాయపాలెం-1కు ఉన్నం వెంకటేశ్వరరావు, పడమర వీరాయపాలెం-2కు ఊట్ల పుల్లమ్మ చైర్మన్‌లుగా ఎన్నికయ్యారు.

అలాగే, ఆవులమంద నీటి సంఘం అధ్యక్షుడిగా చల్లా వెంకటరామయ్య, పడమర నాయుడుపాలెం-2కు గోసుల వెంకటముత్యాలు, కల్లూరు -2కు మద్దినేని చిన్నవీరయ్య చైర్మన్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరందరికి ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎస్‌ఐ శివ బందోబస్తు ఏర్పాట్లుచేశారు.



ముండ్లమూరు: వేములబండ నీటిసంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కంచుమాటి శ్రీనివాసరావుకు ధ్రువీకరణపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి సుబ్బారావు

ముండ్లమూరులో..

ముండ్లమూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. వేముల -2 నీటి సంఘం అధ్యక్షుడిగా బేతా కోటిరెడ్డి, ఈదర-2కు పొన్నం వెంకట నాగేశ్వరరావు, వేములబండకు కంచుమాటి శ్రీనివాసరావు, పోలవరం -1కు ముప్పాళ్ళ కోటేశ్వరరావు, పోలవరం - 2కు ఒట్టికొండ కోటేశ్వరరావు చైర్మన్‌లుగా ఎన్నికయ్యారు.

తూర్పుకంభంపాడు నీటి సంఘం అధ్యక్షుడిగా ఉన్నం పూరిపూర్ణయ్య, ఉమామహేశ్వర అగ్రహారంకు కంచుమాటి నాగేశ్వరరావు, మారెళ్ళకు ఒట్టిగొర్ల ఏడుకొండలు, ఈదర - 1కు బొప్పూడి వీరాంజనేయులు, జమ్మలమడకకు నిడమానూరి ఖాజారావు, పెదఉల్లగల్లుకు వలేటి చలపతిరావు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ముండ్లమూరు నీటి సంఘం అధ్యక్షుడిగా కంకణాల వెంకటరావు, చింతలపూడికి కాటూరి ప్రసాద్, వేముల -1కు దియ్యాల శ్రీను, నూజెండ్లపల్లికి కిలారి లక్ష్మీనారాయణ, పోలవరంకు రావెళ్ళ శ్రీనివాసరావు, పులిపాడుకు గణపం వెంకటేశ్వరరెడ్డి చైర్మన్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ నాగరాజు ఆధ్వర్యంలో భారీ బందో బస్తు నిర్వహించారు.



తాళ్లూరు: మన్నేపల్లిచెరువు అధ్యక్షుడిగా చంద్రగిరి తిరుపతిరెడ్డికి డిక్లరేషన్ పత్రం అందజేస్తున్న ఎంపీడీవో

తాళ్లూరులో..

తాళ్లూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శనివారం జరిగిన సాగు నీటి సంఘాల ఎన్నికలు ప్ర శాంతంగా జరిగాయి. బొద్దికూరపాడు -1 నీటి సంఘం అధ్యక్షుడిగా ఎదురూరి చిన కోటిరెడ్డి, బొద్దికూరపాడు- 2 కు శాగం నరసింహారెడ్డి, నాగంబొట్లపాలెంకు బెల్లంకొండ శ్రీను, సోమవరప్పాడుకు నారిపెద్ది మధురవేణి, మన్నేపల్లి-1కి కుమ్మిత కృష్ణారెడ్డి, మన్నేపల్లి-2కు అంకేపల్లి సుబ్బారెడ్డి చైర్మన్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తాళ్లూరు-2 నీటిసంఘం అధ్యక్షుడిగా తూము శివనాగిరెడ్డి, తాళ్లూరు-1కు వీరమాసు శ్రీనివాసరావు, బొద్దికూరపాడు-3కి గజ్జల బాలిరెడ్డి, మన్నేపల్లి -3కి చంద్రగిరి తిరుపతిరెడ్డి, లక్కవరం-1కు తూము లక్ష్మీరెడ్డి, లక్కవరం-2 కు ఆవుల ఆదినారాయణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆయా సంఘాలకు ఎన్నికల అధికారులుగా తహసీల్దార్ కె.సంజీవరావు, ఎంపీడీవో సుందరరామయ్య, వ్యవసాయాధికారి ప్రసాదరావు, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్మానియేల్‌రాజు, ఏఈలు సుబ్బారావు, కిరణ్‌కుమార్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లిలో..

పీసీపల్లి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. పీసీపల్లి నీటి సంఘం చైర్మన్‌గా వీరవనేని పెద్దన్న, గుంటుపల్లికి ఉండేల సుధాకర్‌రెడ్డి, తలకొండపాడుకు కూరపాటి కొండయ్య, మారెళ్లకు నలబోలు మునలయ్య, చింతగుంపల్లికి పోలిరెడ్డి లక్ష్మయ్య, మురుగుమ్మికి గంజిగుంట రామయ్య ఎన్నికయ్యారు.

అలాగే, పెదయిర్లపాడు నీటిసంఘం చైర్మన్‌గా బొందల వెంకటసుబ్బారెడ్డి, గుదేవారిపాలెంకు గుదే తిరుపతమ్మ, పోతవరంకు వేముల వెంకటసుబ్బయ్య, పెదఅలవలపాడుకు బత్తుల నాగేశ్వరరావు చైర్మన్‌లుగా ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారులు నియామక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

సీఎస్‌పురంలో..

సీఎస్‌పురం(పామూరు), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సీఎస్‌పురం మండలంలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. సీఎస్‌పురం నీటి సంఘం అధ్యక్షుడి టి.రామయ్య, వీబైలుకు దేవిశెట్టి నారాయణ, చెన్నపునాయుడుపల్లికి యనమల నాగయ్య, రేగుల చెలికకు కుక్క తిరుపతయ్య, డీజీపేటకు పాయల తిరుపతయ్య చైర్మన్‌లుగా ఎన్నికయ్యారు.

అలాగే, చింతలపాలెం నీటిసంఘం అధ్యక్షుడిగా చోడ తిరుపతిరెడ్డి, పెదరాజుపాలెంకు అట్లూరి సుబ్బలక్ష్మ, కొవిలంపాడుకు డి.మోహన్ రెడ్డి, ఏ.కొత్తపల్లికి ఎం.నరసయ్య, బోడావుల దిన్నెకు దాసరి మల్లికార్జున, పెద్దగోకులపల్లికి బి. యర్రకొండయ్య, ఏకునాంపురంకు కేతనబోయిన పెద్దయ్య చైర్మన్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహసీల్దార్ మంజునాధరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, ఎస్‌సీ మాలకొండయ్య, రామకృష్ణంరాజు, పి.రవికుమార్, రమణయ్య, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



పీసీపల్లి చైర్మన్‌గా ఎన్నికైన పెద్దన్న, టీసీ మెంబర్లకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారి



పామూరు : చుంచు కొండయ్యకు డిక్లరేషన్ ఫారం అందజేస్తున్న పువ్వాడి వెంకటేశ్వర్లు

లోక్ అదాలత్‌లో 440 కేసులు పరిష్కారం

కనిగిరి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : లోక్ అదాలత్‌లో 440 కేసులు పరిష్కారమైనట్లు కనిగిరి జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి కె.భరత్‌చంద్ర తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే విలువైన డబ్బు, కాలం వృధాకాకుండా ఉంటాయన్నారు. ప్రశాంతమైన జీవనానికి రాజీమార్గమే రాజమార్గమన్నారు. కాగా, కనిగిరి కోర్టు అవరణలో జరిగిన లోక్ అదాలత్‌లో 440 కేసులను పరిష్కరించారు. వాటిలో క్రిమినల్ కేసులు 110, సివిల్ కేసులు, 3, భరణం కేసులు 3, ఎస్‌టీసీ కేసులు 324 పరిష్కారమయ్యాయి.

నేడు కోల్డ్ స్టోరేజ్ ప్రారంభం



ప్రారంభోత్సవానికి సిద్ధమైన కోల్డ్ స్టోరేజ్

పామూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలంలోని కనియంపాడు గ్రామంలో నిర్మించిన పువ్వాడి రాధాకృష్ణ కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరుగుతుందని నిర్వాహకులు పువ్వాడి సోదరులు తెలిపారు. కనిగిరి, ఉదయగిరి ఎమ్మెల్యేలు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కాకర్ల సురేష్ చేతులమీదుగా కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ముఖ్యఅతిథులుగా టీడీపీ పామూరు, వరికుంటపాడు మండలాల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, చంద్ర మధుసూధనరావు, తెలుగురైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీలు రావెళ్ల నాగేంద్ర, ధూళిపాళ్ల కోటిస్వామి పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

‘ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం’



టీడీపీ కార్యకర్తలతో మాట్లాడుతున్న కడియాల లలిత్‌సాగర్

తాళ్లూరు, డిసెంబరు 14 (ఆంధ్యజ్యోతి): టీడీపీ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చూస్తామని ఆపార్టీ నియోజకవర్గ నాయకుడు కడియాల లలిత్‌సాగర్ అన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో శనివారం టీడీపీ నాయకులతో సమావేశమై నీటి సంఘాల ఎన్నికల పరిస్థితిపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి, మానం రమేష్‌బాబు, వేణుబాబు, కాలేషావలి, మన్నేపల్లి సమర, ఐ.శ్రీనివాసరెడ్డి, రాచకొండ వెంకట్రావు, రామయ్య, సుబ్బారావు, హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ

కనిగిరి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): దత్తజయంతి సందర్భంగా ప్రముఖ వైద్యులు మల్లికార్జునరావు సతీసమేతంగా స్థానిక సాయిబాబా మందిరంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్మికులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. బాబా మందిరంలో దత్తజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బాబామందిరం అధ్యక్షుడు దేవకి సుబ్రమణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ధర్మారావు, ఏసీ చెంచులు, గురవయ్య, వాగిచర్ల వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మండ్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

17న రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం

దర్శి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జాతీయ రిటైర్డ్ ఉద్యోగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 17న దర్శి నియోజకవర్గ విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు యూనియన్ అధ్యక్షుడు ఆర్.వెంకటరెడ్డి తెలిపారు. స్థానిక రామాలయంలో జరిగే ఈ సమావేశానికి రిటైర్డ్ ఉద్యోగులందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.




ఉద్దండరాయునిపాలెంలో డంప్ చేసిన ఇసుక దిబ్బలు


తాడేపల్లి మండలం గుండిమెడ దగ్గర బారులు తీరిన లారీలు


మున్నంగి దగ్గర నదిలో ఎక్స్‌కవేటర్ పెట్టిమరీ లారీల్లో ఇసుక నింపుతున్న చిత్రం

ఉచితమన్నా.. దోపిడీనే

- డబ్బు కొట్టి ఇసుక సరఫరా
- చెలరేగిపోతోన్న ఇసుకాసురులు

1 ప్రభుత్వ లక్ష్యానికి అక్రమార్కుల తూట్లు

1 పట్టపగలే ఎక్స్‌కవేటర్లతో నదిలో తవ్వకాలు

1 అక్రమాలపై కన్నెత్తి చూడని మైనింగ్, పోలీసుశాఖలు

1 చామర్తి, కేవీపాలెం, అంబడిపూడి, చింతపల్లి రేవుల్లో బరితెగింపు

1 ఉద్దండరాయునిపాలెంలో మాజీ ఎంపీ నందిగం అనుచరుల దోపిడీ

ఇసుక.. ప్రభుత్వం ఉచితమంటోంది. సులభంగా.. రవాణా చార్జీలు భారం కాకుండా.. కొరత లేకుండా.. అందివ్వాలని కూటమి ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. అయితే నేతల జోక్యం.. అధికారుల మౌనంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల పరిధిలో ఉచితమన్న ఊసే లేకుండా.. ప్రభుత్వ ఇసుక పాలసీని తూట్లు పొడుస్తూ.. ఇసుకాసురులు బరితెగిస్తున్నారు. పగలు.. రాత్రి.. అన్న తేడా లేకుండా.. యంత్రాలతో ఇసుకను తోడేస్తూ తరలిస్తున్నారు. సామాన్యుల కోసమని ప్రభుత్వం పన్నులు, సీనరేజి రద్దు చేసి ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించగా అది ఎక్కడా అమలు కావడంలేదు. అంతా ఉచితమే అయినా తక్కువకయినా ఇస్తున్నారా అంటే టన్నుకు రూ.600పైగా వసూలు చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వసూలు చేసినట్లుగానే.. కొన్ని దగ్గర్ల అయితే అంతకుమించి ఇసుకకు ధర నిర్ణయించి వసూలు చేస్తున్నారు. ఉచిత ఇసుక అన్న మాటకు అవకాశం లేకుండా పెద్దఎత్తున దోపిడీ జరుగుతోంది. అధికారులకు ఈ విషయం తెలిసినా పట్టించుకోకుండా అక్రమార్కులకే సహకరిస్తున్నారన్న విమర్శలు, ఆరోపణలున్నాయి. కొన్ని దగ్గర్ల అక్రమార్కులకు నేతల సహకారం పూర్తి స్థాయిలో ఉండటంతో అధికారులు ప్రేక్షకపాత్రకే పరిమితమవుతున్నారు.


మున్నంగిలో ఇసుక కోసం వేసిన గాలు మార్గం

తెనాలి, గుంటూరు, గుంటూరు సిటీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇసుకపై అస్తవ్యస్త విధానాలతో భవన నిర్మాణదారులు అల్లాడిపోయారు. పనులు లేక కూలీలు కష్టాలు పడ్డారు. ఇసుక దొరకకుండా చేశారు.. ఒకవేళ ఉన్నా భారీ ధర వెచ్చించాల్సి వచ్చేది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రజలకు ఇసుక కష్టాలు తీర్చడంతో పాటు రవాణా చార్జీల భారం పడకుండా ఉచిత ఇసుక పాలసీని ప్రవేశపెట్టింది. సామాన్యులకు సాధ్యమైనంత తక్కువ ధరకు ఇసుక అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించి ఆదాయాన్ని కూడా ప్రభుత్వం వదులుకుంది. అయితే కాంట్రాక్టర్లు, స్థానిక నాయకులు ఇసుకను దోచేస్తున్నారు. నదిలో కూలీలతో మాత్రమే తవ్వకాలు జరపాలన్నా కాంట్రాక్టర్లు పట్టపగలే ఎక్స్‌కవేటర్లు పెట్టిమరీ ఇసుక తవ్వేస్తున్నారు. డంపింగ్ చార్జీలు లేవు కనుక తక్కువ ధరకు ఇసుక ఇస్తున్నారా అంటే అదీలేదు. గత ప్రభుత్వ హయాంలో పది చక్రాల లారీ ఇసుక సామాన్యుడికి చేరడానికి రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు చెల్లించాల్సి వచ్చేది. అప్పట్లో

(మిగతా 6వ పేజీలో)

ఇసుకాసురులు.. ఇష్టారాజ్యం

1 ప్రకాశం బ్యారేజి దిగువున కొల్లిపర మండలం మున్నంగి, తాడేపల్లి మండలం గుండిమెడ దగ్గర మాత్రమే ఇసుక డంపింగ్, లోడింగ్‌కు అనుమతి ఇచ్చారు. ఇక్కడ కూలీలతో నది నుంచి ఇసుక బయటకు తీసుకురావాలి. కానీ వరదతో గాలు కొట్టుకుపోయిందన్న సాకులతో ఏకంగా ఎక్స్‌కవేటర్‌నే నదిలో పెట్టి మరీ లారీలకు లోడ్ చేయించడం కాంట్రాక్టర్ల బరి తెగింపునకు నిదర్శనం.

1 తెనాలిలో నిర్ణయించిన ధర ప్రకారం 20 టన్నులకు రూ.5 వేలు, 25 టన్నులకు 6,250 చొప్పున తీసుకోవాలి. టెండర్ ప్రకారం అయితే ఇంకా తక్కువే తీసుకోవాలి. గాలు మార్గం నిర్వహణ పేరుతో రెట్టింపు వసూళ్లకు దిగుతున్నారు. 10 చక్రాల లారీకి రూ.7 వేలకు పైగా వసూలు చేస్తున్నారు. అదే బిల్లు లేకుండా అయితే రూ.6 వేలు చెల్లించాల్సిన పరిస్థితి. 12 చక్రాల లారీకి రూ.8 వేల వరకు వసూలు చేస్తున్నారు. రాత్రి వేళల్లో అదనంగా పోసే ప్రతి ఎక్స్‌కవేటర్ బొచ్చెకు రూ.750 వసూలు చేస్తున్నారు. లారీకి అదనంగా వసూలు చేసేదికాక రాత్రివేళ రూ.2,500 నుంచి రూ.5,500 వరకు వసూలు చేస్తున్నారు.

1 బాపట్ల సమీపంలోని పందిళ్లపల్లి, స్టూవర్టుపురం, యాజలి, ప్రాంతాల్లో భూముల అడుగున ఇసుక పొరలను తవ్వేసి అమ్మేస్తున్నారు. ఇందుకు అనుమతి లేకపోయినా కూటమి నేతల్లో ఒకరు మావాటా మాకిచ్చి మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి, ఎవరూ అడ్డుకోరంటూ అభయం ఇస్తున్నారు.

రేవుల్లో బరితెగింపు..

1 వైసీపీ హయాంలో బెజవాడ కేంద్రంగా ఉన్న జీసీకేసీ సంస్థ అచ్చంపేట మండలంలోని చామర్తి, కేవీపాలెం, అంబడిపూడి, చింతపల్లి రేవుల్లో ఇసుక తవ్వకాలకు అనుమతి పొందింది. అయితే అనుమతి ఒక చోట తీసుకుని మరో చోట తవ్వకాలు చేపట్టినట్లు మైనింగ్ శాఖ నిర్ధారించి ఆ సంస్థకు రూ.5.10 కోట్ల పెనాల్టీ విధించింది. దీనిపై ఆగస్టు 8న పల్నాడు మైనింగ్ అధికారి నాగిని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినా వెనక్కి తగ్గని సంస్థ అదే రీచ్‌ల్లో పాత పద్ధతిలోనే తవ్వకాలు చేస్తున్నట్లు ఇటీవల తనిఖీల్లో విజిలెన్స్ ఎస్పీ గుర్తించారు. నదీ గర్భంలోని 9 జేసీబీ, ఎక్స్‌కవేటర్లు, మూడు లారీలను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారంటే వారి బరితెగింపు ఏవిధంగా అర్థం చేసుకోవచ్చు.

1 బాపట్ల, చీరాల ప్రాంతాలకు ఇసుక ఏటి నుంచి రావాలంటే మున్నంగి నుంచి అందాలి. ఇక్కడి నుంచి కొనుగోలు, రవాణా కలిపితే ఎక్కువ ధర పడుతుంది. దీంతో జనం భూమిలోని ఇసుకనే ఉపయోగించడానికి మొగ్గు చూపడంతో వాటి ధరలు కూడా అమాంతం పెంచేశారు. ట్రాక్టర్‌కు 5 టన్నులు పోసి రూ.3 వేలు, లారీకి 30 టన్నులు పోసి రూ.15 వేల నుంచి రూ.18 వేలు వసూలు చేస్తున్నారు. నేరుగా ఎక్స్‌కవేటర్ పెట్టి దండుకుంటున్నారు.

ఏకగ్రీవాలకు.. జై

- ఫలించిన కూటమి నేతల కసరత్తు
- జాడలేని విపక్షం.. రైతుల్లో ఏకాభిప్రాయం
- ఎట్టకేలకు తొమ్మిదేళ్ల అనంతరం ఎన్నికలు
- జిల్లాలో 170 సాగునీటి సంఘాలు ఏకగ్రీవం
- అన్ని సంఘాల్లో కూటమి మద్దతుదారులకే పదవులు


పర్చూరు మండల పరిధిలోని నూతలపాడు సాగునీటి సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సాగునీటి సంఘాలను ఐదేళ్ల పాలనలో వైసీపీ పూర్తిగా పక్కన పెట్టేసింది. రైతులకు, సాగునీటి ప్రణాళికలకు ఎంతో అవసరమైన సంఘాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించి ఎన్నికలకు సిద్ధమైంది. గతంలో ఊసే మరిచిన వైసీపీ నేతలు ఇప్పుడు ఎన్నికలను బహిష్కరించారు. ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి సారించినప్పటి నుంచే సాగునీటి సంఘాలను ఏకగ్రీవం చేయాలని కూటమి నేతలు కసరత్తు చేశారు. సేవా భావం కలిగిన వారిని ఎన్నుకోవాలని నేతలు రైతులకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో విపక్షం ఎన్నికలకు దూరం కాగా.. కూటమి నేతల కసరత్తుతో.. రైతుల ఏకాభిప్రాయంతో చాలావరకు సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపిక జరిగింది. తొలుత సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి వారిని క్రియాశీలకంగా మార్చడం ద్వారా తిరిగి సాగునీటి రంగానికి పూర్వ వైభవం తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు రాగా.. రైతులు అందుకు ఏకాభిప్రాయంతో జై కొట్టారు. ఈ క్రమంలో తొలిఅడుగుగా వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలను శనివారం యంత్రాంగం పూర్తి చేసింది. ఎట్టకేలకు తొమ్మిదేళ్ల అనంతరం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలతో పల్లెల్లో సందడి నెలకొంది. ఆయా సంఘాల పరిధిలో సభ్యులుగా ఉన్న రైతులంతా ఎన్నికల కేంద్రాలకు ఉదయమే తరలివచ్చారు. ఉదయం ప్రాదేశిక(టీసీ) సభ్యుల ఎంపిక జరగ్గా, మధ్యాహ్నం వాటర్ యూజర్స్ అసోసియేషన్ (డబ్ల్యూయూఏ)కు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికను అధికారులు పూర్తి చేశారు. సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను వైసీపీ బహిష్కరించడంతో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. నియోజకవర్గాల వారీగా కూటమి పార్టీలు ముందస్తు అవగాహనతో పదవులను కేటాయించారు. ఎన్నికలు జరుగుతున్న తీరుపై ఎప్పటి కప్పుడు పార్టీ నేతలతో ఎమ్మెల్యేలు సమీక్షించారు. మొత్తంమీద నీటి సంఘాల్లో వైసీపీ మద్దతుదారుల ఉనికి లేకుండా పోయింది. కూటమి పార్టీలైన టీడీపీ, బీజేపీ, జనసేన మద్దతుదారులు నీటి సంఘాలకు ఎన్నికయ్యారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నీటి సంఘాలకు కాల్వ ఎగువ భూముల పరిధిలోని టీసీని అధ్యక్షుడిగా ఎన్నుకుంటే దిగువ భూముల టీసీని ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఎన్నికల సందర్భంగా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, జలవనరులశాఖ అధికారులు ఎన్నికలను పర్యవేక్షించారు. నీటి సంఘాలు ఏర్పడిన తర్వాత మూడోసారి ఎన్నికలు జరగ్గా గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్ని సంఘాలకు ఏకగ్రీవ ఎన్నికలు జరగడం ఇదే ప్రథమం. ప్రశాంతంగా ఎన్నికలు ముగియడంతో నేతలు ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎమ్మెల్యేలు, కూటమి నేతలు అభినందించారు. రైతులకు సేవలు అందించడంలో సంఘాలు కృషి చేయాలని వారు పిలుపు ఇచ్చారు. జిల్లాలో మొత్తం 170 సాగునీటి సంఘాలు ఉండగా ఇందులో కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో 92, ఎన్ఎస్‌పీ కింద 62 ఉండగా మైనర్ ఇరిగేషన్ కింద 16 సంఘాలు ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్‌ను మినహాయిస్తే మిగిలిన 154 సాగునీటి సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షులు అంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రాదేశిక సభ్యుల ఎంపిక కూడా అన్ని చోట్లా ఏకగ్రీవం కాగా ఒక్క పేటేరు పరిధిలోని రెండు చోట్ల మాత్రం ఎన్నిక జరిగింది. డబ్ల్యూయూఏకు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారు ఈ నెల 17న జరిగే 22 డీసీలకు ఛైర్మన్‌లను ఎన్నుకోనున్నారు


ఎం.వి.రాజుపాలెంలో ఎన్నికలు పరిశీలిస్తున్న బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియా

ఉదయం నుంచే కలెక్టరేట్‌లో మానిటరింగ్ సెల్..

నీటి సంఘాల ఎన్నిక గ్రామీణ వాతావరణంలో జరుగుతుండడం, పార్టీల మధ్య ఉన్న వైషమ్యాల వల్ల ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలను చేపట్టారు. సాగునీటి ఎన్నికలు జరుగుతున్న తీరును ఆయా మండలాల నుంచి పర్యవేక్షించడానికి కలెక్టరేట్‌లో ఎనిమిది మంది సిబ్బందితో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేశారు. ప్రతి గంటకు ఆయా కేంద్రాలలో పరిస్థితి, ఏకగ్రీవాల తీరును పై అధికారులకు నివేదించారు.

సాగర్‌లో.. విమానాశ్రయం

1 ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ అధ్యయనం
1 సాధ్యాసాధ్యాలపై ఈ నెల 25న నివేదిక
1 ఆ తర్వాత భూసేకరణ.. కమర్షియల్ ఆపరేషన్స్

గుంటూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విమానయానాన్ని ప్రోత్సహించే క్రమంలో కొత్తగా ఎయిర్‌పోర్టులను నిర్మించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లా నాగార్జునసాగర్‌లో ఒక విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) సాధ్యాసాధ్యాలపై అధ్యయనం ప్రారంభించింది. మరో 10 రోజుల్లో(ఈ నెల 25వ తేదీ లోపు) ఈ అధ్యయన నివేదిక కేంద్ర ప్రభుత్వానికి అందనుంది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు రాష్ట్రానికి చెందిన ఎంపీ కావడం, ఆయనతో ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన టీడీపీ నేతలకు ఉన్న సత్సంబంధాల దృష్ట్యా సాగర్‌లో కమర్షియల్ ఆపరేషన్స్‌తో ఒక విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. నాగార్జునసాగర్ రాష్ట్రంలో ఒక పర్యాటక ప్రాంతంగా ఉన్నది. ఏటా నాగార్జునకొండని సందర్శించేందుకు దేశ, విదేశాల నుంచి పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. అయితే ప్రస్తుతం వారంతా రోడ్డు మార్గంలోనే ఇక్కడికి వస్తున్నారు. ఒక ఎయిర్‌స్ట్రిప్ ఉన్నప్పటికీ ఇది ప్రైవేట్ జెట్‌ల కోసమే వినియోగిస్తున్నారు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇక్కడ ఒక విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయాలని తలపోసినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. కాగా కూటమి ప్రభుత్వం ప్రతీ జిల్లాలో ఒక విమానాశ్రయం ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నది. తద్వారా రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందన్న నమ్మకంతో ఉన్నది. కలెక్టర్ల సదస్సులోనూ ఈ విషయాన్ని నొక్కి చెప్పింది. అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నప్పటికీ సరైన రవాణా, వసతి సౌకర్యాలు లేకపోవడం వల్ల పర్యాటకులను ఆకర్షించలేకపోతున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే సీ ప్లేన్ సర్వీసుని విజయవాడ వైపున ప్రకాశం బ్యారేజ్ నుంచి ప్రారంభించారు. సీప్లేన్/వాటర్‌డ్రోమ్స్ సర్వీసులను అమరావతి రాజధానికి ఉన్న వాటర్‌ఫ్రంట్ వైపు నుంచి కూడా ప్రారంభించవచ్చు. అలానే సాగర్‌లోనూ ఈ సదుపాయం ఏర్పాటుకు అవకాశాలున్నాయి. వాటర్‌డ్రోమ్ ఏర్పాటుకు ఫీజిబిలిటీ రిపోర్టుని ఈ నెల 20 లోపు ఇవ్వాలని గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. కాగా నాగార్జునసాగర్‌లో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేస్తే కమర్షియల్ ఆపరేషన్స్‌కి డిమాండ్ లభ్యమయ్యే అవకాశం ఉన్నది. పర్యాటకంతో పాటు సిమెంటు, సున్నపురాయి పరిశ్రమలకు ఆ ప్రాంతం ఖిల్లాగా ఉన్నది. దీని దృష్ట్యా విమానయానానికి డిమాండ్ కచ్చితంగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమౌతున్నది.



రేపు కోటప్పకొండలో ఆరుద్రోత్సవం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ప్రసిద్ధ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వర స్వామికి ఆరుద్రోత్సవం 16న సోమవారం వైభవంగా జరగనున్నది. ఇందుకోసం దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నది. కోటయ్యస్వామికి విశేష అభిషేకాలు నిర్వహించనున్నారు. వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో మేథా దక్షిణామూర్తి మాలధారణ స్వాములు ఆరుద్రోత్సవానికి తరలిరానున్నారు. అయ్యప్ప స్వామి తరహాలో కోటప్పకొండ శ్రీమేథాదక్షిణామూర్తి మండల దీక్ష భక్తులు చేపడతారు. ఆరుద్రోత్సవానికి హాజరై స్వాములు ప్రత్యేక అభిషేకాలు చేస్తారు. అర్ధరాత్రి 12 గంటలకు భక్తులు జ్యోతి దర్శనం చేసుకుంటారు. అనంతరం శ్రీత్రికోటేశ్వరస్వామికి మహన్యాసపూర్వక మహారుద్రాభిషేకం నిర్వహిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

వర్సిటీలో.. సర్టిఫికేట్లు

- నాగార్జున విశ్వవిద్యాలయంలో కలకలం
- డిగ్రీ కోర్సుల నకిలీ ధ్రువీకరణపత్రాల గుర్తింపు
- పీజీ స్పాట్ అడ్మిషన్లలో వెలుగు చూసిన నకిలీలు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా నాలుగు రోజులగా మౌనం
- పోలీసులకు ఫిర్యాదుపైనా పట్టించుకోని వర్సిటీ ఉన్నతాధికారులు

పెదకాకాని, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జునుడి పేరుతో వెలిసిన విద్యాలయం.. రాజధాని అమరావతి పరిధిలో ప్రధాన వర్సిటీ.. అలాంటి విద్యా కేంద్రంపై గతంలో ఎన్నో ఆరోపణలు, విమర్శలు వచ్చాయి. కానీ విద్యార్హత ధ్రువపత్రాలే నకిలీలు జారీ చేయడం.. ఆ విషయం తెలిసీ మౌనం వహించడంతో వర్సిటీ ఉన్నతాధికారుల పాత్రపై అనుమానాలు వస్తున్నాయి. నాగార్జున విశ్వవిద్యాలయ పీజీ స్పాట్ అడ్మిషన్లలో నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం వెలుగు చూసింది. నాలుగు రోజులుగా వర్సిటీలో కలకలం సృష్టిస్తున్న ఘటనకు సంబంధించిన వివరాలు.. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయలంలో పది రోజుల క్రితం పీజీ కోర్సుల ప్రవేశాలకు స్పాట్ కౌన్సెలింగ్‌ను ఉన్నతాధికారులు నిర్వహించారు. అడ్మిషన్ల డైరెక్టర్ బ్రహ్మజీరావు ఆధ్వర్యంలో స్పాట్ అడ్మిషన్లు జరిగాయి. కాగా కొందరు విద్యార్థులు గతంలో వర్సిటీ పరిధిలోని కళాశాలల్లో డిగ్రీ చదివినట్లు సర్టిఫికెట్లను కౌన్సెలింగ్‌లో అందజేశారు. వర్సిటీ దూరవిద్యా కేంద్రంలో చదివినట్లుగా అనేకమంది విద్యార్థులు కూడా తమ విద్యార్హత ధ్రువపత్రాలను అందజేశారు. ఈ క్రమంలో రెగ్యులర్ డిగ్రీ చదివిన నలుగురువి, దూరవిద్యా ద్వారా డిగ్రీ చదివిన ఐదుగురు విద్యార్థులకు చెందిన సర్టిఫికెట్లు నకిలీవిగా అడ్మిషన్ కేంద్రంలోని ఉద్యోగులు నాలుగు రోజుల క్రితం గుర్తించారు. అనంతరం వర్సిటీ సర్వర్‌లో పరిశీలించినా ఆ తొమ్మిది మంది సరిఫికెట్లు లేవు. ఈ ఏడాది జూన్‌లో ఈ సర్టిఫికెట్లు వర్సిటీ నుంచి జారీ అయినట్లుగా ఉంది. అప్పుడు ఏ అధికారులైతే పరీక్షల విభాగంలో ఉన్నారో ఆ అధికారులే సర్టిఫికెట్లు ఇచ్చినట్లుగా వారి సంతకాలు ధ్రువపత్రాలపై ఉన్నాయి. వెరిఫికేషన్‌లో ఆ సర్టిఫికెట్లు నకిలీవి అని తేలడంతో వర్సిటీ ఉద్యోగులు కంగుతిన్నారు. అనంతరం ఉద్యోగులు వర్సిటీ ఉన్నతాధికారులకు ఈ నకిలీ సర్టిఫికెట్ల సమాచారాన్ని తెలిపారు. ఈ సర్టిఫికెట్లపై పోలీసులకు ఫిర్యాదు చేద్దామని ఓ అధికారి నేరుగా వర్సిటీ ఉన్నతా ధికారికి చెప్పి నాలుగు రోజులవుతున్నది. కొందరు ఉన్నతాధికారులకు తెలిసే నకిలీల వ్యవహారం జరిగిందని అందువల్లే వారు పట్టించుకోవడంలేదన్న ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారుల సంతకాలు కూడా ఆ ధ్రువపత్రాలపై ఉన్నందునే వారు చర్యలకు, పోలీసులకు ఫిర్యాదుకు వెనుకడుగు వేస్తున్నారని సమాచారం.





సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

ఆరోగ్య సమస్యల పరిష్కారానికే సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

మార్టూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని, వారిని ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిదులు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం మండలంలోని ఇసుకదర్శి ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 25 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఏలూరి సాంబశివరావు బాధితులకు అందచేశారు. వారందరికీ రూ.20లక్షల549 సహాయ నిధి నుంచి నిదులు మంజూరుకాగా వాటిని ఏలూరి సాంబశివరావు అందచేశారు. అంతేగాకుండా బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యాన్ని చేయించుకోవాలన్నారు. మానసికంగా ధైర్యంగా ఉండాలన్నారు. కుటుంబంలోని పిల్లలను తప్పని సరిగా చదివించాలన్నారు. అనారోగ్యంతో మానసిక వ్యధకు లోనైతే కుటుంబంలోని మిగిలిన సభ్యులు డీలా పడతారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో పేద మధ్యతరగతి కుటుంబాల శ్రేయస్సు కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. వాటన్నింటినీ అమలు చేసేదిశగా ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఇంకా భవిష్యత్‌లో తెలుగుదేశం పార్టీ ప్రజలకు మేలు చేసే విధంగా మరెన్నో మంచి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళుతుందన్నారు. కార్యక్రమంలో మువ్వా సాంబయ్య, రావిపాటి సీతయ్య, కామేపల్లి హరిబాబు, శివరాత్రి శ్రీను, బేతపూడి సురేష్, తొండెపు ఆదినారాయణ పాల్గొన్నారు.

ప్రశాంతం.. ఏకగ్రీవం

ఫలించిన ఎమ్మెల్యే కొండయ్య వ్యూహం



నీటి సంఘం ఎన్నికలను పరిశీలిస్తున్న అధికారులు

చీరాల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : నీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగాయి. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య వ్యూహాత్మకంగా వ్యవహరించడం అందుకు కారణం. శనివారం ఉదయం చీరాల రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలోని 15 నీటి సంఘాలకు ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ, రూరల్ సీఐ శేషగిరిరావు, ఇతర అధికారులు సిబ్బంది ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. డీసీ (డిస్ట్రిబ్యూటరీ కమిటీ)ల ఎన్నికలకు సంబంధించి అందుకు సంబంధించిన కమిటీల ఎంపిక ఏకగ్రీవంగా జరిగాయి. ఈ నేపథ్యంలో ఏకగ్రీవంగా ఎంపికైన అభ్యర్థులు ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో పార్టీలకు అతీతంగా రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ముందస్తుగా చీరాల మండలం గవినివారిపాలెంలో కొద్ది రోజుల క్రితం జరిగిన ఘటనల నేపథ్యంలో ఎలాంటి అపశ్రుతులు జరుగకుండా ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ సూచనల మేరకు రూరల్ సీఐ శేషగిరిరావు ఆదేశాలతో పోలీసు అధికారులు సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో ఎలాంటి గొడవలకు తావులేకుండా అధికారులు తమవంతు పాత్ర పోషించినట్లయింది. దీంతో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా.. ఏకగ్రీవం కావడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈనేపథ్యంలో ఏకగ్రీవంగా ఎంపికైన అభ్యర్థులు మాట్లాడుతూ తమ మనోభావాలను వ్యక్త పరిచారు.

చెరువుల అభివృద్ధికి కృషిచేయాలి

- బెదిరింపులకు తావులేకుండా సాగునీటి సంఘాలు ఏకగ్రీవం
- ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ
- ఎమ్మెల్యే ఉగ్ర



ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు కృతజ్ఞతలు తెలియజేసి సన్మానిస్తున్న హెచ్‌ఎంపాడు మండలం హాజీపురం చెరువు చైర్మన్ కోటపాటి రమేష్‌రెడ్డి తదితరులు

కనిగిరి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కనిగిరి నియోజకవర్గంలో శనివారం జరిగిన నీటి స ంఘాల ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలు, బెదిరిం పులు లేకుండా స్వచ్ఛందంగా కూటమి బలపరి చిన వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ ఎన్నికలు నిర్వహించినా బెదిరిం పులతో ఏకగ్రీవంగా మార్చుకున్నారని గుర్తు చేశా రు. అలాంటి సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా అధికారుల ఎన్నికలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నీటి సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్‌లకు అభినందనలు తెలిపారు. గెలుపొం దిన వారు చెరువులు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వారికి తన సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

నియోజకవర్గంలో 58 సాగు నీటి సంఘాలు ఏకగ్రీవమయ్యా యి. కనిగిరి పెద్దచెరువు కింద తమ్మినేని ప్రసూన నీటి సం ఘం సొసైటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హను మంతునిపాడు మండలంలోని హాజీపురం చెరువు నీటి సం ఘం చైర్మన్‌గా కోటపాటి రమే ష్‌రెడ్డి, వెలిగండ్ల మండలంలోని వెదుళ్ళచెరువు నీటి సంఘం చై ర్మన్‌గా ముక్కు తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గంలోని 58 నీటి సంఘాలకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర బ లపరచిన కూటమి అభ్యర్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన చైర్మన్‌లు ఆయా మం డలపార్టీ నాయకులతో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రను మర్యాదరపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలి పారు.

ఎలాంటి ఘటనలకు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి కనిగిరి డివిజన్‌లోని 13 మండలాల్లో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ తీరును పర్యవేక్షించారు. గెలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేశారు.

పామూరు : పామూరు మండలంలోని నీటి సంఘాలకు శని వారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. కంభాలదిన్నె నీటిసంఘం చైర్మన్‌గా చుంచు కొండయ్య, బొట్లగూడూరు నీటి సంఘం చై ర్మన్‌గా కమ్మ ప్రసాద్, మోపాడుకు ఎం.నరసింహారావు, తూర్పుకట్టకిందపల్లికి పసుపులేటి గురుస్వామి చైర్మన్‌లుగా ఎన్నికయ్యారు. అలాగే, పామూరు నీటి సంఘం అధ్యక్షుడిగా పాలపర్తి రమణయ్య, వగ్గంపల్లికి డేగా నాగరాజు, దూబగుంటకు మల్లికార్జునరెడ్డి, బోడవా డకు ఎల్లంకి శివయ్య, మాలకొండాపురంకు తుమ్మ ఆంజనేయ రెడ్డి చైర్మన్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రేణిమడుగు నీటి సంఘం అధ్యక్షుడిగా గద్దె మోహన్‌రావు, సిద్ధవరంకు య ర్రగొర్ల రమేష్, పడమటకట్టకిందపల్లికి టి.వెంక టేశ్వర్లు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ బీవీ రమ ణారావు, ఏవో కె.రాధ, ఉద్యనశాఖ హెచ్‌వో కె. కుసుమ, తదితరులు పాల్గొన్నారు.

అంతా ఇష్టారాజ్యం

- రెగ్యులర్ డీఎంహెచ్‌వో లేకపోవడమే కారణం
- ఉద్యోగోన్నతులు, డిప్యుటేషన్లపై పలు ఆరోపణలు
- అధికారపార్టీ నేతల పేరుతో అక్రమాలు



ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయానికి సారథి (డీఎంహెచ్‌వో) లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మారింది. ఆ శాఖపై గత వైసీపీ ప్రభుత్వంలో పెద్దఎత్తున అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు కూడా అదేవిధంగా కొనగుతున్నాయి. డీఎంహెచ్‌వో పోస్టు ఎనిమిది నెలల నుంచి ఖాళీగా ఉంది. దీంతో ఇన్‌చార్జి పాలనలో కొనసాగుతోంది. ఇప్పటికే ఒక ఇన్‌చార్జి అధికారి అనారోగ్యంతో సెలవు పెట్టడంతో ఇప్పుడు మరొకరిని ఇన్‌చార్జిగా నియమించారు. ఈ ఎనిమిది నెలల కాలంలో ఆ కార్యాలయంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏ విధంగా ఉద్యోగులను ఇష్టారాజ్యంగా డిప్యుటేషన్లు వేశారో ఇప్పుడు కూడా అదేవిధంగా వేశారని తెలుస్తోంది. ప్రభుత్వం ఒకవైపు డిప్యుటేషన్లు రద్దుచేయగా తాజాగా వైద్యశాఖలో ఎక్కడో మారుమూల ప్రాంతంలో పనిచేసే ఉద్యోగిని జిల్లా కేంద్రానికి తీసుకువచ్చారు. ఆ విధంగా మరో ఇరువురిని డిప్యుటేషన్లు వేసినట్లు సమాచారం.

సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలు

సచివాలయాల్లో పనిచేస్తున్న నర్సులు (గ్రేడ్-3) ఉద్యోగులకు ఉద్యోగోన్నతలు కల్పించేందుకు సీనియారిటీ జాబితాను రూపొందించారు. అయితే గతంలో మెరిట్ ఆధారంగానే వారందరినీ సచివాలయ ఉద్యోగులుగా ఎంపిక చేశారు. ప్రస్తుతం అందుకు భిన్నంగా సీనియారిటీ జాబితా రూపొందించి ఉద్యోగోన్నతలు కల్పించేందుకు సిద్ధమైనట్లు తెలియడంతో పలువురు నర్సులు తమకు అన్యాయం జరుగుతుందని ఫిర్యాదులు చేశారు. దీంతో ఆ ఉద్యోగోన్నతలు జాబితా నిలుపుదల చేసినట్లు సమాచారం. మరోవైపు ఒక ఉద్యోగి కార్యాలయ విధులకు రావడం లేదు. ఏడాదిన్నర తర్వాత తనకు ఉద్యోగం కావాలని అర్జీ పెట్టుకుంటే ఆయనకు వెంటనే పోస్టింగ్ ఇచ్చారు. ఏడాదిన్నర పాటు ఉద్యోగం చేయని వ్యక్తికి అంత హడావుడిగా ఏవిధంగా ఉద్యోగం ఇచ్చారనేది ఎవరికీ అంతుపట్టడం లేదు.

ఆ ఆస్పత్రిపై చర్యలు లేవు

ఒంగోలు సమీప మండలంలోని ఒక ఆస్పత్రిపై ఇటీవల కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఫిర్యాదు అందింది. దీనిపై సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆమె డీఎంహెచ్‌వోను ఆదేశించారు. డీఎంహెచ్‌వో ఆదేశాలతో ఓ అధికారి విచారణ చేపట్టగా అనేక విస్తుపోయే నిజాలు బయటకు వచ్చినట్లు సమాచారం. ఆ ఆస్పత్రికి ఎలాంటి అనుమతులు లేవని తేటతెల్లమైంది. ఆ విషయాన్ని బహిర్గతం చేస్తూ విచారాణాధికారి నివేదిక ఇచ్చినా ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. సాధారణంగా రెగ్యులర్ అధికారి ఉంటే ప్రభుత్వ మార్గదర్శకాలు అమలు చేస్తారు. తద్వారా ఇటువంటి తప్పిదాలు చోటుచేసుకొనేందుకు పెద్దగా ఆస్కారం ఉండదు. కానీ రెగ్యులర్ అధికారి లేని కారణంగా అనేక అక్రమాలు జరుగుతున్నా పట్టించుకొనే వారు కరువయ్యారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి,

వైసీపీ హయాంలో ఇష్టారాజ్యం

గత వైసీపీ ప్రభుత్వ కాలంలో వైద్యశాఖ అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. అప్పట్లో ఉద్యోగ నియామకాల నుంచి డిప్యుటేషన్ల వరకు జరిగిన అక్రమాలపై అనేక విచారణలు చేసి నివేదికలు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకున్న పరిస్థితి లేకుండా పోయింది. అప్పట్లో అక్రమాలకు పాల్పడిన అధికారులు పైస్థాయిలో ఉండటంతో క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులు కూడా తమకు ఏమీ కాదులే అన్న భరోసాతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

ఉచితమన్నా.. దోపిడీనే

(5వ పేజీ తరువాయి)

నిర్మాణదారులు పడిన అవస్థలు చూసిన ఇసుక వ్యాపార వస్తువు కాదని, దానిని ఉచితంగానే అందిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. మాటిచ్చినట్లుగానే ఇసుకను ఉచితం చేశారు. పోతకూలీల వంటి నామమాత్రపు ఖర్చులు మినహా అదనంగా వసూలు చేయకుండా తక్కువకు అందించేలా చర్యలు తీసుకున్నారు. ఇసుక బయటకు తరలించి, లారీలకు నింపినందుకు అయ్యే ఖర్చులు మాత్రం తీసుకోవాలని, ఎక్కడికక్కడ చార్జీలు నిర్ణయించారు. గతంలో ఇసుక తవ్వకాలకు జీఎస్టీ, సీఎస్టీ, సీనరేజ్ వంటి పన్నుల భారం ఇసుకపై ఉండేది. ఆ కొద్ది మొత్తం కూడా సామాన్యులకు భారం కాకూడదని కూటమి ప్రభుత్వం పన్నులు ఎత్తేసింది. కేవలం నది నుంచి ఒడ్డుకు కూలీలతో పోయించి బయటకు తీసుకొచ్చి, లారీలకు లోడ్ చేసినందుకు టన్నుకు నామమాత్రపు మొత్తాన్ని తీసుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. క్షేత్రస్థాయిలో ఇసుక విషయంలో ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడంలేదు. పైగా ఎక్కడికక్కడ అధికారులు నిర్ణయించిన రవాణా చార్జీలకు మించి కొన్ని రెట్లు అదనంగా వసూలు చేస్తుండడం అక్రమార్కుల దోపిడీకి నిదర్శనం. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని కూడా కాంట్రాక్టర్‌లే దోచేస్తున్నారు. దీంతో సామాన్యుడికి ఒరిగేది తక్కువే అయినా, ఆదాయం విషయంలోనూ ప్రభుత్వానికి నష్టమే జరుగుతోంది. సముద్ర తీరంలోని బాపట్ల, చీరాల ప్రాంతాల్లోని పొలాల్లో ఇసుక తవ్వి అమ్మేస్తున్నారు. దీనికి సీనరేజ్ కానీ, పన్నులు కానీ ఏమీ లేవు. అనుమతులు అసలే లేవు. అయినా తవ్వకాలు మాత్రం పగలు, రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా సాగుతున్నాయి. తాజాగా జరిగిన కలెక్టర్ల సదస్సులోనూ ఇసుక విషయంలో ఖచ్చితంగా వ్యవహరించాలని, సామాన్యుడికి తక్కువ రేటుకు ఇసుక అందాలని, దీనికి అందరి సహకారం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. అయినా క్షేత్రస్థాయిలో మార్పేలేదు.

ప్రభుత్వం మారినా.. తగ్గేదేలేదు

రాజధాని అమరావతి గ్రామాల్లో ఇసుక మఫియా చెలరేగిపోతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో కృష్ణానది నుంచి ఏవిధంగా ఇసుకను తరలించుకుపోయారో.. అంతకు ఏమాత్రం తగ్గకుండా ఇప్పుడు కూడా తరలించుకుపోతున్నారు. మాజీ ఎంపీ నందిగం సురేశ్ స్వగ్రామమైన ఉద్దండరాయునిపాలెం కేంద్రంగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. ఉద్దండరాయుడిపాలెంలో ప్రధాని మోదీ అమరావతికి శంకుస్థాపన చేసిన ప్రాంతానికి కూత వేటు దూరంలో కూటమి ప్రభుత్వ పాలనలో ఈ దందా జరుగుతుండడం విశేషం. గతంలో అడ్డుకున్న స్థానికులపై అధికారాన్ని ఉపయోగించుకుని ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి బెదిరించి అక్రమాలకు పాల్పడిన నందిగం అనుచరులు ఇప్పటికీ అదే పందాలో దందా చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. మాజీ ఎంపీ జైలుపాలైనా ఆయన అనుచరులు తగ్గడంలేదు. అందుబాటులో ఉన్న ఇసుకను స్థానికులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ద్వారా తరలించుకుపోవచ్చన్న అవకాశాన్ని ఆసరా చేసుకుని పట్టపగలే దర్జాగా ఇసుకను తరలించుకుపోతున్నారు. నది నుంచి ఇసుకను ట్రాక్టర్లతో తరలించి, సమీపంలో డంప్ చేసుకుని రాత్రిళ్ల లారీల్లోకి లోడ్‌చేసి తరలిస్తున్నారు. అధికారులు కూడా అటువైపు చూడకపోవడం విశేషం.

కేసులున్నా.. ఆగని అక్రమాలు

వైసీపీ హయాంలోనే ఇక్కడి ఇసుక తవ్వకాలపై గ్రీన్‌ట్రిబ్యునల్ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. సుప్రీంకోర్టు కూడా తవ్వకాలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం వచ్చినా.. ఆ సంస్థ అక్రమాలు ఆగలేదు. పైగా గ్రీన్‌ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నా సదరు సంస్థ ఇసుక తవ్వకాలను ఆపలేదంలేదని తెలుస్తోంది. ఎన్నికలు ముగిసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కృష్ణా నదిని పూర్తిగా తవ్వేశారు. ఈ సంస్థ వెనుక వైసీపీ ముఖ్య నేతలు ఉండడంతో గ్రీన్‌ట్రిబ్యునల్ ఆశ్రయించిన వ్యక్తిని కూడా అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టారన్న విమర్శలున్నాయి. ఇలాంటి సంస్థపై కేసులు నమోదైన తర్వాత ఏమి చర్యలు తీసుకున్నారన్నది బహిర్గతం కావాల్సి ఉంది.

నేటి నుంచి జాతీయస్థాయి సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలు

ఏపీ బాలురు, బాలికల జట్లు ఎంపిక



సబ్ జూనియర్ జాతీయ స్థాయి ఏపీ బాలికల జట్టు

రామచంద్రపురం(ద్రాక్షారామ), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో నేటి నుంచి జరగనున్న జాతీయస్థాయి సబ్ జూనియర్స్ బాస్కెట్ పోటీలకు ఏపీ బాలురు, బాలికల జట్లను ఎంపిక చేశారు. తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో ఈనెల 1 నుంచి 14 వరకు సబ్ జూనియర్ జాతీయ బాస్కెట్‌బాల్ కోచింగ్ క్యాంపు శాప్ పర్యవేక్షణలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి రామచంద్రపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గతంలో నిర్వహించిన పోటీల నుంచి ఎంపిక చేసిన 18 మంది క్రీడాకారుల నుంచి సబ్ జూనియర్స్ జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల ఏపీ జట్టును ఎంపిక చేసినట్టు శాప్ కోచ్ ఎస్.సంతోష్‌కుమార్ తెలిపారు. అదే విధంగా పశ్చిమ గోదావరి జిల్లా ఉల్లంపర్రు, మాంటిస్సోరి పాఠశాలలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీ ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 14 వరకు బాలికల జాతీయ బాస్కెట్‌బాల్ కోచింగ్ నిర్వహించినట్టు శాప్ కోచ్ పి.జగదీష్ తెలిపారు. జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ సబ్ జూనియర్ బాలికల పోటీలో పాల్గొనే ఏపీ బాలిక జట్టును ఎంపిక చేసినట్టు తెలిపారు. శిక్షణ పర్యవేక్షించిన బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీ రాష్ట్ర కార్యదర్శి గన్నమని చక్రవర్తి ఎంపికైన బాలురు,బాలికల జట్లు, క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

బాలుర జట్టు

ఎస్.శ్రీసాయి చరణ్, వై.సుశ్రిత్, కె.ప్రణీత్, టి.గౌతమ్(తూర్పుగోదావరి), ఇ.చార్లెస్ వెస్లీ(పశ్చిమగోదావరి), జి.జగదీష్, ఎ.మనోఅభిరామ్ (కృష్ణాజిల్లా), పి.జీవన్, బి.ఉజ్వల ఈశ్వర్‌సాయి,ఎం.సంతోష్ (అనంతపురం), ఎస్.కార్తీకేయ(విశాఖ), బి.సత్యేంద్ర(గుంటూరు) ఎంపికయ్యారు. స్టాండ్ బై క్రీడాకారులుగా వి.కిరణ్(తూగో), వి.వహివాట్సన్ (విశాఖ), వి.హర్షిత్(గుంటూరు) ఎంపిక చేశారు.

బాలికలు జట్టు వీరే: సీహెచ్ ఐశ్వర్యాంబిక, బి.సాలిని రత్న మాధురి, సీహెచ్ భువనేశ్వరి, డి.హాసిని(తూర్పుగోదావరిజిల్లా), బి.కుసుమ, బి.వర్షిణి, ఆర్.వర్షిణి(కృష్ణా), కె.ఆము క్త, వై.హిమవర్షిణి(విశాఖ), టి.అంజలి, ఎస్. జాస్మిన్(చిత్తూరు), ఏవీఎల్ అక్షయ(గుంటూరు) ఎంపిక చేశారు. స్టాండ్ బై క్రీడాకారిణిలుగా పి.శాంతి, డి.శంకరి(తూర్పుగోదావరి), ఎస్.ఎస్.ఎన్.ఎస్. ఆకర్షలను ఎంపిక చేసినట్టు కోచ్ పి.జగదీష్ తెలిపారు.

'ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం'

తాళ్లూరు, డిసెంబరు 14 (ఆంధ్యజ్యోతి): టీడీపీ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చూస్తామని ఆపార్టీ నియోజకవర్గ నాయకుడు కడియాల లలిత్‌సాగర్ అన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో శనివారం టీడీపీ నాయకులతో సమావేశమై నీటి సంఘాల ఎన్నికల పరిస్థితిపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి, మానం రమేష్‌బాబు, వేణుబాబు, కాలేషావలి, మన్నేపల్లి సమర, ఐ.శ్రీనివాసరెడ్డి, రాచకొండ వెంకట్రావు, రామయ్య, సుబ్బారావు, హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ కార్యకర్తలతో మాట్లాడుతున్న కడియాల లలిత్‌సాగర్

గుడ్డు గుబేల్

- గణనీయంగా పడిపోయిన ఉత్పత్తి
- తుఫాన్లతో తమిళనాడులో ప్రతికూల పరిస్థితి
- విజయవాడ నుంచి దిగుమతి
- హోల్‌సేల్‌లోనే 30 గుడ్లు రూ.210
- ఒక్కొక్కటి రూ.8 పలుకుతున్న వైనం



ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కోడిగుడ్ల ఉత్పత్తి గణనీ యంగా పడిపోవడంతో వాటి ధరలు మండుతున్నాయి. ఇటీవల కాలంలో వరుసగా తుఫాన్లు రావడంతో అనేక ప్రాంతాల్లో పరిశ్రమ దెబ్బతింది. సాధారణంగా వర్షాకాలంలో కొంతమేర ఉత్పత్తి తగ్గి ధరలు పెరుగుతాయి. కానీ ఈ ఏడాది ప్రతికూల వాతావరణంతో ధర మరింతగా పెరగడంతో సామాన్యులు కోడిగుడ్లు అంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం కిలో చికెన్ రూ.220 పలుకుతుండగా 30 కోడిగుడ్ల ధర రూ.210 పలుకుతుంది. దీంతో ప్రజా నీకం కోడిగుడ్ల కన్నా చికెన్ వైపే ఎక్కువమంది మొగ్గుచూపుతున్నారు. ప్రస్తుత సీజన్‌లో కోడిగుడ్ల సైజు కూడా తగ్గిపోవడం, ధరలు అధికంగా ఉండటంతో కొనుగోళ్లు కూడా తగ్గిపోయాయి. హోల్‌సేల్‌లోనే గుడ్డు రూ.7 పలుకుతుండగా రిటైల్‌గా రూ.8 పలుకుతుంది. గతంలో జిల్లాకు నెల్లూరు, గుంటూరు, చిలుకలూరిపేట ప్రాంతాల నుంచి ఎక్కువగా గుడ్లు దిగుమతి చేసుకునేవారు. నెల్లూరు జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు కోళ్ల పెంపకం తగ్గిపోవడం, తమి ళనాడులో భారీ వరదలతో అక్కడ పరిశ్రమ దెబ్బతినడంతో అక్కడి వారు ఆంధ్ర ప్రదేశ్‌వైపు వస్తున్నారు. దీంతో విజయవాడ నుంచి తెచ్చుకోవాల్సి వస్తోంది. దీంతో రవాణా చార్జీలు కూడా పెరిగాయి. ప్రస్తుతం కోళ్ల పెంపకానికి వాతావరణం కూడా అనుకూలంగా లేకపోవడంతో ఫారంలను ఆపేస్తున్నారు. జాతీయ ఎగ్స్ కోఆర్డినేట్ కమిటి(నెక్)లో ఒక్కొక్క గుడ్డు ధర రూ.6.20 పలుకుతోంది. ఇంకొకవైపు పౌల్ట్రీల నిర్వహణ కూడా పెద్ద భారంగా మారింది. కోళ్ల పెంపకం కోసం అనేక కష్టాలు పడ్డా రైతులకు మాత్రం అంతంతమాత్రంగానే ధరలు ఉండటంతో గుడ్లకోళ్ళ కన్నా, బాయిలర్ కోళ్ల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందువల్ల కూడా ధరలు పెరిగాయని చెప్తున్నారు. ఈ పరిస్థితి ఇదే విధంగా మరికొంత కాలం ఉంటుందని అందులోని వ్యాపారులు చెప్తున్నారు.

బాలుడు దొరికాడు

- గంటల వ్యవధిలో తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు
- ఎస్పీకి కృతజ్ఞతలు చెప్పిన తల్లి
- ఐదు ప్రత్యేక బృందాలు గాలింపు
- పరారీలో ఇరువురు నిందితులు



తల్లిదండ్రులకు బాలుడిని అప్పజెప్తున్న ఎస్పీ దామోదర్

ఒంగోలుక్రైం, డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి): పది నెలల బాలుడు కిడ్నాప్ కథ సుఖాంతమైంది. గంటల వ్యవధిలోనే ఆ చిన్నారిని తల్లిదండ్రుల చెంతకు పోలీసులు చేర్చారు. తన బిడ్డను సురక్షితంగా అప్పగించిన ఎస్పీ దామోదర్‌కు తల్లి ఊర్వశి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని గెలాక్సీ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఒడిశాకు చెందిన దంపతులు ప్రదీప్, ఊర్వశి ఐదేళ్లుగా స్థానిక ప్రగతినగర్‌లో నివాసం ఉంటున్నారు. వారికి ఇరువురు పిల్లలు. శుక్రవారం మధ్యాహ్నం ఊర్వశి స్నానం చేసేందుకు వెళుతూ తన పదినెలల చిన్నారిని పక్క ఇంటిలో నివాసం ఉండే దయామణికి అప్పగించింది. ఆమె స్నానం చేసి వచ్చి పిల్లవాడి కోసం వెళ్లగా దయమణి బడ్డీకొట్టు వరకు వెళ్లి వస్తానని చెప్పి బాలుడిని తీసుకెళ్లింది. ఆ తర్వాత ఆమె తిరిగి రాలేదు. దీంతో దయామణి ఇంటికి వెళ్లి చూడగా ఆమె దుస్తులు కూడా కనిపించలేదు. దీంతో బాలుడి తల్లిదండ్రులకు అనుమానం వచ్చి ఒంగోలు తాలూకా పోలీసులకు మూడు గంటల సమయంలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీంతో ఒంగోలు డీఎస్పీ నేతృత్వంలో ఐదు బృందాలను ఏర్పాటుచేసి గాలింపు చేపట్టారు. రాత్రి 11 గంటల తర్వాత బాలుడిని గుడ్లూరు మండలంలోని మామిడి తోటలో ఉంచారని తెలియడంతో అక్కడకు పోలీసులు వెళ్లారు. దీంతో బాలుడిని వదిలేసి నిందితులు దయమణి, మణికంఠలు పరారయ్యారు. వారి ఇరువురి మధ్య వివాహేతర సంబంధం ఉందని, బిడ్డను విక్రయించడానికి అపహరించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇంకా ఇలాంటి మిస్సింగ్ కేసులపై విచారణ చేస్తున్నామని ఎస్పీ దామోదర్ తెలిపారు.

పోలీసులను అభినందించిన ఎస్పీ

పదినెలల బాలుడి కిడ్నాప్ ఘటన విషయం తెలియగానే పోలీసు అధికారులు వేగంగా స్పందించి గంటల వ్యవధిలోనే కేసును ఛేదించారు. ఈ సందర్భంగా దర్యాప్తులో పాల్గొన్న డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సీఐలు అజయ్‌కుమార్, నాగరాజు, ఎన్.శ్రీకాంత్‌బాబు, హజరత్తయ్య, శ్రీనివాసరావు, ఎస్సై కృష్ణపావని, ఏఎస్సై రవి, హెడ్‌కానిస్టేబుల్ సింగయ్య, కానిస్టేబుళ్లు వెంకట్రావు, శ్రీనివాసరావులను ఎస్పీ దామోదర్ అభినందించారు. వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

వ్యక్తిపై దాడి.. పలువురిపై కేసు

ఈపూరుపాలెం(చీరాలటౌన్), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పాత కక్షల నేపథ్యంలో వ్యక్తిపై పలువురు దాడి చేశారు. ఈఘటన శుక్రవారం రాత్రి చీరాల మండల పరిధిలోని కావూరివారిపాలెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జంగం జోసఫ్‌కు దరబడి సాల్మన్‌కు పాత గొడవలు ఉన్నాయి. ఈక్రమంలో చోటుచేసుకున్న వివాదంలో ఘర్షణలకు పాల్పడ్డారు. దీంతో జోసఫ్ తలకు గాయం కావడంతో పోలీసులు చీరాల ఏరియా వైద్యశాలకు తరలించి చికత్సను అందించారు. ఈక్రమంలో సాల్మన్‌తో పాటు మరికొందరిపై ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే రెండోవర్గం వారు కూడా ఫిర్యాదు చేశారు. ఘటనపై విచారణ జరుగుతుంది.

లోక్ అదాలత్‌లో 440 కేసులు పరిష్కారం

కనిగిరి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : లోక్ అదాలత్‌లో 440 కేసులు పరిష్కారమైనట్లు కనిగిరి జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి కె.భరత్‌చంద్ర తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే విలువైన డబ్బు, కాలం వృధా కాకుండా ఉంటాయన్నారు. ప్రశాంతమైన జీవనానికి రాజీమార్గమే రాజమార్గమన్నారు. కాగా, కనిగిరి కోర్టు అవరణలో జరిగిన లోక్ అదాలత్‌లో 440 కేసులను పరిష్కరించారు. వాటిలో క్రిమినల్ కేసులు 110, సివిల్ కేసులు, 3, భరణం కేసులు 3, ఎస్‌టీసీ కేసులు 324 పరిష్కారమయ్యాయి.

17న రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం

దర్శి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జాతీయ రిటైర్డ్ ఉద్యోగుల దినోత్స వం సందర్భంగా ఈనెల 17న దర్శి నియోజకవర్గ విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు యూనియన్ అధ్యక్షుడు ఆర్.వెంకటరెడ్డి తెలిపారు. స్థానిక రామాలయంలో జరిగే ఈ సమావేశానికి రిటైర్డ్ ఉద్యోగులందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

17న రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం

దర్శి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జాతీయ రిటైర్డ్ ఉద్యోగుల దినోత్స వం సందర్భంగా ఈనెల 17న దర్శి నియోజకవర్గ విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు యూనియన్ అధ్యక్షుడు ఆర్.వెంకటరెడ్డి తెలిపారు. స్థానిక రామాలయంలో జరిగే ఈ సమావేశానికి రిటైర్డ్ ఉద్యోగులందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

- అద్దంకి1లో అలకలు - చినకొత్తపల్లి1లో వాదులాట
- 49 సాగునీటి సంఘాల చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లకు మంత్రి అభినందనలు
- పర్యవేక్షించిన అధికారులు - పోలీసుల భద్రత


కడవకుదురులో మాట్లాడుతున్న చీరాల ఆర్డీవో చంద్రశేఖర్


అద్దంకి 3 సంఘ చైర్మన్‌గా ధ్రువపత్రం అందుకుంటున్న వీరాస్వామి

అద్దంకి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి నియోజకవర్గంలో మొత్తం 35 మేజర్ ఇరిగేషన్ (ఎన్నెస్పీ), 14 చెరువులకు సంబంధించి సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. అన్నింటినీ కూటమి నేతలు కైవసం చేసుకున్నారు. నియోజకవర్గంలోని 49 సాగునీటి సంఘాల చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, టీసీ మెంబర్లుగా ఎన్నికైన అందరికీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందనలు తెలిపారు.

అద్దంకి మండలంలో జరిగిన ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. వైసీపీ నేతలు ఎన్నికలకు దూరంగా ఉన్నారు. అయితే అద్దంకి-1లో టీసీ మెంబర్‌లు ఏకగ్రీవం అయినప్పటికీ చైర్మన్ విషయంలో కాకానిపాలెం, దామావారిపాలెం రైతులు ఎవరికి వారే పట్టుబట్టారు. దామావారిపాలెంకు చెందిన 4 టీసీ మెంబర్‌లు అలకబూని వెళ్లిపోవటంతో మిగిలిన 8 మందిలో చైర్మన్‌గా బండ్లమూడి స్వాములు, వైస్ చైర్మన్‌గా వడిగినేని చింపరయ్యను ఎన్నుకున్నారు. చినకొత్తపల్లి-1కి సంబంధించి గోవాడ, వెంపరాల, చక్రాయపాలెం రైతులు మధ్య గొడవ జరిగింది. టీడీపీ నేతలు సర్దిచెప్పారు. చైర్మన్‌గా మాదాల రామాంజనేయులు, లింగా హరికృష్ణను ఎన్నుకున్నారు. అద్దంకి-3కి ధూళిపాళ్ల వీరాస్వామి, కూకట్ల సురేష్‌బాబు, అద్దంకి4కి మందపల్లి హనుమంతరావు, మంగమూరి వీరాంజనేయులు, అద్దంకి5 (భవనాసి చెరువు)కు నర్రా సుబ్బారావు, యర్రా వెంకటేశ్వర్లు, చినకొత్తపల్లి 2 బండారుపల్లి శ్రీనివాసరావు, బాదం అయ్యప్పరెడ్డి, కలవకూరు1కి అచ్చిబోయిన పిచ్చయ్య, చెన్నుపాటి రామారావు, కలవకూరు2(చెరువు)కు చిట్టిబోయిన సమేలు, లక్ష్మయ్య, మణికేశ్వరానికి గడ్డమడుగు శ్రీనివాసరావు, నన్నపురెడ్డి సుధాకరరెడ్డి, రామాయపాలెం పరిటాల పవన్‌కుమార్, గంగినేని రామకోటేశ్వరరావు, రాళ్లపల్లి (చెరువు)కు చంద్ర బ్రహ్మయ్య, అంబటి హరికృష్ణ, కొటికలపూడికి కోట శివయ్య, భీమని వెంకటేశ్వర్లు, మోదేపల్లికి నాగినేని రంగా, పోతురాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చీమకుర్తి పరిధిలో ఉన్న ధేనువకొండ మేజర్ నీటి సంఘానికి పులగాల సుబ్బారావు, జొన్నలగడ్డ రామారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, టీసీ మెంబర్‌లు ఆయా అధికారుల నుంచి పత్రాలను అందుకున్నారు.

పంగులూరు : మండలంలో శనివారం జరిగిన నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. పంగులూరు వాటర్ డిస్ట్రిబ్యూటరీ పరిధిలోని కొండమంజులూరు - 1 అధ్యక్షునిగా ముప్పవరం గ్రామానికి చెం దిన కుక్కపల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షుని గా కరణం రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంగులూరు-1 నీటి సంఘం అధ్యక్షునిగా బాచిన వీరాంజనేయులు (పంగులూరు), ఉపాధ్యక్షునిగా గొట్టిపాటి వీరాంజనేయులు, పంగులూరు-2 నీటి సంఘం అధ్యక్షునిగా బాచిన సుబ్బారావు, రావూరి హరిబా బు, చందలూరు -1 నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షునిగా అడ్డగడ హనుమంతరావు (చందలూరు), ఉపాధ్యక్షునిగా పాదర్తి చెంచయ్య, చందలూరు-2 నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షునిగా చిలుకూరి రామాంజనేయులు (పంగులూరు), ముప్పవరం కేంద్రంగా జరిగిన అద్దంకి-2 నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షునిగా ధూళిపాళ్ల హనుమంతరావు (కశ్యాపురం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కోణంకి డివిజన్, ఇంకొల్లు డీసీ పరిధిలోని కొండమంజులూరు-2 నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షునిగా ఎరమాసు హరిబాబు, ఉపాధ్యక్షునిగా వజ్రాల కోటిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామకూరు నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షునిగా రాయిణి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా కమ్మ రామదాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలవలపాడు సాగు నీటి చెరువు నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షునిగా శివాజీ, ఉపాధ్యక్షునిగా సురేంద్రనాథరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాగు నీటి సంఘ ఎన్నికల ప్రక్రియను, ప్రత్యేకాధికారి, తహసీల్దార్ సింగారావు పరిశీలించారు. ఎస్ఐ వినోద్‌బాబు సిబ్బందితో శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

బల్లికురవ మండలంలో 12

బల్లికురవ : మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం సాగు నీటి సంఘాల ఎన్నికలు కోలాహాలంగా జరిగాయి. మండలంలో ఉన్న 7 కాలువలు, 5 చెరువులకు సంబంధించిన సంఘాల ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియలను తహసీల్దార్ రవినాయక్, ఎంపీడీవో కుసుమకుమారి పరిశీలించారు. ఎస్ఐ జీవీ చౌదరి బందోబస్తు నిర్వహించారు. వైదన సంగ అధ్యక్ష, ఉపా ధ్యక్షులుగా బద్రి శ్రీనివాసరావు, ఏల్చూరి శ్రీనివాసరా వు, ఉప్పుమాగులూరుకు కక్కెర సుబ్బారావు, గొట్టిపా టి రామకోటేశ్వరరావు, బల్లికురవకు కోయ పేరయ్య, పెద్ది చిన వెంకట్రావు, గొర్రెపాడుకు కల్లూరి రమేష్‌బాబు, ఇప్పల ఆదిరెడ్డి, గొర్రెపాడు 2కి నయింపు అమర్‌నాథ్, కామినేని రమేష్, నక్కబొక్కలపాడుకు దర్శి రామస్వామి, అంజయ్య, అంబడిపూడికి దద్దాల విజయ్‌కుమార్, పోపూరి నాగార్జున, గొర్రెపాడు-1కు వేముల వెంకటేశ్వరరావు, కొండామల్లయ్య, కొనిదెన-1కి అడవి వీరయ్య, షేక్ మీరావలి, కొనిదెన 2 కు చావాల నాగేశ్వరరావు, లేమాటి అంజయ్య, చెన్నుపల్లి-1కి యాగంటి సింగరయ్య, దొప్పలపూడి వెంకట్రావు, చెన్నుపల్లి-2కి మందపాటి పద్మావతి, శ్రీనివాసరావులను ఎన్నుకొన్నారు.

మేదరమెట్ల, : బొడ్డువానిపాలెం నీటి సంఘానికి అధ్యక్షుడిగా పుసాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా పల్లపోతుల శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రావినూతల నీటి సంఘం అధ్యక్షుడుగా జాగర్లమూడి రామాంజనేయులు, ఉపాధ్యక్షుడిగా కొట్టే అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏవో పాలపర్తి శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. రావినూతలలో జరిగిన నీటి సంఘం ఎన్నికల అధికారిగా లాలం పున్నయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి పర్యవేక్షించారు.

చినగంజాంలో ప్రశాంతం

చినగంజాం : ఆరు సాగునీటి వినియోగదారుల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. 362 సంతరావూరు నీటి వినియోగదారుల అధ్యక్ష, ఉపాధ్యక్షులు వెలితి సురేంద్రప్రసాద్, దొడ్డాక రామకృష్ణ, 364 పెదగంజాం-1 అధ్యక్ష, ఉపాధ్యక్షులు పొద వీరయ్య, భోగిరెడ్డి కోటిరెడ్డి, 365 పెదగంజాం-2 ఆసోది దశరథరామిరెడ్డి, ఆరే లతీఫ్‌కుమార్, 367 చినగంజాంకు పొద శేషగిరిరావు, లంబు శేషాద్రి, 368 పెదగంజాం-3 జాగర్లమూడి సాయిప్రసాద్, ఆరే పూర్ణచంద్రరావు, 369 పెదగంజాం-4 మెట్టు తిరుపతమ్మ, గువిడాల సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెదగంజాం, కడవకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలను చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు పరిశీలించారు. తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు మండల పరిధిలో జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలను పరిశీలించారు. ఎన్నికల అధికారులుగా కే.భాస్కరరావు, కే.రామచంద్రుడు, బి.సుబ్బారావు, కర్నాక్, ఏ.శ్రీధర్, కే.సుదర్శన్‌రావు వ్యవహరించారు. ఎస్ఐ శీలం రమేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

రమణాయపాలెం తప్ప అన్నీ ఏకగ్రీవమే

పర్చూరు : నీటి సంఘాల ఎన్నికలు మండలంలో శనివారం ప్రశాంతంగా ముగిసాయి. పర్చూరు మండల పరిధిలో మొత్తం నాలుగు నీటి సంఘాలు ఉండగా అందులో ఎన్ఎస్పీ పరిధిలో ఉన్న మూడు సంఘాలు ఏకగ్రీవమయ్యాయి. కేడబ్ల్యూఎస్ (కృష్ణాడెల్టా) పరిధిలో ఉన్న ఒక్క రమణాయపాలెం నీటి సంఘానికి మాత్రం ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్‌కి ఎన్ని క జరిగింది. ప్రాదేశిక సభ్యుల ఎన్నిక మాత్రం ఏకగ్రీవంగానే ముగిసింది. వైసీపీకి కంచుకోటగా ప్రథమం నుంచి భావించే రమణాయపాలెంకు మాత్రం అధ్యక్ష, ఉపాధ్యక్షుని పదవికి ఎన్నిక జరిగింది. నీటి సం ఘాలవారీగా వివరాలు ఇలా ఉన్నాయి.. నూతలపాడు నీటి సంఘానికి సం బంధించి అధ్యక్షునిగా విన్నకోట పెద్దన్న, ఉపాధ్యక్షునిగా కుర్రి యోగనందరెడ్డి, ఉప్పుటూరు-1కు కొల్లా మురళీకృష్ణ, కత్తి చంద్రరావు, ఉప్పుటూరు-2కి మువ్వా ఆంజనేయులు, షేక్ మొహిద్దీన్‌షా, రమణాయపాలెంకు వెంకటశివయ్య వెంకటేశ్వరరెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికలను తహసీల్దార్ పి.బ్రహ్మయ్య పర్యవేక్షించారు.


ఉప్పుటూరు -1కి ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు

మార్టూరు : కోనంకి సబ్ డివిజన్ పరిదిలో మార్టూరు, యద్దనపూడి మండలాల్లో శనివారం సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరుసగా నాగరాజుపల్లి సంఘానికి అధ్యక్షునిగా తాటి ఆంజనేయస్వామి, ఉపాధ్యక్షుడిగా కుమ్మరి సుబ్బారావు, దర్శి సంఘానికి కల్లూరి వెంకటేశ్వర్లు, శానంపూడి వెంకటేశ్వరరావు, జొన్నతాళికి మానం సాయిబాబా, ఉప్పలపాటి సీతారామరావు, కోనంకి 1కి వీరవల్లి శ్రీరాములు, ఉపాధ్యక్షుడిగా గుద్దంటి ఆదినారాయణ, కోనంకి-2కి ఉప్పలపాటి చక్రపాణి, గోనుగుంట్ల రామారావు, బొల్లాపల్లికి కరణం మారుతి వర ప్రసాద్, కట్టా భూషయ్య, ద్రోణాదులకు చిన్నం శ్రీనివాసరావు, పల్లెపోగుజాన్ ఎన్నికయ్యారు. అదేవిధంగా మార్టూరు మైనరు ఇరిగేషను ట్యాంక్ (చెరువు) అధ్యక్షుడిగా కొనకంచి వెంకట్రావు, ఉపాధ్యక్షుడిగా తానికొండ గంగయ్య ఎన్నికయ్యారు. యద్దనపూడి మండలం పూనూరు సంఘ అధ్యక్షుడిగా గన్నమనేని ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా చందనాల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

ఇంకొల్లు మండల నీటి సంఘ అధ్యక్షులు వీరే

ఇంకొల్లు : ఇంకొల్లు టీసీ 1 నీటి సంఘానికి అధ్యక్షుడిగా మాదాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కరి రామారావు, ఇంకొల్లుటీసీ-2కి బండ్ల శ్రీనివాసరావు, వెనిగండ్ల మాధవరావు, ఇడుపులపాడుకు బత్తుల రామకృష్ణ, బో డావుల శ్రీనివాసరావు, నాగండ్లకు హరిబాబు, కొణికికి మల్లికార్జునరావు, మండవ వీరాంజనేయులు, వెంకట్రావు, తిరుపతి స్వామితో 14 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ మాజా సభ్యుడు గుంజి వెంకట్రావు, చిలుకూరి శ్రీనివాసరావు, శివయ్య, నాయకులు పాల్గొన్నారు.


కొండమంజులూరు అధ్యక్షుడు ఆంజనేయులు


పంగులూరు-1 అధ్యక్షుడు వీరాంజనేయులు


పంగులూరు-2 అధ్యక్షుడు సుబ్బారావు


చందలూరు-1 అధ్యక్షుడు హనుమంతరావు


చందలూరు-2 అధ్యక్షుడు రామాంజనేయులు


అద్దంకి-2 అధ్యక్షుడు వెంకటేశ్వర్లు


కొండమంజులూరు - 2 అధ్యక్షుడు హరిబాబు


రామకూరు అధ్యక్షునిగా ధ్రువీకరణపత్రం అందుకుంటున్న నాగేశ్వరరావు

శింగరకొండలో ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠ ఏర్పాట్లు

- 40 ఏళ్ల కిందట ఏర్పాటు
- శిథిలం కావడంతో తిరిగి ఏర్పాటుకు సన్నాహాలు
- ముందుకొచ్చిన నాటి దాత మేదరమెట్ల శంకరారెడ్డి


శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వద్ద ఇత్తడి తొడుగు తొలగించిన ధ్వజ స్తంభం

అద్దంకి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వద్ద ఉన్న ఇత్తడి తొడుగుతో ఉన్న ధ్వజ స్తంభం శిథిలావస్థకు చేరింది. దీంతో పునఃప్రతిష్ఠకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సుమారు 6 కోట్ల రూపాయలతో దేవాలయం రాతి ముఖ మండపం నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ధ్వజ స్తంభం పరిస్థితిని గమనించేందుకు ఇటీవల ఈవో తిమ్మానాయుడు ఆధ్వర్యంలో ఇత్తడి తొడుగును తొలగించారు. పరిశీలించగా ధ్వజస్తంభం కింద భాగం దెబ్బతిని ఉంది. 1984 ఆగస్టు 13 వ తేది ప్రస్తుతం ఉన్న ధ్వజస్థంభం ను పీడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ మేదరమెట్ల శంకరారెడ్డి ఏర్పాటు చేయించారు. అప్పట్లో ధ్వజ స్తంభం, ఇత్తడి తొడుగు, అన్నదానం కలిపి సుమారు లక్ష రూపాయలు ఖర్చు అయినట్లు తెలుస్తుంది. 40 సంవత్సరాల తరువాత మరలా ధ్వజ స్థంభం పునఃప్రతిష్ఠకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొత్త ధ్వజ స్తంభాన్ని రాగి తొడుగుతో ఏర్పాటు చేయించేందుకు కూడా శంకరారెడ్డి, కుటుంబసభ్యులు సిద్ధమయ్యారు. ప్రస్తుతం 15లక్షల రూపాయలకు పైగా ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఫిబ్రవరి నాటికి రాతి ముఖమండపం నిర్మాణ పనులు పూర్తి చేసి మార్చిలో జరిగే వార్షిక తిరుణాళ్లకు పాత దేవాలయంలో పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్న నేపథ్యంలో అదే సమయానికి ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ చేసేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలస్తుంది.

వైభవంగా మాధవస్వామి దేవాలయం శిఖర కలశ పునఃప్రతిష్ఠ

అద్దంకి : అద్దంకి పట్టణంలోని పురాతన దేవాలయాలలో ఒకటైన మాధవస్వామి దేవాలయం శిఖర కలశ పునః ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కలశ ప్రతిష్ఠ ను భక్తి శ్రద్ధలతో తిలకించారు. బుధవారం నుండి ప్రారంభమైన కలశ పునః ప్రతిష్ఠ పూజా కార్య క్రమాలు శనివారం వరకు జరిగాయి. శనివారం ఉదయం ప్రత్యేక పూజలు, హోమం, కలశ ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, కుంభ ఉద్వాసన, ప్రోక్షణ, శాంతి కల్యాణమహోత్సవం జరిగాయి. ఈ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు.


కలశ ప్రతిష్ఠకు హాజరైన భక్తులు

ఘనంగా సాగర హారతి


పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

వాడరేవు(చీరాలటౌన్), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వాడరేవు సముద్రతీరంలోని ఆంజనేయ స్వామి విగ్రహం సమీపంలో పౌర్ణమి సామూహిక సాగర హారతి హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భారత ధర్మదేవత బిరుదాంకితులు శ్రీశ్రీ శైవక్షేత్ర పీఠాధిపతులు బ్రహ్మచారి శివస్వామీజి, వేద పండితులు కారంచేటి నగేష్ కుమార్, కార్తీక్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్ఫటిక శివలింగానికి పంచామృతాలతో అభిషేకం, మంత్ర పుష్పంతో పాటు సాగర హారతి చేశారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు తాడివలస దేవరాజ్, జ్వాల నరసింహం, పిక్కి నారాయణ, గురవయ్య, రామకృష్ణ, వెంకటేష్, గోపి, మారుతి, శ్రీనివాస్, శబరి, గుప్త, శ్రీనివాస్, మహిళ భజన బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

వీరయ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి

చినగంజాం : పెదగంజాం-1 నీటి వినియోగదారుల సంఘం నెంబరు-364కు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పొద వీరయ్యను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మండల పరిధిలోని టీడీపీ నాయకులు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఆరు నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన టీడీపీ మద్దతుదారులుగా జయకేతనం ఎగురవేసిన టీసీ సభ్యులకు అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు తెలిపారు.


మంత్రి గొట్టిపాటికి మొక్కను అందజేసి కృతజ్ఞతలు చెప్తున్న జబ్బార్, ఇతర న్యాయవాదులు

స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా జబ్బార్

అద్దంకి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా న్యాయవాది షేక్ జబ్బార్‌ను నియమించారు. షేక్ జబ్బార్‌తో పాటు పలువురు న్యాయవాదులు ఎం.సుభాష్‌బాబు, వడ్డవల్లి వీరనారాయ ణ, గృహలక్ష్మి, రామకృష్ణ తదితరులు చిలకలూరిపేటలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జబ్బార్ మున్సిపాలిటీకి సంబంధించిన సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులో వాదించడంతో పాటు అవసరమైన సమయంలో మున్సిపాలిటీకి న్యాయపరమైన సలహాలు అందించనున్నారు. జబ్బార్‌ను పలువురు న్యాయవాదులు అభినందించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

మేదరమెట్ల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందన షేక్ మస్తాన్‌వలి, అమీర్‌నున్ని కుటుంబ సభ్యులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. శనివారం మేదరమెట్ల లోని మస్తాన్‌వలి తండ్రి షేక్ మాబు దంపతులకు ఆయన ధైర్యం చెప్పారు.

మేదరమెట్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును మంత్రి రవికుమార్ ప్రారంభించారు. పెట్రోల్ బంక్ యజమానికి మద్దాలికి శుభాకాంక్షలు తెలిపారు.

సుబ్బారావుకు పలాస ఎమ్మెల్యే నివాళి


సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శిరీష

పర్చూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు మండలం చిన్ననందిపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మువ్వా సుబ్బారావు గురువారం రాత్రి మృతి చెందారు. శనివారం ఉదయం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు శ్రీకాకుళం జిల్లా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరై సుబ్బారావు మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మువ్వా వెంకట శివరావు, మువ్వా నాగేశ్వరరావు, రవికిరణ్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్ పాల్గొన్నారు.

వృద్ధురాలు మృతి

అద్దంకి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వంట పనికి వెళ్లి వస్తున్న వృద్ధురాలు షేక్ హుస్సేన్‌బీ(70) మృత్యు ఒడికి చేరింది. స్థానికుల కథనం మేరకు.. అద్దంకి పట్టణంలోని దూదేకులపాలెంకు చెందిన షేక్ హుస్సేన్‌బీ శనివారం మండలంలోని చక్రాయపాలెంలో వంట పనికోసం వెళ్లింది. పని ముగించుకొని మరో ఇద్దరు మహిళలతో కలిసి అద్దంకి వచ్చేందుకు చక్రాయపాలెం వద్ద శనివారం రాత్రి నామ్ రోడ్డు దాటుతుండగా చినకొత్తపల్లి నుంచి అద్దంకి వస్తున్న మోటార్‌సైకిలిస్టు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో హుస్సేన్‌బీ అక్కడికక్కడే మృతి చెందింది. 108 సిబ్బంది సంఘటాస్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

అన్నమయ్య అకాడమీ సర్టిఫికెట్లు అందజేత


సర్టిఫికెట్లను అందజేస్తున్న అన్నమయ్య అకాడమీ ప్రిన్సిపాల్

ఇంకొల్లు, డిసెంబరు 14, (ఆంధ్రజ్యోతి) : నవంబరు 24వ తేదీన తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగిన అన్నమాచార్య సంకీర్తనలో ఇంకొల్లుకు చెందిన శ్రీరాధా మురళీ భజన సమాజం తరుపున 14 మంది మహిళలు పాల్గొన్నారు. సుమారు 2024 మంది పాల్గొని 10 నిమిషాల పాటు బ్రహ్మ ఒక్కడే పరబ్రహ్మ ఒక్కడే శరణం నిరంతరాయంగా ఆలపించి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించారు. అందుకుగాను సర్టిఫికెట్లను తిరుపతి అన్నమయ్య అకాడమీకి పంపగా శనివారం అకాడమీ ప్రిన్సిపాల్ శ్రీరామూర్తి ఇంకొల్లులోని కృష్ణమందిరం లో శ్రీరాధామురళీ భజన మండలికి చెందిన 14 మంది మహిళలు చుండూరి మ ణిమంజరి, రోహిత, శిరీష, చందన వెంకటసాయి, సృజన, సాహితి, లలిత, రోహి ణి, గాయత్రి, ప్రియాంక, భార్గవి, వెంకటలక్ష్మి, నీరజ, దుర్గాభవానికి అందజేశారు.

లోక్ అదాలత్‌లో 1,305 కేసులు పరిష్కారం


సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి


కక్షిదారులతో మాట్లాడుతున్న న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి

అద్దంకి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : లోక్ అదాలత్ లో ఇచ్చిన తీర్పులే అంతిమ తీర్పు అని సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి అన్నారు. అద్దంకి కోర్టు భవనాల సముదాయంలో శనివారం సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి, అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి శ్రావణి ప్రియదర్శిని ఆధ్వర్యంలో రెండు బెంచ్‌లలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 1305 కేసులు పరిష్కారం అయ్యాయి. 33 సివిల్ కేసులు, 160 ఐపీసీ కేసులు, 3 ఎగ్జిక్యూటివ్ పిటిషన్ కేసులు, 18 ఒరిజనల్ మనీ సూట్‌లు, 185 ఎక్సైజ్ కేసులు, 4 భరణం కేసులు, 3 గృహహింస కేసులు, 7 చెక్ బౌన్స్ కేసులు రాజీ అయ్యాయి. వీటితో పాటు 900 సమ్మర్ ట్రైల్ కేసులు రాజీ అయ్యాయి. లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు షేక్ మహ్మద్ రఫీ, ఆకుల సత్యవతి, మార్తా శ్రీను, హయ గ్రీవాచారి పాల్గొన్నారు.

చర్చలతో అందరికీ సంతోషం

చీరాలటౌన్ : వాదనలతో ఒకరికి మాత్రమే సంతోషం ఉంటుందని, చర్చించుకుంటే రెండు వర్గాలూ విజయాలు సాధిస్తారని న్యాయాధికారి సుధ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా సివిల్, పలు రకాలకు సంబంధించిన రెండు వర్గాలతో చర్చలు జరిపి 1249 కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె రెహానా, ఎఎమ్ఎమ్ నిషాద్‌నాజ్, న్యాయవాదులు, కక్షదారులు పాల్గొన్నారు.



సైకిల్ సవారీ..!



ఒకప్పుడు పేదవాడి వాహనంగా పిలుచుకునే సైకిల్ ఇప్పుడు అందరికీ ఆరోగ్యాన్ని పంచుతోంది. బిజీ లైఫ్‌స్టైల్‌లో శారీరక శ్రమ కొరవడుతోంది. కార్యాలయం, వాణిజ్య సముదాయాల్లో గంటల తరబడి కూర్చొనే ఉండటంతో అధిక బరువు, ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఆరోగ్యం బాగుండాలంటే వ్యాయామం తప్పనిసరి అని వైద్యనిపుణులు సూచిస్తుండటంతో అందరూ మైదానాల్లో వాకింగ్, జిమ్‌ల బాట పడుతున్నారు. అదీనూ చేయలేనివారు బెస్ట్ ఆప్షన్‌గా సైకిల్‌ను ఎంచుకుంటున్నారు. ఉదయం సైకిల్‌పైనే మైదానాలకు వెళ్లడం, చిన్నచిన్న పనులకు సైకిల్‌ను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన సైకిల్, సైక్లింగ్ వినియోగంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

- వివరాలు 6లో..

చేపకళ్ల రూపశివే.. చిత్రమైన తాపసివే!

- నగరంలో నటి పాయల్ రాజ్‌పుత్ సందడి
- ఘనంగా 'జోస్ అలుక్కాస్' షోరూం ప్రారంభం

6 లో..



'ఆర్ఎక్స్ 100' ఫేం పాయల్ రాజ్‌పుత్ నెల్లూరు నగరంలో సందడి చేశారు. ప్రముఖ ఆభరణాల సంస్థ జోస్ అలుక్కాస్ 60వ షోరూంను శనివారం ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి ప్రారంభించారు. అంతకుముందు తనను చూసేందుకు వచ్చిన అభిమానులను ఆప్యాయంగా పలకరించారు. షోరూంలో ప్రముఖులతో కలిసి కలియ తిరుగుతూ సెల్ఫీలు తీసుకున్నారు. కొన్ని ఆభరణాలను ప్రదర్శించారు.



జలదంకి : బ్రాహ్మణక్రాక బిట్-1లో అత్యధికంగా టీసీ సభ్యులుగా ఎన్నికైన మహిళా రైతులు

అన్నదాతల ప్రయోజనాలకు సంబంధించిన ఎన్నికలవి. అందుకే కాబోలు ఎక్కడా ఘర్షణ వాతావరణం నెలకొనకుండా కూటమి నాయకులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. పక్షం రోజులపాటు ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు పడ్డ కష్టం మంచి ఫలితాన్నే తెచ్చిపెట్టింది. సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లావ్యాప్తంగా 486 సాగునీటి సంఘాలు(డబ్ల్యూఏ) ఉండగా, 477 వాటికి ఎన్నికలు జరిగాయి. 9 సంఘాలకు వాయిదా పడ్డాయి. దాదాపు అన్నిచోట్ల కూటమి బలపరిచన అభ్యర్థులే విజయం సాధించారు.

- నెల్లూరు (ఆంధ్రజ్యోతి)

కూటమిదే హవా!



సైదాపురం : గ్రిద్దలూరులో ఇరువర్గాలకు సర్దిచెబుతున్న పోలీసులు

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

అత్యధిక చోట్ల ఏకగ్రీవాలు

ఫలించిన ఎమ్మెల్యేల కృషి

నెల్లూరు పూర్తిగా వ్యవసాయ ఆధారిత జిల్లా. కోస్తాకు ధీటుగా ఇక్కడ వరి సాగవు తుంది. జిల్లా ప్రజల జీవనాడి లాంటి సోమశిల ప్రాజెక్టు వల్ల జిల్లా పరిధిలోని చెరువులకు పుష్కలంగా నీరు అందుతోంది. మెట్ట ప్రాంతాలైన ఒకటి, రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాల పరిధిలోని చెరువుల కింద ఏడాదికి రెండు పంటలు సాగవుతాయి. జిల్లాలో వర్షాలు పడినా, పడకున్నా పక్క ప్రాజెక్టుల నుంచి సోమశిలకు నీరు తరలించే వెసులుబాటు ఉండటంతో చెరువులు ఏడాదిలో 8, 9 నెలలు నీటి నిల్వలతో కళకళలాడుతూ కనిపిస్తాయి. దీంతో రాయలసీమ జిల్లాలో కనిపించని విధం గా ఈ జిల్లాలో చెరువులకు, రైతులకు విడదీయ రాని బంధం కనిపిస్తుంది. ఆ క్రమంలోనే చెరువుల పరిధిలో జరిగే సాగునీటి సంఘాల ఎన్నికలకు రైతులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఎన్నికలు గత పదేళ్లుగా జరగలేదు. రాష్ట్ర విభజన తరువాత తొలిసారిగా శనివారం ఎన్నికలు జరిగాయి. అభివృద్ధిలో, సంక్షేమంలో ప్రజల భాగస్వామ్యానికి పెద్దపీట వేసే తెలుగుదేశం ప్రభుత్వం, దాని భాగస్వామ్య పార్టీలు అయిన జనసేన, బీజేపీలు అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే సాగునీటి సంఘాల ఎన్నికలకు శ్రీకారం చుట్టాయి. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల అభివృద్ధికి భారీ నిధులు కేటాయించే క్రమంలో ఆ నిధులను ఆయకట్టు రైతుల చేతుల మీదుగానే ఖర్చు చేయాలని నిర్ణయించుకొని సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించారు. రైతు ప్రయోజనాల కోసం నిర్వహించే ఈ ఎన్నికలను ఏకగ్రీవాలు చేయడం ద్వారా పల్లెలో ప్రశాంత వాతావరణానికి బీజం వేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యేలు తీవ్రంగా శ్రమించారు. తమ పరిధిలోని చెరువుల ఆయకట్టు రైతులను సమావేశపరిచి పోటీలు పడకుండా పంచాయతీల ద్వారా వారికి నచ్చజెప్పి అత్యధిక శాతం సంఘాలను ఏకగ్రీవం చేశారు. ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ కూడా పోటీ నుంచి విరమించుకోవడంతో ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవాలు జరిగాయి. జిల్లాలో మొత్తం 486 సాగునీటి సంఘాలు (డబ్ల్యూఏ) ఉండగా, 477 వాటికి ఎన్నికలు జరిగాయి. 9 సంఘాలకు వాయిదా పడ్డాయి. మొత్తం 3,647 మంది ప్రాదేశిక నియోజకవర్గాల (టీసీ) సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండగా, 3,577 మందిని ఎన్నుకున్నారు. 3926 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు.

● కందుకూరు నియోజకవర్గంలో 45 సంఘాలు ఉండగా అన్నీ ఏకగ్రీవం అయ్యాయి. అక్కడక్కడా పోటీ వాతావరణం నెలకొన్నా నాయకులు వాటిని సర్దుబాటు చేశారు. కావలి నియోజకవర్గ పరిధిలో 74 సాగునీటి సంఘాలు ఉండగా వాటిలో కాట్రాయపాడు సంఘంలో ఒక టీసీకి ఎన్నిక జరగలేదు. మిగిలినవన్నీ ఏకగ్రీవం అయ్యాయి. ఉదయగిరి నియోజకవర్గంలో జలదంకి మండలంలోని 4 టీసీలకు, ఆత్మకూరు నియోజకవర్గంలో మూడు చోట్ల ఎన్నికల వాయిదా పడగా మిగిలినవన్నీ ఏకగ్రీవం అయ్యాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో 67 సంఘాలకు అన్నీ ఏకగ్రీవం అయ్యాయి. కోవూరు నియోజకవర్గంలో 28 సంఘాలు, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 సంఘాలు ఉండగా అన్నీ ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవం అయిన అన్ని సంఘాలు కూటమి పార్టీలే కైవసం చేసుకున్నాయి.



కావలి : మద్దూరుపాడులో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న అధికారులు



ఉదయగిరి : గండిపాళెం పోలింగ్ కేంద్రంలో నియామక పత్రాలు సిద్ధం చేస్తున్న అధికారులు

సాగునీటి సంఘాల ఎన్నికల వివరాలు

మండలం	సంఘాలు	జరిగినవి	వాయిదా	ఏకగ్రీవం
కావలి	20	20	-	20
బోగోలు	20	20	-	20
దగదర్తి	26	25	1	25
అల్లూరు	14	14	-	14
జలదంకి	28	24	4	24
కలిగిరి	18	18	-	18
కొండాపురం	19	19	-	19
పొదలకూరు	29	29	-	29
మనుబోలు	15	14	1	14
వెంకటాచలం	12	12	-	12
ముత్తుకూరు	6	6	-	6
టీపీగూడూరు	5	5	-	5
ఉదయగిరి	19	19	-	19
సీతారామపురం	6	6	-	6
దుత్తలూరు	12	12	-	12
వరికుంటపాడు	20	20	-	20
వింజమూరు	17	17	-	17
ఆత్మకూరు	8	7	1	7
మర్రిపాడు	16	14	2	14
సంగం	6	6	-	6
అనంతసాగరం	10	10	-	10
ఏఎస్‌పేట	14	14	-	14
చేజర్ల	10	10	-	10
నెల్లూరు రూరల్	18	18	-	18
కోవూరు	3	3	-	3
కొడవలూరు	9	9	-	9
విడవలూరు	8	8	-	8
ఇందుకూరుపేట	4	4	-	4
బుచ్చిరెడ్డిపాళెం	4	4	-	4
కలువాయి	10	10	-	10
రాపూరు	8	8	-	8
సైదాపురం	12	10	2	10
లింగసముద్ర	10	10	-	10
వలేటివారిపాలెం	6	6	-	6
ఉలవపాడు	7	7	-	7
గుడ్లూరు	15	15	-	15
కందుకూరు	6	6	-	6

కానిస్టేబుల్ అభ్యర్థులకు తీపి కబురు!

- ఈనెల 30 నుంచి ఫిజికల్ టెస్ట్‌లు
- రెండేళ్లుగా నిరుద్యోగుల ఎదురుచూపులు

నెల్లూరు (క్రైం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే నిరుద్యోగులకు శుభవార్త ప్రకటించింది. పోలీసు శాఖలో కానిస్టేబుల్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకొని ప్రిలిమినరీ పరీక్షకు హాజరై, ఉత్తీర్ణత సాధించి ఫిజికల్ టెస్ట్‌ల కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 30వ తేదీ నుంచి ఫిజికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు వెలువడటంతో నిరుద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో 2023, జనవరి 22న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష జరిగింది. జిల్లాలో 160 పోస్టులకు 20,952 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఫలితాలు వెలువడి, ఫిజికల్ టెస్ట్‌కు అర్హత సాధించిన వేలాది మంది అభ్యర్థులు నెలల తరబడి రూ.వేలకు వేలు ఫీజుల రూపంలో చెల్లించి ప్రత్యేక శిక్షణ పొందారు. అయితే నెలలు గడుస్తున్నా అప్పటి ప్రభుత్వం ఫిజికల్ టెస్ట్ నిర్వహించక పోవడంతో అభ్యర్థులు శిక్షణను సైతం నిలిపివేశారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ నుంచి ఫిజికల్ టెస్ట్‌లు నిర్వహించాలని ఆదేశించడంతో నిరుద్యోగుల్లో పండుగ వాతావరణం నెలకొంది. అప్పట్లో అర్హత సాధించిన అభ్యర్థులంతా షూలు చేత పట్టుకొని మళ్లీ శిక్షణకు సిద్ధం అవుతున్నారు. ఫిజికల్ టెస్ట్ పూర్తయిన తర్వాత మెయిన్ పరీక్ష ఉంటుంది. ఇక్కడ ఉత్తీర్ణత సాధించిన వారిని కానిస్టేబుల్ ఉద్యోగం వరించనుంది.

నేడు అమరజీవి ఆత్మార్పణ దినం : కలెక్టర్

నెల్లూరు(హరనాథపురం), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను స్మరించు కుంటూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆ మహనీయుని వర్ధంతిని ఆదివారం ఆత్మార్పణ దినంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసిందని కలెక్టర్ ఆనంద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ కూడలిలో ఉన్న శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా అధికారులు, పలువురు ప్రముఖులు పుష్పాంజలి ఘటించి, నివాళులర్పిస్తారన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆత్మా ర్పణ దినం ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రముఖులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రేపటి నుంచి ధనుర్మాసం

- ముగ్గుల మాసం వచ్చేసింది
- వైష్ణవాలయాల్లో ఉత్సవాలు

నెల్లూరు (సాంస్కృతికం), (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలిగిన మాసం ధనుర్మాసం. ఈనెల 16 (సోమవారం) నుంచి అది ప్రారంభమవుతోంది. ఈ మా సం అంతా ఉదయం, సాయంత్రం ఇల్లు శుభ్రం చేసి దీపా రాధన చేస్తే ఆ ఇంట లక్ష్మీదేవి కొలువై ఉంటుందని పెద్దలు చెబుతారు. ధనుర్మాసం విష్ణువుకి విశిష్టమైనది. అందుకనే వైష్ణవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు జరుగుతాయి. ఈ మా సంలో విష్ణుమూర్తిని మధుసూద నుడిగా పూజిస్తారు. మొదటి 15 రోజులు చక్కెర పొంగలిగానీ పులగంగానీ స్వామికి నైవేద్యంగా సమర్పిస్తారు. తర్వాతి 15రోజులు దద్దోజనం నివేదిస్తారు.

● ముగ్గుల పండుగ

ధనుర్మాసం వస్తే ముగ్గుల పండుగ వచ్చినట్లే. మహిళల్లోని సృజనాత్మక కళ వారు వేసే ముగ్గుల్లో కనిపిస్తుంది. పెండ్లి కాని యువతులు మంచి భర్తల కోసం తెల్లవారు జామునే లేచి ఆవుపేడతో కళ్లాపు చల్లి, స్నానాదులు ముగించుకుని పూజలు చేస్తారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో 28,166 కేసుల పరిష్కారం

- రాష్ట్రంలో జిల్లాకు ప్రథమస్థానం

నెల్లూరు (లీగల్), డిసెంబరు 14 :లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లావ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో 28,166 కేసులు పరిష్కారం అయ్యాయి. నగరంలోని కోర్టు ప్రాంగణంలో ఉదయం జిల్లా ప్రధాన న్యాయాధికారిణి సి.యామిని లోక్ అదాలత్‌ను ప్రారంభించి, మాట్లాడారు. రాజీ అయ్యే అవకాశం ఉన్నప్పుడు రాజీ చేసుకోవడం ఇరు పార్టీలు సుహృద్భావ వాతావరణంలో ఉండవచ్చని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు కె.వెంకట నాగ పవన్, కరుణకుమార్, పి.భరద్వాజ్, టి.భాస్కర్, గండికోట దేవిక, ఎస్.లావణ్య, టి.సుయోధన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కె.వాణి తదితరులు పాల్గొన్నారు. వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిదులులు, బ్యాంక్ అధికారులు, కక్షిదారులు, పోలీసు అధికారుల రాకతో కోర్టు ప్రాంగణంలో కిక్కిరిసిపోయింది. నెల్లూరు నగరంలో 13,235 కేసులు, కోవూరులో 3,602, కావలిలో 2734, ఉదయగిరిలో 15, ఆత్మకూరు 1,126, గూడూరులో 54, వెంకటగిరిలో 1,549, కోటలో 3,534, నాయుడుపేటలో 1,631, సూళ్లూరుపేటలో 686 కేసులు పరిష్కరింపబడ్డాయి. ఈ సందర్భంగా వివిధ కేసులలో రూ.1,84,23,894 పరిహారం కింద చెల్లించనున్నారు.



లోక్ అదాలత్‌లో పాల్గొన్న కక్షిదారులు

'సోమశిల'కు 7,441 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అనంతసాగరం, 14 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతా ల నుంచి 7,504 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. డ్యాంలో 72.801 టీఎం సీల నీరు నిల్వ ఉండగా, దిగువ డెల్టాకు 2,050, కండలేరుకు 1,250, ఉత్తర కాలువకు 600, దక్షిణ కాలువ 150 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

● రాపూరు (ఆంధ్రజ్యోతి) : కండలేరు డ్యాంలో 56.34 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఏఈ కట్ట తిరుమలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్‌ఫ్లో 2450 క్యూసెక్కులు ఉండగా, వివిధ కాలువలకు 345 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు పేర్కొన్నారు.

పాల వెల్లువ కేంద్రమా.. ఎద్దుల దొడ్డా..?



కూనిపాలెంలోని పాలవెల్లువ కేంద్రం, విలేజ్‌హెల్త్ క్లినిక్ కేంద్రాలు సన్నజీవాలకు, ఎద్దులకు పశువుల కొట్టాలుగా మారాయి. పాల వెల్లువ కేంద్రంలో పశుపోషకులు ఎద్దులు కట్టేస్తుండగా విలేజ్‌హెల్త్ క్లినిక్‌లో పెంపకం దారులు సన్నజీవాలను తోలుతున్నారు. లక్షలు వెచ్చించి నిర్మించిన ప్రభుత్వ భవనాలు ఇలా నిరుపయోగంగా ఉండా ల్సిందే అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అదనపు నిధులు మంజూరు చేసి నిర్మాణాలను పూర్తిచేసి వినియోగం లోకి తీసుకరావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి)

కూలితే తప్ప స్పందించరా..?



నలదలపూరుకు వెళ్లే రహదారికి రెండు వైపులా ఉన్న పొలాల్లో సుమారు 20స్తంభా లకు పైగానే ఒరిగి పోయి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సమస్యతో విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో ప్రమా దకరంగా వేలాడుతున్నాయి. వీటితో ఎపుడు ఏం ప్రమాదం జరుగుతుందో అని కూలీలు రైతులు, రహదారిపై వెళ్లే వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఎన్ని సార్లు విద్యుత్ అధికారులకు చెప్పినా పట్టించుకోవం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి)

బాబా మందిరంలో అన్నదానం

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : దత్త జయంతి సందర్భంగా శనివారం అయ్యప్పగుడి సెంటర్‌లోని షిరిడీసాయి బాబా మందిరంలో భారీ అన్నదానం జరిగింది. గత 10 సంవత్సరాలుగా దత్త జయంతి రోజు ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నామని కార్యనిర్వాహకుడు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో పురుషోత్తం యాదవ్, సాయిసునీల్, జావీద్, అమరేం ద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

'పీఎం సూర్య ఘర్'పై అవగాహన కల్పించండి

- ట్రాన్స్‌కో ఎస్‌ఈ కట్టా వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న ఎస్‌ఈ వెంకటేశ్వర్లు

కందుకూరు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి అధికశాతం వినియోగదా రులు సూర్యఘర్‌లో రిజి స్ట్రేషన్ చేసుకునేలా అధికా రులు, సిబ్బంది కృషిచేయా లని విద్యుత్ శాఖ ఎస్‌ఈ కట్టా వెంకటేశ్వర్లు కోరారు. శనివారం సాయంత్రం స్థానిక తిరుమల ఫంక్షన్ హాలులో కందుకూరు డివి జన్‌లోని విద్యుత్ అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశమై మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాల సీజన్‌లో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉంటుందని అలా అవకాశాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌ల విషయంలోను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సిబ్బంది తరచూ తనిఖీలు నిర్వహించటం ద్వారా ప్రమాదాలు నివారించ్చని సూచించారు. విద్యుత్ బకాయిల వసూళ్లు మెరుగుపరచాలని డీ లిస్టు తగ్గించాలని కోరారు.

అన్నదాన భవనానికి విరాళం



విరాళం అందజేస్తున్న ఎమ్మెల్సీ, విప్ కంచర్ల శ్రీకాంత్

కందుకూరు, డిసెంబరు 14 (ఆంధ్ర జ్యోతి): స్థానిక కనిగిరి రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్మిస్తున్న అన్నప్ర సాద భవనానికి ఎమ్మెల్సీ, మండలి విప్ కంచర్ల శ్రీకాంత్ రూ.1,11,116లు విరాళంగా అందజే శారు. అయ్యప్ప సేవాసంఘం సభ్యు లకు శనివారం స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఈ మొత్తా న్ని అందజేశారు. కార్యక్రమంలో కమిటీసభ్యులు గురుస్వామి కేఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకటనరసింహ్మం, నల్లబోతుల మురళీ, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి, మాదాల నర్సింహారావు పాల్గొన్నారు.

సీతాకోకచిలుక.. గుంపుల కులుకు!











రంగు రంగుల సీతాకోకచిలుకలు చూపరులను కట్టిపడేస్తున్నాయి. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో ఇవి గుంపులు గుంపు లుగా విహరిస్తూ పూలచెట్లపై సేదతీరుతున్నాయి. నెల్లూరు రూర ల్ మండలం బుజబుజ నెల్లూరు లోని పూలమొక్కలపై గుంపులుగా చేరిన సీతాకోక చిలుక లను చూసిన వారల్లా వాటిని పట్టుకునేం దుకు పోటీపడుతు న్నారు. కానీ అవి మాత్రం ఎవరికీ దొరకకుండా గాలిలో ఎగిరిపోతున్నాయి.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నెల్లూరు

సైకిల్ ట్రెండు.. ఆరోగ్యానికి మెండు!

- వ్యాయామం కోసం కొందరు.. రోజువారి పనులకూ ఎందరో! • మళ్లీ పుంజుకుంటున్న సైకిల్ వినియోగం

పెట్రోల్‌తో పనిలేదు.. పైసలెక్కువ అక్కర్లేదు.. పర్యావరణ హితం.. ఆరోగ్యానికి దోహదం.. సామాన్యుడి వాహనం.. మధ్యతరగతి నేస్తం.. అదే సైకిల్. సాంకేతికపరంగా ఎన్నెన్నో సౌకర్యాలు రావడంతో సైకిల్ వాడకం తగ్గిపో యింది. అయితే, మారుతున్న కాలానుగుణంగా ఆర్థికంగా ఉన్నా లేకున్నా ప్రతి ఒక్కరి చేతిలో ఒక బైక్ ఉంటోంది. కొద్దిగా ఆర్థిక పరిపుష్టి ఉన్నవాళ్ల ఇంటి ముందు కారే దర్శనమిస్తోంది. సుమారు దశాబ్దం నుంచి పల్లెల్లోనూ సై'కిల్' అవుతూ వచ్చింది. అయితే ప్రస్తుతం అనారోగ్య సమస్యలో లేదా ముందస్తు జాగ్రత్తో తెలియదు కానీ తిరిగి ప్రజల్లో మార్పు మొదలైంది. కొత్త జనరేషన్ పాత ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు. ఓ వైపు ఆరోగ్యం, మరోవైపు మానసికోల్లాసం కోసం చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా సై అంటూ సైకిల్ తొక్కేస్తున్నారు. అందంగా, ఆరోగ్యంగా, నాజూగ్గా ఉండాలంటే ఆరోగ్యకర ఆహారపు అలవాట్లతోపాటు నిత్యం సైకిల్ తొక్కడం కూడా ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన సైకిల్, సైక్లింగ్ వినియోగంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

- నెల్లూరు (విద్య, ఆంధ్రజ్యోతి)







రోజువారి పనులకు సైకిల్‌పై సాగిపోతూ..

సైకిల్ ఓ మధుర జ్ఞాపకం. నాన్న సైకిల్ తొక్కుతుంటే వెనుక కూర్చొని పరిగెత్తుతున్న ప్రపంచాన్ని చూడటం ఎప్పటికీ మరువలేం. సైకిల్ నేర్చుకునే సమయంలో తగిలిన గాయాలన్నీ కూడా తీపి గుర్తులే. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా సైకిల్‌పై స్నేహితులతో వెళ్లడం, ఇంటికొచ్చాక తిట్లు తినడం లాంటివి చాలామంది జ్ఞాపకాలు. దాదాపు రెండు, మూడు దశాబ్దాల క్రితం ఇంటికో సైకిల్ ఉంటే అదే గొప్ప. పొద్దున లేచింది మొదలు ఏ పనికి వెళ్లాలన్నా సైకిల్ ఒక్కటే దిక్కయ్యేది. ఎక్కువమంది స్కూల్, కాలేజ్ జీవితం సైకిల్‌తోనే గడిచిపోయింది. చిన్నప్పుడు చాలా యాక్టివ్‌గా నడుస్తూ, పరిగెత్తుతూ, ఆడుతూ సైకిల్ తొక్కుతూ ఇలా శరీరంలో ఏదోఒక కదలిక ఉంటూనే ఉండేది కాబట్టి ఎలాంటి నొప్పులు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు గంటల తరబడి కంప్యూటర్లు, మొబైల్స్ ముందు కూర్చోవడమే పనైపోయింది. పిల్లల్లో కూడా ఎక్కువ కదలికలు ఉండడం లేదు. స్కూల్‌కు వెళ్లాలంటే బస్ లేదా ఆటో. అందుకే చిన్న వయసులోనే రాకూడని రోగాలన్నీ వస్తున్నాయి. బిజీబిజీ లైఫ్‌స్టైల్ కారణంగా చాలామంది వ్యాయా మానికి దూరమవుతున్నారు. శారీరక శ్రమ తక్కువ కావడం, ఉద్యోగ రీత్యా చిన్న వయసులోనే అధిక బరువు, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఎక్సర్‌సైజ్ చేయడానికి టైమ్ లేని వారికి బెస్ట్ ఆప్షన్ సైక్లింగ్ అని నిపుణులు చెబుతున్నారు. ఆఫీస్, షాపింగ్, ఇతర చిన్నచిన్న పనులకు సైకిల్‌ను వినియోగిస్తే ఫిజికల్‌గా యాక్టివ్‌గా ఉండడంతో పాటు శరీరానికి వ్యాయామం అందుతుందంటున్నారు.



సైక్లింగ్ జీవితాన్నే మార్చేస్తోంది!

ప్రస్తుత కాలంలో చాలామంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. అందుకే ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండడానికి చాలామంది జిమ్‌లకు వెళ్లి చెమటలు చిందిస్తారు. అంతేగాక వాకింగ్, జాగింగ్, యోగా చేయడం లాంటివి చేస్తారు. అయితే అలా కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే సులభమైన, ఆహ్లాదకరమైన వ్యాయామం మాత్రం సైక్లింగ్ అనే చెప్పాలి. సైక్లింగ్ అనేది పూర్తి శరీర వ్యాయామం. ఇది మొకాళ్ల కండరాలు, ఎగువ శరీర కండరాలను బలపరుస్తుంది. రెగ్యులర్ సైక్లింగ్ కూడా మీ హృదయ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఇంకా శక్తిని పెంచు తుంది. బరువు తగ్గడంలో సహాయ పడుతుంది. మీరు ఎంత వేగంగా సైకిల్ తొక్కితే అంత వేగంగా కేలరీలు బర్న్ అవుతాయి. అన్ని వయసుల వారికి కూడా ఇది తగిన వ్యాయామం. చిన్నపిల్లలైనా, యువకులైనా, వృద్ధులైనా మీ ఫిట్‌నెస్‌కు అనుగుణంగా సైకిల్ తొక్కవచ్చు. అలాగే సైక్లింగ్ పర్యావరణాన్ని కలుషితం చేయదు. ఇది ట్రాఫిక్ జామ్‌లను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఇంకా పర్యావరణానికి మేలు చేస్తుంది.

ఆరోగ్య ప్రయోజనాలెన్నో

ప్రతిరోజూ వ్యాయామంతో పాటు ఒక గంట సైక్లింగ్ చేస్తూ శరీరంలో చాలా మార్పులు వస్తాయి. శరీరం ఎక్కువగా అలసిపోకుండా ఉంటుంది. గుండెపై ఎక్కువగా ఒత్తిడి పడకుండా ఉంటుంది. శరీరంలో పాదాల నుంచి ప్రతి అవయవం లో కదలిక రావడంతోపాటు రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. ప్రతి అవయవానికి ఆక్సిజన్ సరఫరా అవుతుంది. బీపీ అదుపులో ఉండడం, తొడల భాగంలో పేరుకుపోయిన కొవ్వు కరగడం, మోకాళ్లకు చక్కటి వ్యాయామం లభించి బరువు తగ్గుతారు. అలాగే నరాల వాపుల సమస్యలతో బాధపడేవారికి సైక్లింగ్ మంచి వ్యాయామం. కాళ్లలో కండరాలు బలపడి రక్తం సరఫరా అవడంతోపాటు మెడనొప్పి నడుమునొప్పి సమస్యల నుంచి ఉపశమ నం కలుగుతుంది. అదేవిధంగా షుగర్ ఉన్నవారు సైకిల్ తొక్కితే ఇన్సులిన్‌ను నిరో. దించే శక్తి తగ్గి, స్వీకరించే శక్తి పెరుగు తుంది. మోనోపాజ్ దశలో ఉన్న స్త్రీలు మంచి ఫలితాలు పొందవచ్చు. హార్మోన్ల ఉత్పత్తి పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెపుతున్నారు. సైక్లింగ్ చేయాలంటే ఇప్పుడు అర్జంట్‌గా రోడ్డుపైన తొక్కాలని కాదుకానీ అవకాశం లేకుంటే ఇంట్లోనే ఒక ప్రదేశంలో ఫిట్ చేసుకునే సైకిల్స్ మార్కెట్లో చాలానే ఉన్నాయి. ఎక్కడికీ వెళ్లకుండా ఇంట్లోనే సైక్లింగ్ చేస్తూ ఈ బెనిఫిట్స్ అన్నింటినీ పొందవచ్చు. వీలైతే సైకిల్ కొనుక్కుని రోడ్డుపై అలా ఒక అరగంట పాటు చక్కర్లు కొట్టండి. లేదా ఇంట్లోలో అమర్చుకుని కొద్దిసేపు తొక్కండి.. ఇంకెందుకు ఆలస్యం ఈ రోజు నుంచే సైక్లింగ్‌ను ప్రారంభించండి.

ఏ పనికైనా సైకిల్‌పైనే..



పరుగుల జీవనంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు సైకిల్ ఒక వ్యాయామం. ఏ పనికైనా సరే సైకిల్‌పైనే వెళతాను. ఎంత దూరమైనా, ఎన్ని పనులున్నా కూడా సైకిల్‌పై వెళ్లి పనులన్నీ చక్కబెట్టు కుని వస్తాను. దీనివల్ల శరీరం అంతా ఉత్సాహంగా ఉండటంతో పాటు ఆరోగ్యంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నాను. నేటితరం యువత కూడా సైకిల్ తొక్కడం వలన కలిగే ప్రయోజనా లను గుర్తించి సైకిల్ తొక్కితే ఎలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా ఉంటారు.

- కాసా వెంకటస్వామి

ఆరోగ్యంగా ఉన్నా



సైకిల్ తొక్కుతూ పనులు చేసుకుంటుండడంతో ఆరోగ్యంగా ఉన్నాను. శరీరం అంతా కూడా రోజంతా ఉత్సాహంగా ఉండడం తోపాటు అన్ని పనులు ప్రశాంతంగా చేసుకుంటాను. మోకాళ్లకు చక్కటి వ్యాయామం లభించి బరువు తగ్గడంతోపాటు చిన్నచిన్న సమస్యలను అధిగమిస్తున్నా. సైక్లింగ్ మంచి వ్యాయామం. కాళ్లలో కండరాలు బలపడి రక్తం సరఫరా అవడంతో పాటు మెడనొప్పి నడుమునొప్పి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది.

- ఎస్‌కె.ఏజాజ్

నెల్లూరులో 'జోస్ అలుక్కాస్' ప్రారంభం

- నటి పాయల్ రాజ్‌పుత్‌తోపాటు ప్రముఖుల హాజరు



'జోస్ అలుక్కాస్' షోరూంను ప్రారంభిస్తున్న నటి పాయల్ రాజ్‌పుత్, పక్కన ఎమ్మెల్యేలు శ్రీధర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి, షోరూం అధినేతలు వర్గీస్ అలుక్కాస్, పాల్‌జే అలుక్కాస్, జాన్ అలుక్కాస్

నెల్లూరు (సాంస్కృతికం) డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ ఆభరణాల సంస్థ జోస్ అలుక్కాస్ ఆభరణాల షోరూంను శనివారం నెల్లూరులో ప్రముఖ హాలీవుడ్ నటి పాయల్ రాజ్‌పుత్ ప్రారంభిం చారు. నగరంలోని మినీబైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఆ సంస్థ 60వ షోరూం ప్రారంభోత్సవంలో నెల్లూరు రూరల్, కోవూరు ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా షోరూం ఎదుట అభిమానులను రాయల్ రాజ్‌పుత్ ఆప్యాయంగా పలకరించింది. అనంతరం ఎమ్మెల్యేలతో కలిసి ఆమె జ్యోతిప్రజ్వలన చేసి ఆభరణాల వ్యాపారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాయల్ రాజ్‌పుత్ షోరూమ్‌లోని బంగారు, వెండి, ప్లాటినం, డైమండ్ ఆభరణాలను ప్రదర్శించారు. షోరూమ్‌లోని ఆభరణాల విశిష్టతను తెలియజేశారు. అనంతరం జోస్ అలుక్కాస్ అధినేతలు వర్గీస్ అలుక్కాస్, పాల్‌జే అలుక్కాస్, జాన్ అలుక్కాస్‌లు విలేకరులతో మాట్లాడారు. తాము ఏటా 10 షోరూంలు ప్రారంభిస్తూ వంద షోరూమ్‌లు ఏర్పాటు చేయాలన్నదే లక్ష్యంగా చెప్పుకొచ్చారు. షోరూమ్ ప్రారంభం సందర్భంగా రూ.60 వేలు బంగారు ఆభరణాలు లేదా వజ్రాలు కొనుగోలుపై బంగారు నాణెం ఉచితంగా ఇస్తామన్నారు. ఈ ఆఫర్ ఈ నెల 18వ తేదీ వరకు ఉంటుందన్నారు. అలాగే వజ్రాభరణాలపై 20 శాతం, ప్లాటినం ఆభరణాలపై 7 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు చెప్పారు. వెండి ఆభరణాలపై తరుగు, కూలీ లేవన్నారు. పాత బంగారు ఆభరణాలు ఇచ్చి హాల్‌మార్క్ కొత్త బంగారు ఆభరణాలను తీసుకోవచ్చని ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

దూసుకొచ్చిన మృత్యువు

- అతివేగంగా బైక్ నడుపుతూ మరో బైక్ ఢీ • వృద్ధుడి దుర్మరణం

నెల్లూరు(క్రైం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మితిమీరిన వేగంతో వస్తున్న ఓ బైక్ మరో బైక్‌ను ఢీ కొనడంతో ఒక వృద్ధ కార్మికుడు దుర్మ రణం చెందాడు. ఈ ప్రమాదం నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... నెల్లూరు వెంగళరావునగర్‌లో కే ఇమ్మానుయేల్ (67), జీవ దంపతులు నివసిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. ఇమ్మానుయేల్ పెయింట్ పను లు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. క్రిస్మస్ పండుగ సమీపిస్తుండటంతో కొండాయ పాళెం గేటు సమీపంలోని ఓ చర్చికి పెయింట్ వేసేందుకు శనివారం వెళ్లాడు. ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం సమీపంలోని దుకాణంలో టీ తాగి ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా కొండా యపాళెం గేటు వైపు నుంచి మితిమీరిన వేగం తో వస్తున్న బైక్ అతనిని ఢీకొంది. దీంతో ఇమ్మా నుయేలుకు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన బైక్ నడుపుతున్న వ్యక్తి పరారయ్యా డు. బాధితుడిని స్థానికులు జీజీహెచ్‌కు తరలిం చారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. బాధిత కుటుంబం ఫిర్యాదుతో సౌత్‌ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి ఘటనా స్థలాన్ని, వైద్యశాలలో మృతదేహాన్ని పరిశీలిం చారు. పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తర లించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



నెల్లూరు (సాంస్కృతికం), (ఆంధ్రజ్యోతి) : నగరంలోని అయ్యప్పస్వామి ఆలయంలో జరుగుతున్న మండల పూజల్లో భాగంగా శనివారం రాత్రి పడిపూజ వైభవంగా జరిగింది. ఉదయం పాలాభిషేకం, మహాగణపతి హోమం, ఉషఃపూజ, శ్రీవేలి ఉత్సవం, నవకాభిషేకం, కలిశ పూజ, ఉచ్చ పూజ, అన్నప్రసాద వితరణ జరిగాయి. సాయంత్రం పూలంగి సేవ, దర్శనం, మహాదీపా రాధన, అత్తాళం పూజ, భగవతిసేవ, శ్రీవేలి ఉత్సవం జరిగాయి. ఆలయ చైర్మన్ గూడల శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

వైభవంగా సీతారామ విగ్రహ ప్రతిష్ఠ

వలేటివారిపాలెం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నలదలపూరు కోదండ రామస్వామి ఆలయంలో శనివారం సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ వేడుకలకు కందుకూరు వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూధన్‌యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య, రాష్ట్ర మాజీ బలిజ కార్పొరేషన్ ప్రతినిధి పాశం కొండయ్య పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరించిన మాలమహానాడు, మాల ఉద్యోగుల సంఘం జేఏసీ నేతలు

కావలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకిస్తూ అఖిలభారత మాల సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఆదివారం గుంటూరులో జరిగే హలో మాల- చలో గుంటూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాలమహానాడు, మాల ఉద్యోగుల సంఘాల జేఏసీ సభ్యులు ఉద యభాస్కర్, ఏ. సుందర్‌లు కోరారు. కావలి ప్రాంతం నుంచి మహాగర్జనకు వచ్చే మాలలకు తుమ్మలపెంటరోడ్డులోని అంబేద్కర్ పార్కు వద్ద వాహనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఆయన సంఘం సభ్యులతో కలిసి మాలల మహాగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు యల్లంటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మేడికొండ సుకుమార్, మాల ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు జయప్రకాష్, జాయింట్ సెక్రటరీ ఆనందరావు రామారావు, మనోహర్‌లు ఉన్నారు.

మాలకొండ ఆదాయం రూ.8,39 లక్షలు

వలేటివారిపాలెం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామికి శనివారం భక్తుల నుండి రూ.8.39లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కేవీ సాగర్‌బాబు ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం టిక్కెట్లు, కుంకుమార్చన, వివాహాలు, తలనీలాలు, వాహనపూజలు ఇలా పలు రకాల సేవల్లో భక్తులు కానుకల రూపంలో వచ్చినట్లు పేర్కొన్నారు.

శ్రీవారి నిజపాదలకు సంప్రోక్షణ, శాంతి హోమం

బిట్రగుంట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం విశ్వనాథరావుపేట, తాళ్లూరు పంచాయతీల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలోని శ్రీవారి నిజపాదాల ఆలయంలో వేదపండితులు అంజనేయ వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో శనివారం భక్తులు సంప్రోక్షణ, శాంతి హోమం నిర్వహించారు. నవంబరు 20న ఈ ఆలయంలోని పట్టాలను, పూజా సామగ్రిని మతిస్థిమితం లేని వ్యక్తి తగులపెట్టిన విషయం తెలిసిందే. పోలీసుల విచారణ అనంతరం పెద్దల నిర్ణయం మేరకు శాస్త్రోక్తంగా ఈ పూజలు చేపట్టినట్లు భక్తులు తెలిపారు. శ్రీవారి నిజపాదాలతో పాటు వేంకటేశ్వరస్వామి, వినాయకస్వామి చిత్రపటాలకు పూజలు చేసి పునఃప్రతిష్ఠ చేశారు. పూజల్లో యార్రం శ్రీనివాసులురెడ్డి, సోడా రామ్‌ప్ర సాద్, బొడ్డు ప్రభాకరరెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్లురెడ్డి, గునపాటి ప్రసాద్‌రెడ్డి, ఉభయ కర్తలుగా వ్యవహరించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు అన్నదానం చేశారు.

టెక్ మహీంద్రకు 25 మంది ఎంపిక


విద్యార్థులను పేర్లను పరిశీలిస్తున్న యాజమాన్యం

కందుకూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం టెక్ మహీంద్రా నిర్వహించిన పూల్ క్యాంపస్ ఇంటర్వ్యూలో 25మంది కళాశాల విద్యార్థులు ఉద్యోగ నియామక పత్రాలు పొందేందుకు అర్హత సాధించినట్లు కాలేజీ డైరక్టర్ కె. విజయ్‌శ్రీనివాస్ వెల్లడించారు. ఈ నియామకాలకు ఎంపికైన వారు హైదరాబాద్ బ్రాంచిలో టెక్‌సపోర్టు ఇంజనీర్లు హోదాతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఏడాదికి రూ.3.5 లక్షల వేతనాన్ని పొందుతారని హెచ్‌ఆర్‌లు ఖాదర్, నవీన్, హరి, రితిల్ తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టరు సీహెచ్ రవికుమార్, డీన్ ఎం.లక్ష్మణరావు, అకడమిక్ ఇన్‌చార్జి ఎస్ఎన్. మీరావలి, ఏపీఓ సాహిత్య సుమలత పర్యవేక్షించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందించారు.

ఉత్తమ పార్టిసిపెంట్స్ బహుమతులు

లింగసముద్రం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): వెంకటాచలం మండలం గొలగమూడి ఐఏటీటీఎంలో జరిగిన 1,2 తరగతులకు ఎలా బోధించాలి అనే అంశంపై జరిగిన శిక్షణలోమండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఉత్తమ పార్టిసిపెంట్స్ బహుమతులు అందుకున్నారు. లింగసముద్రం సౌత్ పాఠశాల ఉపాధ్యాయురాలు సుజాత, వాకమళ్లవారిపాలెం పాఠశాల హెచ్‌ఎం భాస్కర్‌లకు ఏఎంఓ సుధీర్‌బాబు శనివారం బహుమతులను అందజేశారు. వీరు తయారు చేసిన 1,2 తరగతులకు అక్షరములు, సరళపదాలు అనే చార్ట్‌కు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. అలాగే ఏకవచనం, బహువచనం అనే చార్ట్ తయారు చేసిన లింగసముద్రం హెచ్‌పీ పాఠశాల ఉపాధ్యాయురాలు అజితాదేవిని ఏఎంఓ సుధీర్‌బాబు అభినందించారు.

చెర్లోయడవల్లిలో వైద్యశిబిరం

ఆత్మకూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కేతా విజయ్‌భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ ప్రమీల మాదమాల పలువురు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

ఉదయగిరి రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక హోలీఏంజల్స్ హైస్కూల్‌లో శనివారం విద్యార్థినులకు గణిత ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి త్వరలో బహుమతులు అందజేస్తామని కరస్పాండెంట్ వీ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కరుణకుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆనం ఆదేశాలతో ఏకగ్రీవంగా ఎన్నికలు

మర్రిపాడు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : దేవదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో మండలంలో నేతల సమన్వయంతో ఏకగ్రీవంగా ఏన్నికలు జరుపుకున్నామని మండల టీడీపి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు తెలిపారు. శనివారం ఎన్నికల అనంతరం చెరువు సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులతో నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించిన అధికార యంత్రాంగానికి పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి


కొండాపురం: ఎన్నికైన అధ్యక్షుడు, సభ్యులతో నాయకులు

- అన్ని సంఘాల్లోనూ కూటమి మద్దతుదారులే అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎంపిక
- సంబరాల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు


కావలి: కేంద్రంలో సమావేశమైన కావలి పెద్దచెరువు ఓటర్లు

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు


సంగం: సూరా శ్రీనివాసులురెడ్డికి ధ్రువపత్రం అందచేస్తున్న అధికారులు


ఆత్మకూరు: ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు

కావలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని కావలి, బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాల్లోని 80 సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నికలు జరిగాయి. వాటిలో 79సాగునీటి సంఘాలు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మద్దతుదారులు ఉన్నారు. దగదర్తి మండలం కాట్రాయపాడులో టీసీకి ఎన్నిక వాయిదా పడటంతో సంఘం ఎన్నిక వాయిదా వేశారు.

● కావలి రూరల్: మండలంలోని 20 సాగునీటి సంఘాలకు ఎన్నికలు ఏకగ్రీవం అయ అయినట్లు నోడల్ అధికారులు శ్రావణ్ కుమార్, ఇరిగేషన్ ఏఈ జంపాని కిరణ్‌లు తెలిపారు.

● బిట్రగుంట: మండల నోడల్ అధికారులు జితేంద్రరెడ్డి, నారాయణల పర్యవేక్షణలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 15 సాగునీటి సంఘాల్లో ఎస్సీ పీఎం- 3, పెన్నా డెల్టా- 2 అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యుల ఎంపిక జరిగింది.

● కలిగిరి: మండలంలో 18 స్థానాలను టీడీపీ అభ్యర్థులు కైవశం చేసుకున్నారు. టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు అభ్యర్థులు ఏకగ్రీవంగా విజయం సాధించడం సంతోషకరం అన్నారు. విజయం సాధించిన అభ్యర్థులకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

● జలదంకి: మండలంలో 20చెరువులు, 8సో మశిల మేజర్ కాలువలకు ఎన్నికల్లో ఏకగ్రీవం కాగా 4టీసీలకు నామినేషన్లు నామినేషన్లు పడకపోవడంతో వీటి ఎన్నిక జరుగలేదు. బ్రాహ్మణక్రాక మేజర్‌కు 3సంఘాలుండగా టీడీపీ మండలాధ్యక్షుడు మధురెడ్డి బిట్-1కు, సోమవరప్పాడుకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు వంటేరు జయచంద్రారెడ్డి, చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు ఉదయగిరి అసెంబ్లీ తెలుగు రైతు అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి ఎన్నికయ్యారు. వేములపాడుకు తేలప్రోలు సులోచనమ్మ అధ్యక్షు రాలుగా ఎన్నికైంది.

● కొండాపురం: 19సాగునీటి సంఘాలను టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవం చేసుకున్నారు. మోపాడు రిజర్వాయరు పరిధిలోని 12టీసీల ఎన్నిక వాయిదా వేసినట్లు ఇరిగేషన్ ఏఈ రమేష్‌కుమార్ తెలిపారు.

● అల్లూరు: పైడేరు ఎస్కేప్-2 ఛానల్ అధ్యక్షుడిగా బీద గిరిధర్ ఎంపికయ్యారు. ఈ ఎస్కేప్-2 ఛానల్ కింద 14 స్థానాల్లో రెండు స్థానాలకు బోగోలు మండలంలో ఎన్నికలు జరగ్గా మిగిలిన 12 స్థానాలకు అల్లూరులో నిర్వహించారు. కార్యక్రమంలో పలగాటి శ్రీనివాసులు రెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

● ఉలవపాడు: కరేడుకు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మెట్టా శ్రీనివాసుల రెడ్డి, ఆవుల శ్రీనివాసులు, చాగొల్లుకు తమ్మినేని శ్రీనివాసులు నాయుడు, చాగిచర్లలో సుశీల, కడియాల రామ మూర్తి, కృష్ణాపురంకు కొల్లిబోయిన శేషయ్య, బొజ్జా చంద్రశేఖర్, రామాయపట్నంలో పంతంగం వెంకటేశ్వ ర్లు, గౌస్‌భాష, వీరేపల్లి పొటేళ్ల వెంకట కృష్ణ, నారాయణ, భీమవరంలో రవి ఉన్నారు.

● వలేటివారిపాలెం: చుండి సంఘం అధ్యక్షుడిగా పలుపులేటి జయరాం, ఉపాధ్యక్షుడిగా కామినేని వీరయ్య, అంకభూపాలపురంకు ప్రగడ మాల్యాద్రి, బోడా పెద బాలకొండమ్మ, పోకూరుకు అత్తోటి వెంకటేశ్వర్లు, నల్లమోతు వెంకటేశ్వర్లు, బడేవారిపాలెంకు ఇంటూరి ఆది శేషయ్య, ఉపాధ్యక్షుడిగా బత్తిన సురేష్, నలదలపూరుకు అత్తోటి రవి, అత్తోటి రంగస్వామి, శాఖవరంకు వడ్లమూడి మాకొండయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.

● కందుకూరు: మాచవరం-1కు పాటి నరసింగరావు, మాచవరం-2కు రామాల శ్రీనివాసులురెడ్డి, మాచవరం-3కు తల్లపనేని వెంకటరవీంద్రబాబులను ప్రెసిడెంట్లుగా ఎన్నికయ్యారు. మోపాడుకు తోకల మాల్యాద్రి, కొండముడుసుపాలెంకు మాదాల రవికుమార్‌లు ఉన్నారు. అలాగే గనిగుంటకు బత్తిన కోటేశ్వరరావు, పలుకూరుకు కూనం సుబ్బారెడ్డిలు ఎన్నికయ్యారు. .

● లింగసముద్రం: స్థానిక సాగునీటి సంఘం అధ్యక్షుడిగా పొలిమేర చిన నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా దేవకి శ్రీను, విశ్వనాథపురంకు బత్తిన మాధవరావు, ఉపాధ్యక్షుడిగా కుంభగిరి పెద్ద శ్రీను, వీఆర్ కోటకు ముప్పరాజు లక్ష్మీనరసింహం, ఉపాధ్యక్షుడిగా సోమినేని వెంకట్రావు, మేదరమిట్లపాలెంకు గొర్రెపాటి మల్లికార్జున, ఉపాధ్యక్షుడిగా షేక్ ఖాజావలి, ముత్యాలపాడు-2కు మలిశెట్టి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా గిన్నె చిన మాల్యాద్రి, మొగిలిచెర్లకు బానం మాలకొండయ్య, ఉపాధ్యక్షుడిగా చాగం చెంచిరెడ్డి, చినపవని-2కు పతకమూరి రమేష్, ఉపాధ్యక్షుడిగా బాలకోటయ్యలు ఎన్నికయ్యారు.

రాళ్లపాడు మధ్య తరహా నీటి సంఘాలు..

ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలోని చీమలపెంటకు అత్తంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా గోగుల మోహన్ రావు, ప్రాజెక్టు కుడి కాలువ పరిధిలోని చినపవని-1కు పారా బుచ్చయ్య చౌదరి, ఉపాధ్యక్షుడిగా పిల్లిమెట్ల లోకాభి రామారాలు, ముత్యాలపాడు-1కు యేలూరి వెంకటేశ్వర్లు, కూరపాటి విజయభాస్కర్‌లు ఎన్నికయ్యారు.

● గుడ్లూరు: మండలంలో 15 నీటిసంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఇరిగేషన్ ఏఈ మనోహర్ తెలిపారు. చినలాటవరపి సంఘానికి చల్లా ఓబయ్య, నాయుడుపాలెంకు కాపులూరి శ్రీనివాసులు, అమ్మవారిపాలెంకు జనిగర్ల వెంకటేశ్వర్లు, మోచర్లకు మద్దసాని వెంకటేశ్వర్లు, రావూరుకు గొల్లప్రోలు సుబ్బారావు, గుడ్లూరుకు గండు కోటేశ్వరమ్మ, చెమిడిదెపాడు-1 చిత్తారి శ్రీనివాసులు, చెమిడిదెపాడు-2 జక్కంపూడి శ్రీనివాసరాజు, ఏలూరుపాడు నిమ్మకాయల రమణయ్య, పాజర్ల ఉమ్మడిప్రోలు శ్రీనివాసులు, పూరేటిపల్లి-1 ఉమ్మినేని సుబ్బారావు, పూరేటిపల్లి-2 కి దండిబోయిన పాపయ్య, బసిరెడ్డిపాలెంకు నరాల మాలకొండారెడ్డి, స్వర్ణాజిపురంకు కాకర్ల శేషంరాజు, చేవూరుకు మందలపు హరిబాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

● ఆత్మకూరు:నియోజకవర్గ ఆరు మండలాల్లో 59 నీటి సంఘాలకు గాను 56చోట్ల ఏక గ్రీవంగా ఎన్నికలు జరిగాయి. అన్నింటా టీడీపీ అభ్య ర్థులు విజయకేతనం ఎగురవేశారు. ఆత్మకూరు మండలం బట్టేపాడు ఏటి కాలువ, మర్రిపాడు మండలంలోని చినమాచనూరు, నాగినేనిగుంట నీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆత్మకూరు సాగునీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా మాదాల మస్తాన్‌నాయుడు, ఉపాధ్యక్షుడిగా డేగా పెంచలరెడ్డి ఎన్నికయ్యారు. వాశిలిలో అధ్యక్ష, ఉపాధ్య క్షులుగా నల్లబోలు శ్రీహరిబాబు, నల్లబోతు పురుషోత్తం, మురగళ్లలో దొడ్ల మాధవనాయుడు, పచ్చా వెంగయ్య, మహిమలూరులో వల్లూరు చంద్రమోహన్ రెడ్డి, రంపతోటి పుల్లయ్య, చెర్లోయడవల్లిలో అల్లంపాటి సుబ్బారెడ్డి, కేతా చినమస్తాన్‌రెడ్డి, రామస్వామిపల్లిలో వెలితుర్ల సుందరరామిరెడ్డి, పొడమేకల సుందరయ్య, గండ్లవీడులో ఏలూరు వెంకటరమణయ్య, పాశం వెంకటరమణయ్య ఎన్నికయ్యారు. సోమశిల ఉత్తర కాలువ పరిధిలోని బట్టేపాడు సాగునీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా దగుమాటి ప్రమీలమ్మ, దామినేని పెంచల నరసయ్యనాయుడు, మహిమలూరులో వెంకట చలమయ్య, వద్దిబోయిన రమణయ్య, కరటంపాడులో పూనుగుంట ధనుంజయ, రెడ్డెం వెంకటేశ్వర్లు ఎన్నికయినట్లు అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

● సంగం: పడమటిపాళెం, అన్నారెడ్డిపాళెం రెండు మేజర్ సాగునీటి సంఘాలు, జంగాలదొరువు, సంగం పంపింగ్ స్కీమ్, చెన్నవరపాడు, మర్రిపాడు నాలుగు మైనర్ సాగునీటి సంఘాల్లో మొత్తం 44 ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ఉండగా 43 చోట్ల ఏకగ్రీవమయ్యాయి. అన్నారెడ్డిపాళెం సాగునీటి సంఘంలోని దువ్వూరుకు చెందిన 3వ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యత్వానికి జనసేన, టీడీపీ సభ్యులు పోటీపడ్డారు. చేతులెత్తి సభ్యున్ని ఎన్నుకున్నారు. అనంతరం మధ్యాహ్నం ఆయా సాగునీటి సంఘాల్లోని ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పడమటిపాళెం సాగునీటి సంఘానికి గంగపట్నం చంద్రశేఖరయ్య, మర్రి సందీప్‌ను అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్నారెడ్డిపాళెంకు సూరా శ్రీనివాసులురెడ్డి, పూసాల శ్రీధర్, సంగం పంపింగ్ స్కీమ్ సాగునీటి సంఘానికి షేక్‌బాబు, నాటకరాని శీనయ్య, చెన్నవరపాడుకు ముత్యాల చిన్న కోటయ్య, పావళ్ల మాల్యాద్రి, మర్రిపాడుకు పులిబోయిన శ్రీహరి, కండే చిన్న పెంచలయ్య, జంగాలదొరువుకు పడిగిరెడ్డి రాజారెడ్డి, ముప్పవరపు వెంకటరమణయ్యలను అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. నోడల్ అధికారి వినయ్‌కుమార్ పర్యవేక్షించగా పోలింగ్ కేంద్రాల పీవోలు, ఏపీవోలు ఎన్నికలు నిర్వహించారు.

● అనంతసాగరం: ఉత్తర కాలువ అధ్యక్షుడిగా మెట్టుకూరు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా పెంచలయ్య, అనంతసాగం అధ్యక్షుడిగా రాపూరు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కలివేటి తిరుపతిని ఎన్నుకున్నారు.

● కలువాయి: మండలంలోని 2 మేజర్, 8 మైనర్ సాగునీటి సంఘాలు ఏకగ్రీవమయ్యాయి. పదిసంఘాలు కూడా టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కలువాయి మేజర్‌కు అధ్యక్షుడిగా చల్లా విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వింజం మల్లికార్జున, తెలుగురాయపురం మేజర్‌కు అధ్యక్షుడిగా మల్లు విజయకుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మన్నెం శ్రీధర్ ఎన్నికయ్యారు. దాసరిపల్లెకి అధ్యక్షుడిగా మక్కెన చినపెంచలయ్య, పెద్దగోపవరానికి బాలిరెడ్డి చిన్ననరసారెడ్డి, చవటపల్లికి మాదినేని శ్రీకాంత్, కనుపూరుపల్లికి గద్దె హరిబాబు, తిరుమలపాడుకు నిమ్మకాయల రామచంద్రయ్య, చీపినాపికి బొల్లినేని ఆంజనేయులు నాయుడు, తెలుగురాయపురానికి రామనారాయణరెడ్డి, కుల్లూరుకు దేవరకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. టీడీపీ మండల అధ్యక్షుడు గోనుగంట వెంకటేశ్వర్లు నాయుడు అధ్యక్ష, ఉపాధ్యక్షులను అభినంధించారు.

● మర్రిపాడు:16 చెరువులకు గాను 13చోట్ల అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధికార నేతల అధిపత్య పోరుతో చిన్న మాచునూరు, నాగినేనిగుంట చెరువులకు ఎన్నిక వాయిదా పడింది. పెగళ్లపాడులో ఆరుగురు టీసీ సభ్యులను ఎన్ను కున్నా అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక వాయిదా పడింది.

● చేజర్ల: ట్యాంక్ అధ్యక్షుడిగా అరవ గోపి రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఉడతా పెంచలయ్య, నాగులవెల్లటూరు ట్యాంక్ అధ్యక్షుడిగా ఇనుకుర్తి రామసుబ్బయ్య, ఉపాధ్యక్షుడిగా నూతేటి విష్ణు, ఏటూరు ట్యాంక్ అధ్యక్షుడిగా చిరుమామిళ్ల శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా ఆవుల లక్ష్మయ్య, పాతపాడు ట్యాంక్ అధ్యక్షుడిగా నలబోతు నరసయ్య, ఉపాధ్యక్షుడిగా అల్లంపాటి పెంచలరెడ్డి, పాడేరు ట్యాంక్ అధ్యక్షుడిగా స్వర్ణా రామ్‌ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా యరగర్ల మనోహర్, మాముడూరు ట్యాంక్ అధ్యక్షుడిగా చంద్రమోహన్, ఉపాధ్యక్షుడిగా రాపూరు రమణారెడ్డి, పెరుమాళ్ళపాడు రివర్ చానల్ అధ్యక్షుడిగా తమ్మినేని తిరపతయ్య, ఉపాధ్యక్షుడిగా పీర్ల వెంకటరమణయ్య, గంగిరెడ్డి కాలువ అధ్యక్షుడిగా పి.ఆకులరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆనం లక్ష్మయ్య జీఎమ్ ఎఫ్ చానల్ అధ్యక్షుడిగా కే.పిచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎమ్. క్రిష్ణారెడ్డి, తిరపతినాయుడుపల్లి ట్యాంక్ అధ్యక్షుడిగా నూతక్కి అంకయ్య, ఉపాధ్యక్షుడిగా జి.గిరి బాబులను టిసి మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. .

● ఉదయగిరి: ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలో జరిగిన 34 సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు జలవనరుల శాఖ డీఈ, నోడల్ అధికారి చంద్రమౌళి పేర్కొన్నారు. సీతారామపురం మండలంలో 6, మండలంలో 11చెరువులతో పాటు గండిపాళెం జలాశయం పరిధిలోని 17డిస్ట్రిబ్యూటరీలకు ఎన్నిక నిర్వహించగా అధ్యక్ష, ఉపాధ్యక్షుల తోపాటు సభ్యుల ఎన్నుకున్నారు.

టీడీపీ నాయకుల సంబరాలు:

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో మండలంలో 11 చెరువులు, ఆరు డిస్ట్రిబ్యూటరీలకు జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ ఏకగ్రీవంగా చేజిక్కించుకుందని మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులతో స్థానిక పార్టీ కార్యాలయంలో మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమంతో ఆయకట్టు రైతులు సహకరించి సాగునీటి సంఘాల ఎన్నికలను ఏకగ్రీవంగా చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్‌సీ రమణారెడ్డి, టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, నల్లిపోగు నరసింహులు, శివకృష్ణ, సుబ్బారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● దుత్తలూరు: మండలంలో 12 సాగునీటి సంఘాలకు శనివారం నిర్వహించిన ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు జలవనరుల శాఖ ఏఈ వెంకటసుబ్బయ్య తెలిపారు. వైసీపీ ఎన్నికలకు దూరంగా ఉండడంతో 12 సాగునీటి సంఘాలు టీడీపీ కైవసం చేసుకొంది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో 12 సాగునీటి సంఘాలను కైవసం చేసుకొని మండల టీడీపీ కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం పేర్కొన్నారు.

● వింజమూరు: 17 సాగునీటి సంఘాలను టీడీపీ పార్టీ కైవసం చేసుకుంది. కిస్టీ పురం, ఏ.కిస్టీపురం గ్రామంలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. అధికారులు సర్దిచెప్పి ఎన్నికలు నిర్వహించి ఏకగ్రీవం చేశారు. వైసీపీ వారు ఎన్నికలను బాయ్‌కట్ చేసినట్లు తెలిపారు. అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపించారు.

● సీతారామపురం: ఊర చెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా జనసేనపార్టీ అభ్యర్థి నీలి రత్తయ్య, ఉపాధ్యక్షుడిగా సలకాపురి రంగయ్య, స్వామి చెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా సింగాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా తమ్మిశెట్టి రమణయ్య, చిన్ననాగంపల్లి నీటి సంఘం అధ్యక్షురాలిగా గోపిదేసి అచ్చమ్మ, ఉపాధ్యక్షు డిగా మామిడిశెట్టి తిరుపాలు, పబ్బులేటిపల్లి నీటి సంఘం అధ్యక్షుడిగా మహిమలూరి రామయ్య, ఉపాధ్యక్షుడిగా కుర్రా వెంకటస్వామి, మారంపల్లి నీటి సంఘం అధ్యక్షుడిగా గాయనమల సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా గాల్లూరి వెంకటరెడ్డి, బసినేనిపల్లి నీటి సంఘం అధ్యక్షుడిగా అంబవరం రమణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా గాషేక్ నాయబ్‌రసూల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

● వరికుంటపాడు (ఉదయగిరి రూరల్): మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 11చెరువులు, 9కాలువలు, 120టీసీలకు సంబంధించి 20పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించినట్లు నోడల్ అధికారి అంకులయ్య తెలిపారు. అందులో భాగంగా విరువూరు, తూర్పుకొండారెడ్డిపల్లి గ్రామాల పరిధిలోని రెండు టీసీల ఎన్నికలు వాయిదా పడినప్పటికీ మిగిలినవన్నీ ఏకగ్రీవం జరిగిందన్నారు. నక్కలగండి రిజర్వాయర్ అధ్యక్షులుగా వేమూరి మధుసూదనరావు ఎన్నికయ్యారు. అలాగే తోటలచెరువుపల్లి, కనియంపాడు, నార్త్‌కొండాయపాళెం, గణేశ్వరాపురం చెరువులకు సంబంధించి దొడ్ల మౌలాలి, పోలిబోయిన వెంగమ్మ, ఇండ్లే నరసమ్మ, బాదం గురవారెడ్డి అధ్యక్షులుగా, మేడగం మాల్యాద్రి ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీటితో పాటు 5,6,7,9వ నంబరు కాలు వలకు అధ్యక్షులుగా పులివర్తి ప్రసాద్, దుద్దుకూరి వెంకటరత్నం, ఆలేటి బానుకుమార్, ముజ్జె చినలక్ష్మయ్య. ఉపాధ్యక్షులుగా దేవరకొండ చెంగయ్య, గంగవరపు పద్మయ్య, ఏనుగంటి నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. అనంతరం పోలింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, టీడీపీ నాయకులు ముజ్జె లక్ష్మీనారాయణ, గుర్రం గోపి, పొద మాధవరావు, పేరం సుధాకర్‌రెడ్డి, గంగవరపు పుల్లయ్య, గంగవరపు శివరామయ్యలు అధ్యక్ష, ఉపాధ్యక్షులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలిపారు.


కలువాయి: ధ్రువపత్రం అందుకుంటున్న తెలుగురాయపురం మేజర్ నీటి సంఘం అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, తదితరులు


లింగసముద్రం : ధ్రువపత్రాలు అందుకుంటున్న చిన నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంటు దేవకి శ్రీను, టీసీ సభ్యులు


అల్లూరు : ఎంపికైన డైరెక్టర్లతో అధ్యక్షుడు బీద గిరిధర్ తదితరులు


వలేటివారిపాలెం : చుండి సాగునీటి సంఘం సభ్యులు

రైతుల నమ్మకాన్ని ఎన్నటికీ వమ్ముచేయం: ఎమ్మెల్యే

కావలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ రైతులు, ప్రజలు తనపై కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయమని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. నీటి యాజమాన్య పద్ధతుల నిర్వహణలో సాగునీటి సంఘాలు బాధ్యతగా రైతులకు సాగునీరు అందించేలా కృషి చేయాలన్నారు. సాగునీటి సంఘాలలో గెలిచిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టీసీ మెంబర్లు శనివారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా గెలిచిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పేరుపేరున అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో ఒక్క సాగునీటి సంఘం ఎన్నిక వాయిదా పడగా మిగిలిన అన్ని సాగునీటి సంఘాలు ఏకగ్రీవం కావడం చారిత్రాత్మక సంఘటన అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా దూసుకుపోతున్న ఈ ప్రభుత్వం కాలువలు, చెరువులను అభివృద్ధి చేసుకుంటూ చివరి ఆయుకట్టులోని ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు, సాగునీటి సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి